నివేదిక నం.
౨౭౯౯౪-ఐఎన్

# ఇన్స్పెక్షన్ ప్యానెల్

## ఇన్స్పెక్షన్ కొరకు అభ్యర్థనపై నివేదిక మరియు సిఫారసు

# భారతదేశం:
## ప్రతిపాదిత అమరావతి సుస్థిర రాజధాని నగరసుస్థిర రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్ (పి౧౫౪౯౮౦౮)

సెప్టెంబర్ ౨౮, ౨౦౧౭

ఈ పత్రం ఒక అనువాదం, ఇది ఆసక్తిగల పక్షాలకు ఒక సేవగా అందించబడుతుంది. ఈ అనువాదం యొక్క టెక్స్ట్ గనక ఇంగ్లీషులోని అసలు అధికారిక పత్రం యొక్క ఏదైనా టెక్స్ట్ తో అసంబద్ధంగా ఉంటే, ఇంగ్లీషులోని అసలు అధికారిక పత్రంది చెల్లుబడి అవుతుంది.

# ఇనె్స్పెక్షన్ ప్యానల్
# నివేదికమరియు సిఫారసు
# ఒకఇనె్స్పెక్షన్ కొరకు అభ్యర్థన

## భారతదేశం అమరావతి సుస్థిర
## రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్ (పి౧౫౪౮౦౮)

**సెప్టెంబర్ ౨౭, ౨౦౧౭**

## A. పరిచయం

1. మే ౨౫,౨౦౧౭న, ఇనె్స్పెక్షన్ ప్యానల్ ("ప్యానల్") ప్రతిపాదిత భారతదేశం అమరావతి సుస్థిర రాజధాని నగర అభివృద్ధి ప్రాజెక్ట్ ("ప్రతిపాదిత ప్రాజెక్ట్") యొక్క ఇనె్స్పెక్షన్ కొరకు ఒక అభ్యర్థనను అందుకుంది. భారతదేశంలోని ఆంధ్ర ప్రదేశ్ లోని అమరావతి రాజధాని నగర ప్రాంతం నుండి భూయజమానుల ద్వారా అభ్యర్థన సమర్పించబడింది[1] ("అభ్యర్థనదారులు"), అమరావతికి మరియు ఇతర ప్రాజెక్ట్ కార్యాచరణలకు అవసరమైన భూముల సేకరణకు ఉపయోగించు భూ సేకరణ పథకం (ఎల్‌పిఎస్) నుండి హాని కలుగుతోందని ఆపాదించారు. మే ౨౭, ౨౦౧౭ న, ఈ ప్యానల్, అభ్యర్థనకు తోడ్పాటుగా అతిపెద్ద సంఖ్యలో రైతుల నుండి మరొక కమ్యూనికేషన్ అందుకుంది. అభ్యర్థించినవారు తమ గుర్తింపులు గోప్యంగా ఉంచాలని ప్యానెల్ ను అడిగారు.

2. ఈ ప్యానల్ వార్షు జూన్ ౧౨, ౨౦౧౭న, అభ్యర్థనను నమోదు చేసుకున్నారు, మరియు బోర్డ్ ఆఫ్ ఎక్జెక్యూటివ్ డైరెక్టర్స్ ("బోర్డు") మరియు బ్యాంక్ యాజమాన్యానికి తెలిపారు. జూన్ ౧౪, ౨౦౧౭న, బ్యాంక్ వారి ప్రాజెక్ట్ బృందం, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు తడ్పాటుగా భారతదేశ ఆఫీసు ద్వారా అందుకోబడిన ప్యానల్ లేఖలను పంపింది.[2] యాజమాన్యం తన ప్రతిస్పందనను జూలై ౨౧, ౨౦౧౭ న సమర్పించింది. ఆగస్టు ౧, ౨౦౧౭న, ప్యానెల్ నివేదిక మరియు సిఫారసులను సమర్పించుటకు గల చివరి తేదీని సెప్టెంబర్ ౨౫, ౨౦౧౭ కు మార్చమని బోర్డును ప్యానల్ అడిగింది. ఆగస్టు ౨౨, ౨౦౧౭న, ప్యానెల్ అభ్యర్థనను బోర్డ్ ఆమోదించింది.

## B. ప్రతిపాదిత ప్రాజెక్ట్ వివరణ

3. ౨౦౧౪లో, ఆంధ్ర ప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం, ఆంధ్ర ప్రదేశ్ న్యు(ఎపి) ఎపి మరియు తెలంగాణ నే రెండు రాష్ట్రాలుగా విభజించింది,దీనికి పూర్వ ఎపి ప్రభుత్వం పునర్వ్యవస్థీకరణకు ఆవశ్యకత ఏర్పడింది. ఇదివరకటి రాజధాని అయిన హైదరాబాద్, ఈ రెండు రాష్ట్రాలకు గరిష్టంగా ౧౦ సంవత్సరాల పాటు రాజధానిగా ఉంటుందని, ఆ తరువాత హైదరాబాద్, తెలంగాణా రాజధానిగా మారినదని మరియు ఆంధ్రపదేశ్ కు ఒక కొత్త రాజధాని(అమరావతి) ఏర్పడుతుందని అంగీకరించడమైనది.[3] అమారావతి నగరానికి సింగప్పూర్ ప్రభుత్వ సహకారంతో ఒక మాస్టర్ ప్లాన్ ను అభివృద్ధి పరచారు.[4] అమరావతి వైశాల్యం ౨౧౭ చదరపు కిలోమీటర్లు, ఇది రెండు అతిపెద్ద నగర కేంద్రాల (విజయవాడ మరియు గుంటూరు) మధ్య 30 కిలోమీటర్ల పరిధిలోపల, కృష్ణా నది ఒడ్డున తన ఉనికిని కలిగి ఉంది, మరియు ఇందులో ౨౪ గ్రామాలున్నాయి.[5] అమరావతిలో ౨౦౨౫ కెల్లా ౬౦౦,౦౦౦ మంది జనాభా మరియు ౨౦౫౦ కెల్లా 3.౫ మిలియన్ల జనాభా నివసించుటకు వీలవుతుంది.[6]

---

1 అమరావతి అనేది ఆంధ్ర ప్రదేశ్ లోని గుంటూరు జిల్లాలోని ఒక గ్రామం పేరు మరియు కొత్త రాజధాని పేరు కూడా. అమరావతి అని చెప్పునప్పుడు ఈ నివేదిక రాజధానిని సూచిస్తుంది.

2 ఈ లేఖలను ౧,౫౪౯ రైతులు సంతకం చేసారు, వీరు ఎల్‌పిఎస్ ల స్వచ్ఛందంగా చేరామని మరియు ఒక పారదర్శక లాటరీ వ్యవస్థ ద్వారా ప్లాట్ల భాగాన్ని అందుకున్నారని క్లెయిమ్ చేసారు. *అమరావతి రాజధాని సమీకరణ రైతు సమాఖ్య* కూడా ఈ లేఖలకు మద్దతు తెలిపింది.

3 ముసాయిదా ప్రాజెక్ట్ అప్రైజల్ పత్రం (పిఎడి), సెప్టెంబర్ ౨౦౧౭. pp. ౧౦-౧౨.

4 యాజమాన్య ప్రతిస్పందన. p. 3.

5 ముసాయిదా పున:పరిష్కార విధాన ఫ్రేమ్ వర్క్ (ఆర్ పిఎఫ్), సెప్టెంబర్ ౨౦౧౭. p. ౭.

6 పిఎడి. pp. ౧౦-౧౨.

4. మే ౨౦౧౬లో, భారత ప్రభుత్వం మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం (జిఓఎపి), అమరావతి అభివృద్ధి యొక్క కొన్ని కార్యాచరణలకు సహకారం అందించవలసినదిగా బ్యాంక్ ను కోరాయి.[7] ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క అభివృద్ధి లక్ష్యం ఏమిటంటే *"అమరావతి ముఖ్య పట్టణం యొక్క రూపొందించబడిన ప్రాంతాలలో ఎంపిక చేయబడిన పట్టణ మౌలిక సదుపాయాలను అందించడం, మరియు దాని పట్టణ పరిపాల సూచనల యొక్క సామర్థ్యాన్ని అభివృద్ధి పరచడం."* [8] ప్రతిపాదిత ప్రాజెక్ట్, విభాగం ఎ గా వర్గీకరించబడింది A[9] మరియు మూడు అంశాలలో నిర్మించబడింది, అవి రహదారి మౌలిక సదుపాయాలు, వరదల ఉపశాంతి చర్యలు మరియు సాంకేతికత సహకారం.[10]

5. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క మొత్తం ఫైనాన్సింగ్ ౭౧౫ మిలియన్ అమరికన్ డాలర్లు, ఇందులో పెట్టుబడి ప్రాజెక్ట్ ఫైనాన్సింగ్ కొరకు, పునర్నిర్మాణం మరియు అభివృద్ధి కొరలు అంతర్జాతీయ బ్యాంక్ ద్వారా ౩౦౦ మిలియన్ల అమెరికన్ డాలర్లను ప్రపంచబ్యాంక వారు ఋణంగా అందించాలని ప్రతిపాద్ధించబడింది.[11] ప్రతిపాదిత ఎంప్రాజెక్ట్ కొరకు సంసిద్ధత పనిలో కొంత భాగాన్ని, ఒక బ్యాంక్-అమలు పరచిన ట్రస్ట్ ఫండ్ ద్వారా ౦.౧౭ మిలియన్ అమెరికన్ డాలర్లు మంజూరు చేయబడుచున్నది.[12] జిఓఎపి, ఒక ఋణదాతగా, ౨౧౫ అమెరికన్ డాలర్లను అందిస్తోంది మరియు ఏషియన్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ పెట్టుబడి బ్యాంక్ ౨౦౦ మిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక సహాయాన్ని పరిగణిస్తోంది.[13]

6. అమరావతిని అభివృద్ధి పరచాల్సిన బాధ్యత ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యపట్టణ ప్రాంత అభివృద్ధి అథారిటీ (ఎపిసిఆర్‌డిఎ) ఏజెన్సీది, ఇది ౨౦౧౪ లో ఏర్పడిన ఒక ప్రభుత్వ అథారిటీ. ఎపిసిఆర్‌డిఎ అనేది ప్రాజెక్ట్ కొరకు సంపూర్ణ పర్యవేక్షణ మరియు సంపూర్ణ దృష్టికోణం కొరకు, ప్రభుత్వ ఆర్డర్ చే స్థాపించబడిన ఒక సంస్థాగత పాజెక్ట్ అమలుపరచు సంస్థ అయిన అమరావతి అభివృద్ధి కార్పొరేషన్ ద్వారా సహకరం అందించబడింది.[14]

7. ప్రతిపాదిత ప్రాజెక్ట్ ప్రస్తుతం తయారవుతోంది మరియు అది పూర్వ-అప్రైజల్ స్థితిలో ఉంది.[15] యాజమాన్యం ప్రకారంగా, ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క అప్రైజల్, నవంబర్ ౨౦౧౭ తొలినాళ్ళకే ప్రణాళిక చేయబడింది మరియు ప్రారంభక ౧౦ రహదారుల కొరకు వ్యూహాత్మక పర్యావరణ మరియు సామాజిక అంచనా – పర్యావరణ మరియు సామాజిక నిర్వహణ ఫ్రేంవర్క్ (ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్), పున:పరిష్కార విధాన ఫ్రేం వర్క్ (ఆర్‌పిఎఫ్) మరియు పున:పరిష్కార కార్యాచరణ ప్రణాళిక (ఆర్ఎపి) చేయబడింది.[16] ఈ ౧౦ రహదారులు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క మొదటి దశగా ఉంతాయి మరియు ప్రణాళీకరించబడన బ్యాంక్ ఆర్థిక సహాయానికి దాదాపుగా ౩౦ శాతంగా ఉంది.[17] యాజమాన్యం ప్రకారంగా, ప్రణాళీకరించబడిన వరదలనుండి సంరక్షణా పనులు మరియు గ్రామాల మౌలిక సదుపాయాలను నవీకరించడం అనేవి ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క తదుపరి దశలలో చేయబడతాయి మరియు వేరుగా అప్రైజ్ చేయబడతాయి.[18]

---

7 యాజమాన్య ప్రతిస్పందన. p. 3.

8 పిఎడి. p. 1.

9 కేటగిరి ఎ ప్రాజెక్ట్లుల కొరకు అవసరమనట్లుగా, ఒక పర్యావరణ అంచనా సిద్ధం చేయబడుతోంది.

10 పిఎడి ప్రకారంగా, ప్రతిపాదత ప్రాజెక్ట్*"అమరావతి ముఖ్య పట్టణ దీర్ఘకాల అభివద్ధి కోసం పునాది వేయుటకు ప్రాధాన్యతా మౌలిక సదుపాయాల అమలుకు తోడ్పడుతుంది. ఇది ప్రధాన మౌలిక సదుపాయాలయిన, అమరావతి ముఖ్యపట్టణం నుండి విజయవాడ లోపల వివిధ జోన్స్ కు అనుసంధానించబడు ఉప-ఆర్టీరియల్ రహదారి ప్రాప్యత మరియు ఇప్పటికే ఉన్న గ్రామీణ మౌలిక సదుపాయాలను నవీకరించడాం మరియు సమన్వయపరచడం వంటివాటిపై దృష్టి సారించబడుతుంది. రెండవది, ప్రాజెక్ట్, మురుగుపారుదల వ్యవస్థను మెరుగుపరచడం మరియు వరదల నుండి ఉపశమనం కలిగించడం ద్వారా వాతావరణ స్థాపకతను పెంపొందింస్తుంది. చివరగా, ప్రాజెక్ట్, పట్టణ పరిపాలన మరియు పట్టణ సేవల నిర్వహణలను మెరుగుపరచడానికి సంస్థాగత అభివృద్ధి కార్యాచరణలకు సహకారం అందిస్తుంది."* పిఎడి. pp. 14, 15.

11 పిఎడి. p. 2.

12 టిఎఫ్0ఎ2879 – ఆంధ్ర ప్రదేశ్ పాలనీయ ముఖ్య పట్టణ అభివధికి సహకారం.

13 పిఎడి. p. 2.

14 పిఎడి. p. 18.

15 యాజమాన్య ప్రతిస్పందన. p. 4. సెప్టెంబర్ 2017 వరకు, ముసాయిదా పిఎడి, సెప్టెంబర్ 1, 2017 న నవీకరించబడింది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క 10 రహదారుల కోసం ఒక పునరుద్ధరించబడిన ముసాయిదా ఆర్ఎపి మరియు ఒక తుది ముసాయిదా ఆర్‌పిఎఫ్ లు చివరగా సెప్టెంబర్ 2017 లో నవీకరించబడ్డాయి. ఒక పునరుద్ధరించబడిన ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ అనేది ఆగస్ట్ 2017 లో నవీకరించబడింది, మరియు ప్రాజెక్ట్ సమాచార పత్రం/సమన్వయపరచబడిన సంరక్షణల షీట్ (పిఐడి/ఐఎస్‌డిఎస్), ఆగస్టు 2016 లో ఆమోదించబడింది.

16 బ్యాంక్ యాజమాన్యంతో సమావేశం సెప్టెంబరు 12, 2017.

17 యాజమాన్య ప్రతిస్పందన. p. 5.

18 బ్యాంక్ యాజమాన్యంతో సమావేశం సెప్టెంబరు 12, 2017.

8. ముసాయిదా ప్రాజెక్ట్ అప్రైజల్ పత్రం (పిఏడి) అనేది దాదాపుగా ౯౦ శాతం[19] ప్రైవేట్ ములను అమరావతి అభివృద్ధికి అవసరం అయింది, ఇందులో ప్రధానంగా పంట పొలం ఉంది, ఇది భూస్వంతదారుల సమ్మతితో ఎల్‌పిఎస్ ద్వారా సేకరించబడింది.[20] పిఏడి ఇంకా ఇలా చెప్పింది, బ్యాంక్-ఆర్థికసహాయం అందించిన ౯౩ శాతం భూమి కూడా ఎల్‌పిఎస్ ద్వారా సేకరించబడింది.[21] ఎల్‌పిఎస్ యొక్క కీలక అంశాలలో, వాస్తవ భూ స్వంతదారుల ప్లాట్లకు హామీ ఇవ్వబడిన రాబడి మరియు ఒక్కొక్క యజమాని ద్వారా సేకరించబడిన ప్రాంతాన్ని బట్టి ౧౦ సంవత్సరాల వరకు ఆన్యుటీ చెల్లింపులు ఉన్నాయి. ఈ ౨౪ గ్రామాలలో నివసిస్తున్న కౌలుకున్నవారు మరియు భూమిలేని వ్యవసాయ కూలీలకు ౧౦ సంవత్సరాల వరకు ఒక స్థిర నెలసరి ఫించను కూడా అందించబడుతుంది. ఇతర ప్రయోజనాలలో, వ్యవసాయ ఋణాల మాఫీ, స్వయం ఉపాధి కొరకు వడ్డీరహిత ఋణాలు, ఒక ఉపాధి హామీ పథకం క్రింద వేతన కూలీల పెంపుదల, ఉచిత విద్య మరియు వైద్య సదుపాయాలు ఉన్నాయి.[22] మిగిలిన ౧౦ శాతం భూమి, సుమారుగా 3,౦౦౦ ఎకరాల భూమి, భూ సాధీనం, పునరావాసం మరియు పున:పరిష్కార చట్టం (భూ స్వాధీన చట్టం లేదా ఎల్ఎఆర్ఆర్ చట్టం) ౨౦౧౩ క్రింద న్యాయమైన పరిహారం మరియు పారదర్శకతకోసం భారతదేశపు హక్కు క్రింద లేదా సంప్రదింపుల సెటిల్మెంట్ ద్వారా జిఓఎపి ద్వారా స్వాధీనం చేసుకోబడుతుంది.[23] ఎల్‌పిఎస్ ప్రక్రియ, హక్కులు మరియు ఎల్‌పిఎస్ అమలుపరచుట స్థితి గురించిన మరింత వివరమైన సమాచారం కోసం, క్రింది సెక్షన్ ఇ.౨ ను చూడండి.

## C. అభ్యర్థన యొక్క సారాంశము

9. ఇన్స్పెక్షన్ కొరకు అభ్యర్థనలో ౨౨ అనుబంధాలుంటాయి, వీటిలో ప్రాజెక్ట్-సంబంధిత నివేదికలు, మాధ్యమాలకు సంబంధించిన వ్యాసాలు మరియు కోర్టు పత్రాలు మరియు ఇవి ఈ నివేదికకు అనుబంధం ౧ గా జోడించబడి ఉంటాయి.[24] అభ్యర్థనదారులు, బ్యాంక్ వారు ప్రతిపాదిత ప్రాజెక్ట్ తయారీలో తమ పర్యావరణ మరియు సామాజిక విధానాలను పాటించకపోతే అవి వారి జీవనభృతికి, పర్యావరణానికి మరియు ఆహార భద్రతకు హాని అని ఆరోపిస్తారు. బాధిత ప్రజలతో సంప్రదింపులు మరియు వారి భాగస్వామ్యం లేకపోవడం గురించిన ఆందోళనలను కూడా, అభ్యర్థనదారులు లేవనెత్తుతారు.

10. **భూ సేకరణ పథకం ప్రతిపాదిత ప్రాజక్ట్** కార్యాచరణలో కొన్ని ఎల్‌పిఎస్ క్రింద సేకరించబడిన భూములపై అమలుపరచబడతాయని అభ్యర్థనదారులు గమనించాలి. వారు ఇలా క్లెయిమ్ చేస్తున్నారు, రైతులు *"బెధిరించబడి, ఆర్థికపరంగా బలవంతంగా పంపబడుతున్నారు"* [25] ఎల్‌పిఎస్ లో పాల్గొనడానికి. ఎల్‌పిఎస్ లో పాల్గొనడానికి సమ్మతించని రైతులను బలవంతంగా *"వారి భూములను ఎల్‌పిఎస్ క్రింద లాక్కోవడం లేదా వారి భూమిని భూ స్వాధీన చట్టం క్రింద స్వాధీన పరచుకోవడం జరుగురుందని చెబుతున్నారు."* [26] వారి దృష్టిలో, వారి జీవనభృతులకు లేదా పోల్చదగిన ప్రత్యామ్నాయ భూమిని కొనుగోలు చేయడంలో ఏ ఎంపిక కూడా తగినంత నష్టపరిహారాన్ని అందివ్వదు. అభ్యర్థనదారులు, ఎపిసిఆర్ డిఎ ద్వారా ఎల్‌పిఎస్ ను స్వతంత్ర సంప్రదింపుదారుల ద్వారా అంచనా వేయడాన్ని కూడా ప్రశ్నిస్తున్నారు.

---

19 ప్యానల్ వారికి ఇన్స్పెక్షన్ కోసం తన అర్హత కోసం సమర్పించే అభ్యర్థనకు ప్రతిస్పందనగా, ఎపిసిఆర్ డిఎ వారు, 86.72 శాతం రైతులు, అంటే 26,512 మంది ఎల్ పిఎస్ లో చేరారని చెప్పారు.
20 పిఎడి. p. 11.
21 పిఎడి. p. 26. యాజమాన్య ప్రతిస్పంధన ఇలా వివరిస్తోంది, ప్రతిపాదిత ప్రాజెక్ట్, బ్యాంక్-సహకరించిన పెట్టుబడులను అమరావతి నగర అభివృద్ధి కొరకు గల మాస్టర్ ప్లాన్ లో గుర్తించిన మొత్తం భూ వైశాల్యంలో 5-10 శాతం ఉండాలని ఆశించబడింది. యాజమాన్య ప్రతిస్పందన p. ౪.
22 పిఎడి. p. 11.
23 పిఎడి. pp. 11-12. పిఎడి ప్రకారంగా, *"చర్చల్ల సెటిల్మెంట్ ప్రక్రియ క్రింద, ఎపిసిఆర్ డిఎ మరియు భూమి యజమానులు, ఒక ప్యాకేజి గురించి సంప్రదింపులు జరుపుతారు, ఇందులో అమరావతి నగర నివాసిత ప్రాంతంలపల భూమికి భూమిగా, లేదా ఆస్తులకు పరిహారం, నిర్మాణానికి ఆర్థికసహాయం మరియు మార్పిడి సహాయం, అనే అంశాల గురించి ఇరుపక్షాల మధ్య ఒక సహేతుక సాంప్రదాయక ఒప్పందం అనేది ఉంటుంది,"* PAD, p. 25.
24 ప్యానెల్ ద్వారా అక్టోబర్ 8, 2016న అలాంటి అభ్యర్థనే అందుకోబడింది, కానీ, అది ఉత్సాహంగా ప్రారంభించబడలేదు కాబట్టి అది నమోదు చేయబడలేదు (*చూడండి*: నమోదు రహిత ప్యానెల్ నోటీసు, డిసెంబర్ 19, 2016).
25 ఇన్స్పెక్షన్ కొరకు అభ్యర్థన. p. 3.
26 ఇన్స్పెక్షన్ కొరకు అభ్యర్థన. p. 6.

11. **పున:పరిష్కార ప్రణాళిక** బ్యాంక్ వారు ఒక సంపూర్ణ ఆర్ ఎపికి బదులుగా ఒక ఆర్‌పిఎఫ్ ను ఉపయోగించుకున్నారని రిక్వెస్ట్ వాదించారు, అయితే, బ్యాంక్ పత్రాలు ఇలా చూపిస్తున్నాయి *"ఉపప్రాజెక్ట్స్ యొక్క ప్రభావ ప్రదేశం"* [27] నిర్ణయించవచ్చు. ప్రాజెక్ట్ సంబంధిత నిర్వాసన స్వభావం మరియు పరిమితిని బ్యాంక్ వారు ఖచ్చితంగా అంచనావేయలదని మరియు అసంకల్పిత పునరుద్ధరణ, ఓపి లపై ఎల్ పిఎస్, బ్యాంక్ వారి విధానంతో కట్టుబడలేదని అభ్యర్థనదారులు క్లెయిమ్ చేస్తున్నారు. ౪.౧౨.

12. **ఆహార అసురక్షత** అభ్యర్థన ఈ ఆందోళనలను లేవనెత్తుతోంది, ప్రతిపాదిత ప్రాజెక్ట్ వలన ఆహార అసురక్షత సృష్టించబడుతుంది ఎందుకంటే అమరావతి *"౧౨౦ రకాల పంటలను ఉత్పత్తి చేసే ఒక బహుళ-పంట సాగు భూమిలో ఉంది"*.[౨౮] అమరావతి ప్రాంతంలో ప్రాథమిక భూమిగా బహుళ-పంట సాగు భూమిని ఎస్ ఇఎస్ ఎ-ఇఎస్ ఎంఎఫ్ గుర్తించబోవడం లేదని, అభ్యర్థన ఆపాదించింది.

13. **పర్యావరణ సమస్యలు** వరదల నుండి సంరక్షించడానికి సంబంధించిన ప్రతిపాదిత ప్రాజక్ట్ అంశం కొండవీటి వాగు నదిపై ప్రభావం చూపుతుందని అభ్యర్థనద్దారులు గమనించారు. నదీ పరీవాహక ప్రాంతం లోని పొలాలు తడినేలలని, అవి ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ లో తగినంతగా సూచించబడలేదని వారు క్లెయిమ్ చేస్తున్నారు. ఎస్ఇఎస్ఎ-ఎస్ఇఎంఎఫ్ వారు ప్రాజెక్ట్ ప్రత్యామ్నాయాలను విశ్లేషించలేదని కూడా వారు ఆందోళనలు లేవనెత్తారు.

14. **సంప్రదింపులు మరియు పాల్గొనడం** అభ్యర్థనదారులు ఇలా తెలిపారు, ముసాయిదా ఎస్ఇఎస్ ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ముసాయిదా ఆర్‌పిఎఫ్ పై జనవరి ౨౦౧౭ లో ఒకే ఒక సంప్రదింపు జరపబడింది, మరియు అది కూడా అంచనా వేయబడిన ౧౨౭,౫౦౫ మంది సంభావ్య బాధితులలో కేవలం ౧౫౦ మంది ఈ సంప్రదింపుకు హాజరయ్యారు. ఈ సంప్రదింపులలో భద్రతా సిబ్బంది ద్వారా బెదిరింపులు చేయబడ్డాయని మరియు కొంత మంది పాల్గొన్నవారిని బలవంతంగా తమవైపుకు తిప్పుకున్నారని వారు ఆపాదించారు.

15. అభ్యర్థనదారులు ప్యానల్ వారిని, సంభావ్య విధాన ఉల్లంఘనల పరిశోధనను నిర్వహించాలని కోరారు మరియు పరిస్థితిని చక్కదిద్ది, వారి ఆందోళనలను పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని బ్యాంక్ యాజమాన్యాన్ని కోరారు.

**D. యాజమాన్య ప్రతిస్పందన యొక్క సారాంశము**

16. యాజమాన్య ప్రతిస్పందన ఈక్రింది విధంగా సంక్షిప్తీకరించబడింది మరియు పూర్తి ప్రతిస్పందన, ఈ నివేదికలో అనుబంధం ౨ గా జతపర్చబడింది. ప్రతిస్పందన ఇలా వివరిస్తోంది, ప్రతిపాదిత ప్రాజెక్ కు బ్యాంక్ ఆర్థిక సహాయం లభిస్తుందో లేదో ఇంకా నిర్ణయించబడలేదు; సంభావ్య ప్రాజెక్ట్ అపాయాల మరియు ప్రభావాలను పరిగణించి వాటి సరియైన విశ్లేషణ చేయాబడిన తరువాత మరియు తగిన ఉపశాంతి ప్రమాణాలు వృద్ధి చేసిన తరువాత మరియు బ్యాంక్ వారి సంతృప్తి మేరకు సంప్రదించిన తరువాత మాత్రమే ఒక నిర్ణయం తీసుకోబడుతుంది. ప్రతిస్పందన ఇలా చెబుతోంది *"యాజమాన్యం, ఇప్పటి వరకు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ సిద్ధత అనేది బ్యాంక్ విధాన ఆవశ్యకతలన్ను అనుసరించింది"* [౨౯] మరియు ఇలా నొక్కివక్కాణిస్తోంది, ప్రతిపాదిత ప్రాజెక్ట్ "ఇంకా సిద్ధతలోని తొలిదశలో ఉందని మరియు అందుచేత బ్యాంక్ విధానాలు మరియు ప్రక్రియల గణనీయ అనువర్తన ఇంకా జరగడంలేదు." [30] ఇన్స్ పెక్షన్ కోసం అభ్యర్థనను సమీక్షించుటకు ఒక అవకాశంగా మరియు అభ్యర్థనదారుల అభిప్రాయాలను మరియు ఆందోళనలను పరిగణించుటకు అవకాశంగా, యాజమాన్యం భావిస్తున్నట్లు చెబుతోంది.

17. భూ సేకరణ పథకం ప్రతిపాదిత ప్రాజెక్ట్‌లలో బ్యాంక్ వారి జోక్యానికి ముందు, ఎల్‌పిఎస్ అనేది ఎపిసిఆర్‌డిఎ ద్వారా రూపొందించబడిందని మరియు ఎపిసిఆర్‌డిఎ అనది తిరిగి ఇవ్వగలిగే భూమి కేటాయింపును దాదాపుగా పూర్తి చేసిందని, యాజమాన్య ప్రతిస్పందన వివరిస్తుంది; తిరిగి ఇవ్వగల ప్లాట్స్ నమోదు ప్రక్రియ ఇంకా జరుగుతున్నప్పటి, సుమారుగా ౫౮,౦౦౦ తిరిగి ఇవ్వదగిన ప్లాట్స్ ఇదివరకే కేటాయించబడ్డాయి

---

*27 ఇన్స్ పెక్షన్ కొరకు అభ్యర్థన, p. 7.*
*28 ఇన్స్ పెక్షన్ కొరకు అభ్యర్థన, p. 7.*
*యాజమాన్య ప్రతిస్పందన p. ౧౯.*
*యాజమాన్య ప్రతిస్పందన p. ౨౨.*

౨౪ గ్రామాలలోని ౨౨ గ్రామాలలో ౨౩,౦౦౦ ఎల్‌పిఎస్ భూయజమానులు ఉన్నారు.[౩౧] యాజమాన్యం వారు ఎల్‌పిఎస్ ను ఇలా గుర్తిస్తోంది *"ఇది నగరీకరణ నుండి విలక్షణంగా ఏర్పడగల కొన్ని ప్రతికూల బాహ్యాంశాలను ముందస్తు జాగ్రత్త పద్ధతిలో పరిష్కరించడానికి గల ఒక నూతన పరికల్పన, పాలనీయ, సామాజిక చేరిక పథకం."* [౩౨] యాజమాన్య ప్రతిస్పందన, ఎల్‌పిఎస్ యొక్క ఐచ్ఛిక స్వభావాన్ని సూచిస్తుంది మరియు ఎపిసిఆర్‌డిఎ, భూయజమానులు తమ పరిహార ఎంపికలపై అవగాహనపూర్వక నిర్ణయం తీసుకోవడానికి ఒక విస్తృత సమాచార మరియు సంప్రదింపు ప్రచారాన్ని నిర్వహించింది, మరియు ఈ సమ్మతి, ఎల్‌పిఎస్ ప్రక్రియ జరుగుచున్నప్పుడు కనీసం ఆరు వేరువేరు సందర్భాలలో ఒక్కొక్క భూ యజమాని ద్వారా ధృవీకరించబడింది.[33] యాజమాన్య ప్రతిస్పందన ఇలా చెబుతోంది, ఎల్‌పిఎస్ ను పొందడానికి ఎపిసిఆర్‌డిఎ ద్వారా నియమించబడిన సంప్రదింపు దారులకు *"ఎల్ పిఎస్ అమలుపరుచుటలో సంబంధం లేదు."* [౩౪]

18. యాజమాన్య ప్రతిస్పందన ఇలా చెబుతోంది, బ్యాంకు వారు ఎల్‌పిఎస్ ప్రక్రియలోని అభ్యర్థనదారుల క్లెయిమ్స్ ను బలవంతంగా తీసుకోవడాన్ని గంభీరంగా పరిగణిస్తుంది మరియు బ్యాంక్ వారు ఎలాంటి బలవంతాన్ని క్షమించరాదని నొక్కివక్కాణించింది. యాజమాన్యం వారు ప్రభుత్వ అధికారులతో, అమలుపరచు ఏజెన్సీతో మరియు సమాజ సంఘాలతో పనిచేసి, ఒక స్వేచ్ఛా, అర్థవంతమైన వాటాదారుల నియామక ప్రక్రియను నిర్ధారించుకుంటారు.[౩౫]

19. **పున:పరిష్కార ప్రణాళిక** ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఇంకా సిద్ధం చేయబడుతూందని యాజమాన్య ప్రతిస్పందన నొక్కివక్కాణిస్తోంది. అలా, ఈ తొలిదశలో, *"ఒక ఆర్‌పిఎఫ్ అనేది ప్రతిపాదిత ప్రాజెక్ట్, బ్యాంక్ వారు పురోగమించడానికి తగినట్లుగా చేయబడిన బ్యాంక్ విధానానికి కట్టుబడి ఉండునట్లు నిర్ధారించుకోవడానికి తగిన ప్రమాణాలను సరియైన స్థానంలో కల్పించడాన్ని గుర్తించుటకు, సరియైన పద్ధతిగా ఉంటుంది."* [౩౬] యాజమాన్యం వారు ఇలా చెప్పారు, బ్యాంక్ వారి వ్యాఖ్యలను మరియు అభ్యర్థనదారుల ద్వారా లేవనెత్తబడిన ఆందోళనలను తెలుపుతూ ఆర్‌పిఎఫ్ ఫైనలైజ్ చేయబడాలి. ప్రతిస్పందన ఇలా వివరిస్తుంది *"సైటు-నిర్దిష్ట ఆర్‌ఎపిల, ౧౦ నిర్దిష్ట రహదారులకోసం సిద్ధం చేయబడుచున్నాయి, అవి మొత్తం ప్రతిపాదిత పెట్టుబడలలో సుమారు 30 శాతం ఉంటాయి. అదనపు సైట్-నిర్దిష్ట ఆర్ ఎపిల మరియు తగిన ఇతర సురక్షణ పత్రీకరణలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ పురోగమిస్తున్న సమయంలో తయారు చేయబడతాయి."* [౩౭]

20. **ఆహార అసురక్షత** వ్యవసాయ భూమిని పట్టణ ప్రాంతంగా అతిపెద్ద స్థాయిలో మార్చడం ఫలితంగా కల్గుగు ఆహార భద్రత గురించిన ఆందోళనలను యాజమాన్యం గమనించి, ఎస్ ఇఎస్ ఎ – ఇఎస్ ఎంఎఫ్ ల విశ్లేషించబడుతుంది *"ఇది అమరావతి పట్టణ ప్రాంతంలోని పంటలు, ప్రధానంగా దినసరి వినియోగం కొరకు ఉపయోగించని పంటల్లుగా నిర్ణయించబడుతుంది. వ్యవసాయ భూమిని నగరప్రాంత భూమిగా మార్చడం, అందుకే, ఇది రాష్ట్రంలో ఆహార ఉత్పాదన పై గణనీయమైన ప్రభావం ఉండదు."* [౩౮] అభ్యర్థనదారుల ద్వారా లేవనెత్తబడిన ఆందోళనలు తుది ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ లో పరిష్కరించేలా యాజమాన్యం నిర్ధారించుకుంటుంది.[39]

21. **పర్యావరణ సమస్యలు** యాజమాన్య ప్రతిస్పందన ఇలా చెబుతంది, బ్యాంక్ వారు ఎపిసిఆర్‌డిఎ తో పాటుగా పనిచేసి, పర్యావరణ అంచనా, కొడవీటి వాగు నది కొరకు మరియు చుట్టుపట్ల గల తడినేల ప్రాంతాలతో సహా తగినట్లుగా ఉన్నట్లుగా నిర్ధారించుకుంటుంది.[౪౦] ప్రత్యామ్నాయాల అంచనా గురించి, యాజమాన్య ప్రతిస్పందన ఇలా చెబుతోంది *"అమరావతి రాజధాని నగర ప్రాంత ఎంపిక అనేది ఒక్క సార్వత్రిక నిర్ణయం మరియు ప్రతిపాదిత ప్రాజక్ట్ లో బ్యాంక్ కూడా పాలుపంచుకునే ముందు జిఓఎపి ద్వారా తీసుకోబడుతుంది*

*౩౧ యాజమాన్య ప్రతిస్పందన. pp. ౯, ౧౦.*

*32 యాజమాన్య ప్రతిస్పందన. p. 13.*
*33 యాజమాన్య ప్రతిస్పందన. p. 24.*
*34 యాజమాన్య ప్రతిస్పందన. p. 35.*
*౩౫ యాజమాన్య ప్రతిస్పందన. p. ౬. ౩౬ యాజమాన్య ప్రతిస్పందన. p.౧౫*
*37 యాజమాన్య ప్రతిస్పందన. p. 15.*
*38 యాజమాన్య ప్రతిస్పందన. p. 19.*
*39 యాజమాన్య ప్రతిస్పందన. p. 19.*
*40 యాజమాన్య ప్రతిస్పందన. p. 18.*

*ప్రాజెక్ట్."*[౪౧] అందుచేత, ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ వారి ప్రత్యామ్నాయాల కొరకు అంచనాలో అమరావతి ప్రాంతం కొరకు సంభావ్య ప్రత్యామ్నాయాల విశ్లేషణ ఉండదు, కానీ ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద బ్యాంక్ వారి జోక్యాల ప్రత్యామ్నాయాలకు పరిమితం చేయబడుతుంది.[౪౨]

22. **సంప్రదింపులు మరియు పాల్గొనడం** ఎపిసిఆర్డిఎ వారు ప్రతిపాదిత ప్రాజెక్ట్ పై, అమరావతి నగరంకొరకు మాస్టర్ ప్లాన్ మరియు ఎల్పిఎస్ కొరకు విస్తృత సంప్రదింపులను జరిపారని యాజమాన్యం గమనించింది.[౪౩] యాజమాన్యం ఇలా గుర్తించింది *"ప్రతిపాదిత ప్రాజెక్ట్ పై సంప్రదింపులు మరియు సమాచారం యొక్క మరింత విస్తృత కార్యక్రమం ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని, దీని ఫలితంగా ప్రాజెక్ట్ డిజైన్ లో సవరింపులు చేయాల్సి ఉంటుందని గుర్తించింది."* [౪౪] ప్రతిస్పందన ప్రకారంగా, బ్యాంక్ బృందం ఎపిసిఆర్ డిఎ తో కలిసి పనిచేసి, ఒక *"సాధారణంగా ప్రతిపాదిత ప్రాజెక్ట్ సంబంధించిన విస్తృత సంప్రదింపుల ప్లాన్ ను నిర్వహిస్తుంది మరియు ప్రత్యేకంగా ప్రాజెక్ట్ సంరక్షణ పత్రాలను నిర్వహిస్తుంది. సంప్రదింపుల నుండి పొందిన అభిప్రాయాన్ని, ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క తుది డిజైన్ లో చేర్చబడాలి."* [౪౫]

## E. అభ్యర్థన యొక్క ప్యానల్ సమీక్ష మరియు యాజమాన్య ప్రతిస్పందన మరియు అర్హతా సందర్శన

23. ప్యానెల్ ఛైర్మన్ గోంజల క్యాస్ట్రో డీ లా మటా, ప్యానల్ సభ్యుడు, జాన్ మ్యాట్సన్, ఎక్జెక్యూటివ్ సెక్రటరీ డిలేక్ బార్లాస్ మరియు ఆపరేషన్స్ ఆఫీసర్ బిర్గిట్ క్యూబా, కి ౨౦౧౭ సెప్టెంబర్ ౧౨ నుండి ౧౫ వరకు భారతదేశాన్నివిచ్చేసారు. ప్యానల్ బృందం తమ సమావేశాలను ఢిల్లీ, విజయవాడ మరియు అమరావతి ప్రాంతంలోని అనేక గ్రామాలలో నిర్వహించింది. ఈ బృందం, అభ్యర్థనదారులను మరియు ఇతర సంభావ్య బాధిత సంఘ సభ్యులను, ఎల్ పిఎస్ మద్దతుదరులైన రైతులను మరియు ఇతర ప్రతినిధులను, ప్రపంచబ్యాంకు దేశ కార్యాలయ ప్రతినిధులను, ఆర్థిక మంత్రిత్వ శాఖ అధికారులను మరియు ఎపిసిఆర్ డిఎ వారిని మరియు పౌర సమాజ ప్రతినిధులను కలుస్తుంది.

24. పైన తెలిపిన అందరూ తమ విలువైన సమాచారాన్ని అందించినందుకు మరియు వారి అభిప్రాయాలు వెలిబుచ్చినందుకు ప్యానల్ మెచ్చుకుంటోంది. ప్యానల్ సందర్శన సమయంలో వివిధ సమూహాల నుండి అందుకున్న అనేక వ్రాతపూర్వక సమర్పణలను కూడా మెచ్చుకుంటోంది. ఢిల్లీలోని ప్రపంచబ్యాంక్ దేశీయ కార్యాల సిబ్బంది అందించిన తమ అమూల్యమైన సహాయానికి మరియు రవాణా ఏర్పాట్లకు వారిని ప్యానల్ ప్రత్యేకంగా మెచ్చుకుంటోంది మరియు అభ్యర్థనదారులు మరియు ఎపిసిఆర్డిఎ వారి గణనీయమైన నిబద్ధతకు, ప్రతిస్పందనకు మరియు వివరమైన సమాచారం అందించినందుకు వారిని కూడా మెచ్చుకుంటోంది.

25. ప్యానల్ వారి సమీక్ష, అభ్యర్థనలోని సమాచారం, యాజమాన్య ప్రతిస్పందన, ఇతర పత్రాల సాక్ష్యం మరియు సైటు సందర్శన సమయంలో సేకరించబడిన సమాచారంపై ఆధారపడి చేయబడింది. ఈ క్రింది సమీక్షలు, అభ్యర్థన యొక్క సాంకేతిక అర్హత యొక్క ప్యానల్ వారి నిర్ధారణను, ౧౯౯౯ క్లారిఫికేషన్ (ఉపవిభాగం ఇ ౧) ల ఏర్పరచిన ప్రమాణాలు, ఇతర కారకాలపై పరిశీలనలు (ఉపవిభాగం ఇ.౨), మరియు ప్యానెల్ సిఫారసుకు తోడ్పాటుగా గల ప్యానెల్ సమీక్ష (ఉపవిభాగం ఇ.3) ప్రకారం, చేయబడుతాయి.[౪౬]

## సాంకేతికత అర్హతను నిర్ణయించడం

---

*41 యాజమాన్య ప్రతిస్పందన. p. 18.*
*42 యాజమాన్య ప్రతిస్పందన. p. 18.*
*43 యాజమాన్య ప్రతిస్పందన. p. 17.*
*44 యాజమాన్య ప్రతిస్పందన. p. 17.*
*45 యాజమాన్య ప్రతిస్పందన. p. 17.*
*౪౬ "ఇన్స్పెక్షన్ ప్యానెల్ యొక్క ౧౯౯౯ క్లారిఫికేషన్ ఆఫ్ ద బోర్డ్స్ రెండవ సమీక్ష", ఏప్రిల్ ౧౯౯౯ ("ద ౧౯౯౯ క్లారిఫికేషన్స్") ఇక్కడ అందుబాటులో ఉంటాయి*
http://siteresources.worldbank.org/EXTINSPECTIONPANEL/Resources/1999ClarificationoftheBoard.pdf.

26. అభ్యర్థన, ౧౯౯౯ స్పష్టతల యొక్క పేరాగ్రాఫ్ ౯ యొక్క ఆరు సాంకేతిక్తత అర్హతా ప్రమాణాలను చేరుకుందని ప్యానెల్ సంతృప్తి చెందింది. ఫ్యానెల్ తన సాంకేతిక అర్హత యొక్క ధృవీకరణను

- ప్రమాణం (ఎ): "*దెబ్బతిన్న పక్షంలో, ఉమ్మడి ఆసక్తులు లేదా ఆందోళనలు కలిగిన ఎవరైనా ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ వ్యక్తులు ఉంటారు, వీరు ఋణగ్రహీత ప్రాంతంలో ఉంటారు.*" అభ్యర్థనదారులలో ఇద్దరు లేదా అంతకంటే ఎక్కువ వ్యక్తులు ఉన్నారని వారి స్వంత భూమి, ప్రతిపాదిత ప్రాజెక్ట్ ప్రాంతంలో ఉందని, మరియు వారు ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద కార్యాచరణల ద్వారా బాగా దెబ్బతిన్నారని, ప్యానల్ తనిఖీ చేసుకుంది. అందుచేత ఈ ప్రమాణాలు చేరుకోబడినవని ప్యానెల్ పరిగణిస్తుంది.
- ప్రమాణం (బి): "*బ్యాంక్ వారు తమ విధానాలు మరియు ప్రక్రియలను తీవ్రంగా ఉల్లంఘించడం వలన అభ్యర్థనదారుపై ప్రతికూల ప్రభావం ఉండవచ్చని ధృవీకరించుకుంది.*" అభ్యర్థనదారులు, ఎల్ పిఎస్ నుండి తమకు తీవ్రమైన హాని కలదని, అమరావతి కొరకు మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ కొరకు ఇది భూములను సేకరిస్తోందని ఆపాదించారు. అభ్యర్థనదారులు తమ జీవనభృతులకు మరియు వారి పర్యావరణానికి, బ్యాంక్ ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క సిద్ధతల, తన పర్యావరణ మరియు సామాజిక విధానాలకు కట్టుబడకపోవడం వలన హాని కలదని క్లెయిమ్ చేసారు. అభ్యర్థనదారులు సంప్రదింపుల మరియు బాధిత సంఘాలు పాల్గొనడం గురించిన ఆందోళనలను లేవనెత్తారు. ప్రమాణాలు చేరుకోబడినవని అలా ప్యానెల్ సంతృప్తి చెందింది.
- ప్రమాణాలు (సి): "*యాజమాన్య దృష్టికి తన విషయం తీసుకెళ్ళలేదని అభ్యర్థన ధృవీకరించుకుంది మరియు, అభ్యర్థనదారుని దృష్టిలో, యాజమాన్యం వారు బ్యాంక్ విధానాలు మరియు ప్రక్రియలను అనుసరించుట లేదా అనుసరించుటకు తగిన దశలను తీసుకోవడంలో తగినంతగా ప్రదర్శించడంలో విఫలమైనారని అభ్యర్థన ధృవీకరించుకుంది.*" అభ్యర్థనలు ఫైల్ చేయుటకు ముందు వివిధ సందర్భాలలో, అభ్యర్థనదారుల ఆందోళనలు బ్యాంక్ దృష్టికి తీసుకురాబడినవని ప్యానెల్ తనిఖీ చేసుకుంది. ప్రమాణాలు చేరుకోబడినవని ప్యానెల్ సంతృప్తి చెందింది.
- ప్రమాణాలు (డి): "*ఈ విషయం స్వాధీనం చేసుకోవడం గురించి కాదు.*" స్వాధీనం గురించిన సమస్యలను లేవనెత్తగల క్లెయిమ్స్ కావని మరియు అలా ప్రమాణాలు చేరుకోబడినాయని ప్యానల్ సంతృప్తి చెందింది.
- ప్రమాణాలు (ఇ): "*సంబంధిత ఋణం సమాప్తి కాలేదు లేదా తగినవిధంగా పంపిణీ చేయబడలేదు.*" ప్రతిపాదిత ప్రాజక్ట్ ప్రస్తుతం సిద్ధం చేయబడుతుంది కాబట్టి, ఋణమొత్తం పంపిణీ చేయబడలేదు.[౪౭] కాబట్టి ఈ ప్రమాణం చేరుకోబడింది.
- ప్రమాణం (ఎఫ్): "*విషయాంశంపై ప్యానల్ వారు తమ సిఫారసును ఇంతకు మునుపు చేయలేదు లేదా, చేసి ఉంటే, కొత్త సాక్ష్యం ఉందని లేదా ముందస్తు అభ్యర్థనకు ముందు సమయంలో పరిస్థితులు తెలియవని ధృవీకరించుకుంది.*" ఈ అభ్యర్థనలో లేవనెత్తబడిన సమస్యలపై సిఫారసును ప్యానల్ చేయలేదు. అక్టోబర్ ౮, ౨౦౧౬న, ఇదే ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క తనిఖీ కొరకు ఒక ముందస్తు అభ్యర్థనను ప్యానల్ అందుకుంది. డిసెంబర్ ౧౯, ౨౦౧౭ న, ప్రతిపాదిత ప్రాజెక్ట్ తన తొలిదశలలో ఉందనేదానిపై ఆధారపడి ప్యానల్ ఒక నాన్-రిజిస్ట్రేషన్ నోటీసును జారీచేసింది.

[౪౭] *ఇన్స్పెక్షన్ ప్యానల్ ఏర్పాటుచేసే ౧౯౯౩ తీర్మానం ఇలా చెబుతోంది, బాధిత పక్షాల ద్వారా ఇన్స్పెక్షన్ కొరకు తమకు సమర్పించబడిన అభ్యర్థనలను అందుకనడానికి, అభ్యర్థనదారులు ఇలా ఉండాలి "that its rights or interests have been or are likely to be directly affected by an action or omission of the Bank as a result of a failure of the Bank to follow its operational policies and procedures with respect to the design, appraisal and/or implementation of a project financed by the Bank". ౧౯౯౩ తీర్మానం, ఇన్స్పెక్షన్ ప్యానల్ ఏర్పాటు, పేరా. 12.*

సిద్ధత మరియు ఆ సమయంలో బ్యాంక్ ద్వారా ఎలాంటి చర్య లేదా మినహాయింపులను ఆపాదిత హానికి అనుసంధానించలేము. తదుపరి, మే ౨౪, ౨౦౧౭న, ఇన్స్పెక్షన్ కొరకు ప్రస్తుత అభ్యర్థనను ప్యానల్ అందుకుంది. ప్యానెల్ వారు రెండవ అభ్యర్థనను జూన్ ౧౨, ౨౦౧౭న, ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ పై మరియు ఆర్పిఎఫ్ పై ప్రజా సంప్రదింపు మరియు ఈ పత్రాల రివైజ్డ్ ముసాయిదాల వెల్లడింపులతో సహా, మధ్యలో అనేక ప్రాజెక్ట్ సిద్ధత కార్యాచరణలు జరిగాయనేదానిపై ఆధారపడి నమోదు చేసింది.[౪౮] అలా ఈ ప్రమాణం అందుకోబడింది.

## ప్యానల్ సిఫారసులకు సంబంధించిన ప్యానెల్ పరిశీలనలు

27. తన సిఫారసును బోర్డుకు చేయడంల మరియు తన కార్యనిర్వహణా ప్రక్రియలతో పాటుగా, ప్యానల్

వారు ఈక్రింది వాటిని పరిగణిస్తారు: అభ్యర్థన మరియు ప్రాజెక్ట్ లో ఆపాదించబడిన హానికి మధ్య ఏదైనా న్యాయంగాఉన్న సంబంధంఉందా అని; ఆపాదిత హాని మరియు సంభావ్య బ్యాంక్ వారి విధానాలు మరియు ప్రక్రియలను పాటించకపోవడం అనేది గంభీరమైన అంశమా అని; మరియు యాజమాన్యంవారు సమస్యలను తగినవిధంగా పరిష్కరించడం మరియు అభ్యర్థనదారుల ఆందోళలనను పరిష్కరించగల పరిష్కార చర్యల ప్రకటన ప్రదర్శించడం లేదా పాటించకపోవడాన్ని గుర్తించడం. ఈ క్రింద, ఆపాదిత హాని మరియు అనుసరణపై ప్రాథమిక పరిశీలనలను, ప్యానల్ నమోదు చేసింది, అలా చేయడంలో, ఇది క్లైయింట్ యొక్క సార్వత్రిక నిర్ణయాలను మూల్యాంకనం చేయలేదు లేదా బ్యాంక్ తన విధానాలు మరియు ప్రక్రియలను పాటించడం యొక్క ఏదైనా ఖచ్చితమైన అంచనా చేయలేదు, మరియు దీనికి ఏవైనా ప్రతికూల ప్రభావాలు కలిగి ఉండవచ్చు.

28. భూ సేకరణా పథకం. తన సందర్శన సమయంలో, ప్యానల్ బృందం, ఎపిసిఆర్‌డిఎ యొక్క కమీషనర్ మరియు ఇతర కీల సిబ్బందిని కలిసి, ఎపిఎస్ డిజైన్ మరియు అమలుపరచుటను బాగా అర్థం చేసుకుంది. ఎల్‌పిఎస్ అనేది ఒక సృజనాత్మక భూమి వినియోగ ప్రణాళికా సాధనంగా, అమరావతి కోసం ప్రైవేట్ భూముల కలయికను ప్రోత్సహించడానికి జిఓఎపి ద్వారా ప్రవేశ పెట్టబడిందని, ప్యానల్ గుర్తించింది.[౪౯] పిఎడి ప్రకారం, ఎల్‌పిఎస్ అనేది భాగస్వామ్య పద్ధతిని నిర్ధారించుకుని, భూ స్వాధీన విభేదాలను మరియు భౌతిక నిర్వాసనను తగ్గిస్తుంది.[౫౦] పిఎడి ఇలా వివరిస్తుంది, ఎల్‌పిఎస్ ద్వారా, వ్యక్తుల లేదా యాజమాన్య గ్రూపుల ద్వారా స్వంతంగా కలిగిన భూమి పార్సల్స్, చట్టపరంగా క్రోడీకరించబడి, యాజమాన్యాన్ని ఎపిసిఆర్ డిఎ కు బదిలీ చేయబడ్డాయి; ఎపిసిఆర్‌డిఎ ఈ యాజమాన్యాన్ని, అభివృద్ధి చెందిన ప్లాట్లలో ఒక భాగంగా భూయజమానులకు తిరిగి బదిలీ చేస్తుంది, వారు నగరం అభివృద్ధిచెందుతూండగా, ఈ మెరుగైన సదుపాయాలున్న అభివృద్ధి చెందబడిన ప్లాట్ల నుండి ఆర్థిక లాభాలను, ఇతర ప్రయోజనాలతో పాటుగా పొందగలరు. గ్రామాలలోని నివాస ప్రాంతాలన్నీ కూడా భౌతిక నిర్వాసనాన్ని తగ్గించడానికి లేదా నివారించడానికి, ఎల్‌పిఎస్ నుండి మినహాయించబడ్డాయని, పిఎడి ప్రకటించింది.[51]

29. ఎపిసిఆర్‌డిఎ చట్టం, ౨౦౧౪ ద్వారా ఎల్‌పిఎస్ నియంత్రించబడింది మరియు పిఎడి ప్రకారం, ఈ క్రింది కీలక హక్కులను కలిగి ఉంది: (i) అమరావతి పరిధిలోపల పట్టణ భూముల వాపసు ఇవ్వగల ప్లాట్లు; (ii) భూయజమానులకు ఆన్యుటీ చెల్లింపులు ౧౦ సంవత్సరాలపాటు చెల్లించబడతాయి, ఈ అవధిలో అమరావతి నిర్మాణం పూర్తవుతుందని అంచనా; కౌలుదారులు మరియు భూమిలేని వ్యవసాయ వేతన కూలీలు, ౧౦ సంవత్సరాల పాటు ఒక స్థిర నెలసరి పింఛను అందుకుంటారు; మరియు (iii) ఇతర లాభాలలోవ్యవసాయ ఋణాల మాఫీ, స్వయం ఉపాధి కొరకు వడ్డీరహిత ఋణాలు, నైపుణ్య అభివృద్ధి కొరకు ప్రాప్యత, ఉపాధి హామీ పథకం క్రింద ఉపాధికి ప్రాప్యత, ఉచిత విద్య మరియు వైద్య సదుపాయాలకు ప్రాప్యత ఉంటాయి. [౫౨]

---

[౪౮] ఇన్స్పెక్షన్ ప్యానల్ నోటీస్ ఆఫ్ రిజిస్ట్రేషన్, జూన్ ౧౨, ౨౦౧౭. ఇక్కడ అందుబాటులో ఉంటాయి:
http://ewebapps.worldbank.org/apps/ip/PanelCases/119-Notice%20of%20Registration-12%20June%202017.pdf49 PAD. p. 11.
50 PAD. p. 11.
51 PAD. p. ౧౧. ఇవి కూడా చూడండి: ఎపిసిఆర్ డిఎ చట్టం, ౨౦౧౪.
౫౨ PAD. p. ౧౧. _తిరిగి ఇవ్వదగిన నగర ప్లాట్లు_, ఎల్ పిఎస్ క్రింద భూయజమానులు వారి వ్యవసాయ భూములను అప్పగించిన గ్రామాలలోనే లేదా చుట్టుపక్కలే కేటాయించబడతాయి. తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల రకాన్ని భూయజమానులు ఎంచుకోవచ్చు

30. యాజమాన్య ప్రతిస్పందన ప్రకారం, ఎల్‌పిఎస్ భూమి రిజిస్ట్రేషన్ మూడు దశలలో నిర్వహించబడింది: మొదటిది, భూ యజమానుల ద్వారా సమర్పించబడిన భూ హక్కులు ఎపిసిఆర్ డిఎ పేరుపై రిజిస్టర్ చేయబడ్డాయి; రెండవది, తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల కొరకు ఒక్కొక్క భూ యజమానికి ఒక ప్రొవిజినల్ సర్టిఫికేట్ జారీ చేయబడింది; మరియు మూడవది, తిరిగి ఇవ్వదగిన ప్లాట్లు, భూయజమానుల పేర్లపై రిజిస్టర్ చేయబడ్డాయి.[౫౩] ఈ సమ్మతి, ఎల్‌పిఎస్ ప్రక్రియ జరుగుచున్నప్పుడు కనీసం ఆరు వేరువేరు సందర్భాలలో ఒక్కొక్క భూ యజమాని ద్వారా ధృవీకరించబడిందని యాజమాన్యం గమనిస్తుంది. అలాంటి పెద్ద పథకం యొక్క సంక్లిష్టతల్లను నిర్వహించడంలో సామర్థ్యాన్ని ప్యానల్ టీం మెచ్చుకుంది.[54] ఎల్‌పిఎస్ షెడ్యూల్ ను నిర్వహించడంలో అభివృద్ధి చేయబడిన వ్యవస్థలలో అనేకరకాల సాంకేతికత మరియు డేటా నిర్వహణ సాధనాలు మరియు భౌతిక సమాచార వ్యవస్థలు, వాస్తవ సమయ డేటా, సమాచారం ఉత్పత్తి చేయడానికి, విశ్లేషించడానికి రూపొందించబడి ఉంటాయి.

31. ప్యానెల్ టీం, తన సందర్శన వలన ఇలా తెలుసుకుంది: ౩౦౫౭౨ లో ౨౬౫౧౨ మంది రైతులు (౮౬.౭౨ శాతం) ఎల్ పిఎస్ లో చేరారు మరియు ఎపిసిఆర్‌డిఎ కు ౩౩౦౦౮ ఎకరాల భూమిని ధారపోసారు; ౪౦౬౦ రైతులు ఎల్‌పిఎస్ లో చేరలేదు;[౫౫] మరియు ౫౯౦౧౪ తిరిగి ఇవ్వదగిన ప్లాట్లు ౨౩౯౦౩ రైతులకు కేటాయించబడ్డాయి. మొత్తం రూ. ౪౨౭.౯౫ కోట్లు (౬౪.౩౨౭ మిలియన్ అమెరికన్ డాలర్లు) ఆన్యుటీ చెల్లింపులుగా అన్ని విభాగాల లబ్ధిదారులకు కార్యక్రమంలోని మూడవ సంవత్సరంలో విడుదల చేసారు లేదా మంజూరు చేసారు.[౫౬]

32. అమరావతి ప్రాంత సందర్శన సమయంలో, ప్యానెల్ వారు, ఎల్‌పిఎస్ లో చేరిన మరియు మద్దతు ఇచ్చే రైతులను కలిసారు, అందులో చేరి, దాని స్వచ్ఛంద స్వభావం గురించిన లేదా దాని రూపం లేదా అమలు పరచడం గురించిన ఆందోళలనలు వ్యక్తీకరించిన రైతులు మరియు ఎల్‌పిఎస్ లో చేరడాన్ని వ్యతిరేకించిన రైతులను కలిసారు.

33. ప్యానెల్ బృందం ఎపిసిఆర్‌డిఎ ద్వారా నిర్వహించబడిన సమావేశానికి ఆహ్వానించబడ్డారు, ఇందుకు ౧౦౦౦ రైతులు హాజరయ్యారని అంచనా వేయబడింది. హాజరయ్యే రైతుల పరంగా అనేక ప్రతినిధులు మాట్లాడారు మరియు అమరావతి అభివృద్ధిపై, బ్యాంక్ వారి ప్రతిపాదిత ప్రాజెక్ట్ పై మరియు ఎల్‌పిఎస్ పై ప్యానల్ వారికి తమ అభిప్రాయాలను చెప్పారు, ఎల్‌పిఎస్ లో వారు స్వచ్ఛందంగా చేరారని, మరియు అమరావతి వేగంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. రెండు రైతు సంఘాలు, ౫౦౦౦ మరియు ౧౫,౮౦౦ రైతులకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి, ఇవి ప్యానల్ టీం కు, ఎల్‌పిఎస్ ద్వారా హామీఎ ఇవ్వబడిన ప్రయోజనాల ప్యాకేజి ని వివరించడానికి పత్రాల్లను సమర్పించాయి, ఇందులో ౧౦ సంవత్సరాల ఆన్యుటీలు, ఆరోగ్య బీమా, మరియు వ్యవసాయ ఋణాల మాఫీలు, ఉన్నాయి , మరియు ఈ హామీల ఆధారంగా *" మేము భూ సేకరణ పథకంలో ఎలాంటి బలవంతం లేదా ప్రభుత్వ ప్రభావం లేకుండా స్వచ్ఛందంగా చేరామని చెప్పారు."* *57*

34. తన సందర్శన సమయంలో , ప్యానెల్ వారు , ఎల్‌పిఎస్ లో పాల్గొనకుండా తప్పుదారి పట్టామని చెబుతున్న సంఘ సభ్యులను కూడా కలిసింది, వారికి ఆ సమాచారం సరిగా తెలియలేదు మరియు చాలా ఒత్తిడికి లోనయ్యారు

నివాస మరియు వాణిజ్య భూమి ప్లాట్ ఎంపికల యొక్క విస్తార మెను. తిరిగి ఇవ్వబడు ప్లాట్స్ యొక్క ఎంపిక మరియు కేటాయింపు

---

ప్రక్రియలో బహుళ దశలు ఉంటాయి, వీటి చివర ఎల్ పిఎస్ భూ యజమానులకు వారికి కేటాయించబడిన తిరిగి ఇవ్వగల ప్లాట్స్ కొరకు ఒక బహిరంగ డిజిటల్ కేటాయింపు వ్యవస్థ (లాటరీ) ద్వారా బహిరంగంగా నిర్వహించబడుతుంది. ప్రొవిజనల్ సర్టిఫికేట్స్ జారీ అనేది లబ్ధిదార్లుడైన భూ యజమాని పేరుపై రిజిస్టర్ చేయబడుతుంది ఇది భూసేకరణ ప్రక్రియకు ముగింపు పలుకుతుంది. PAD. p. 93.
ఆన్యుటీ చెల్లింపులు ఎల్ పిఎస్ కు తమ భూములను ఇచ్చిన భూ యజమానులకు చెల్లించబడతాయి. ఆన్యుటీ చెల్లింపులు పది సంవత్సరాల వరకు కొనసాగుతాయి, మరియు ఎల్ పిఎస్ కు భూమిని దామాషా పద్ధతిలో కేటాయిస్తారు. వారికి సంవత్సరానికి, ఒక ఎకరాకు పొడి నేల మరియు తడి నేలలకు వరుసగా, రూ. ౩౦౦౦౦ (౪౫౦ అమెరికన్ డాలర్స్)/రూ. ౫౦౦౦౦ (౭౫౦ అమెరికన్ డాలర్స్) చెల్లించబడింది మరియు ద్రవ్యోల్బణం వైపుకు సంవత్సరానికి, ౧౦ శాతం సవరింపుతో చెల్లించబడుతుంది. ౨౪ గ్రామాలలో నివసిస్తున్న కౌలుదారులు మరియు భూమిలేని వ్యవసాయ వేతన కూలీలకు ౧౦ సంవత్సరాల వరకు నెలకు ౨౫౦౦ రూపాయల ఫించనులు అందించబడింది. PAD. p. 11.
53 యాజమాన్య ప్రతిస్పందన. p. 26.
54 యాజమాన్య ప్రతిస్పందన. p. 24.
55 ఎపిసిఆర్ డిఎ, "ఇన్స్ పెక్షన్ కొరకు అభ్యర్థనపై ఒక సంక్షిప్త ప్రత్యుత్తరం, తేది జూన్ ౧౨, ౨౦౧౭" p. 6.
56 Ibid. p. 7.
ప్యానల్ టీం సెప్టెంబర్ ౧౩, ౨౦౧౭ న భారతదేశానికి విచ్చేసినప్పుడు వారికి సమర్పణ.

----. ఈ ఒత్తిడికి ఆపాదించబడిన కారణాలలో ఒకటి, ఎల్‌పిఎస్ లో చేరడానికి, వ్యక్తులకు ఇవ్వబడిన అతి తక్కువ సమయం; లేకపోతే వారి భూమిని భూ స్వాధీనం ద్వారా పొందబడుతుందని వారికి చెప్పబడింది. ఈ సమయావధులు తరువాతి కాలంలో చాలా సార్లు పొడిగించబడ్డాయి, కానీ అప్పటికే చాలామంది ఎల్‌పిఎస్ లో ఇదివరకే చేరారు. కొంతమంది, ప్యానెల్ వారికి ఇలా చెప్పారు, ఇటీవలి కాలంలో పరిసర ప్రాంతాలలోని భూమి విలువ గణనీయంగా పెరిగాయని, కానీ అమరావతిలో పెరగలేదని; దీనితో, వారికి ఎల్ పిఎస్ లో చేరడానికి వారి ఆర్థికపరమైన ఒత్తిడి కలిగింది ఎందుకంటే భూస్వాధీనం ద్వారా వారికి తగిన పరిహారం లభించదని వారు విశ్వసించారు. ప్యానెల్ టీం, సంఘాల సభ్యులను కూడా కలిసింది, వారు, ఎల్‌పిఎస్ లో చేరడానికి అధికారులనుండి లేదా గుర్తించలేని వ్యక్తుల నుండి ఎక్కువ ఒత్తిడి కలిగించబడింది మరియు ఎవరైనా చేరకూడదని అనుకున్నవారు, చేరడం వారి కుటుంబాలకు సురక్షితమని భావించారు.

35. ప్యానెల్ వార్కు ఎల్‌పిఎస్ అమలుపరచడానికి సంబంధించిన ఇతర ఇబ్బందులను కూడా విన్నారు. వేరే ఇతర గ్రామాలలోని చాలామంది రైతులు, వారికి ఎల్‌పిఎస్ క్రింద వాగ్దానం చేయబడ్డ ప్రయోజనాలు అంటే నైపుణ్యాల శిక్షణ, పాఠశాల ఫీజు భర్తీ మరియు ఆరోగ్య ప్రయోజనాల వంటివి అందడం లేదని క్లెయిమ్ చేసారు. చాలామంది, ఏ ఆసుపత్రి కూడా తమ ఆరోగ్య బీమా కార్డులను ఒప్పుకోని కారణంగా వాటిని ఉపయోగించలేకపోయామని, మరియు వారి ఆరోగ్య సంరక్షణార్థం వారి ఖర్చులు వారే చెల్లించుకోవాల్సి వచ్చిందని చెప్పారు. కొంతమంది రైతులు, ఎల్‌పిఎస్ క్రింద వారి నెలసరి ఫించను చెల్లింపులు క్రమంతప్పకుండా ఆలస్యమయ్యాయని క్లెయిమ్ చేసారు. చాలామంది వారికి వాగ్దానం చేయబడిన వారి వ్యవసాయ ఋణాలు మాఫీ చేయబడలేదు, ఎపిసిఆర్‌డిఎ కు మరల మరల ఫిర్యాదు చేసిన తరువాత కూడా, ఇంకా వాటికి సంబంధించిన బిల్లులు అందుకుంటూనే ఉన్నారు.

36. ఇతర రైతులు, ఇలా వివరించారు, వారికి ఒక నిర్దిష్ట భూమి ప్లాట్ కేటాయించబడింది దానిని వారు చిత్రపటంపై గుర్తించగలిగారు కానీ అది తగినంతగా కొలవబడలేదు మరియు నేలపై డీమార్కేట్ చేయబడలేదు. మిగిలినవారు, ఎల్‌పిఎస్ అమలుకు ముందు స్వంతంగా కలిగిన భూములు, వారికి గల వాటితో పోల్చినప్పుడు, చిన్న ప్లాట్లుగా రిజిస్టర్ చేయబడ్డాయి అని క్లెయిమ్ చేసారు. భౌతిక సాంస్కృతిక వనరుల గురించి ఆందోళన వ్యక్తపరచిన అనేక మందిని కూడా ప్యానెల్ టీం కలిసింది, ప్రత్యేకంగా వారి శ్మశానాలు మరియు చర్చిలు మరియు దేవాలయాలు పోగొట్టుకున్నప్పుడు ఆందోళన చెందారు. దుర్బల సమూహాల నుండి వివక్షత యొక్క ఆపాదనలను విన్నారు, ఇందులో షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలకు మరియు ఇతర వెనకబడిన వర్గాలకు చెందిన వారు ఉన్నారు. కొంతమంది రైతులు, వారు ఎల్‌పిఎస్ లో చేరకపోయినా కూడా మరియు తమ భూమి స్వాధీనపరచకపోయినా కూడా, వారి పొలాలకు విద్యుత్ కోత విధించారని, దానితో వారు సాగు చేయలేకపోయారని క్లెయిమ్ చేసారు. ఒక సందర్భంలో, ఒక రైతుకు ఒక సంవత్సరానికి పైగా విద్యుత్ లేదని చెప్పారు.

37. ఎల్ పిఎస్ అనేది ఐచ్ఛికం అని యాజమాన్య ప్రతిస్పందన క్లెయిమ్ చేసిందని మరియు ప్రజలకు దాని గురించి బాగా చెప్పారని ప్యానెల్ గమనించింది. యాజమాన్యం తన ప్రతిస్పందనలో, అభ్యర్థనలో లేవనెత్తిన ఆందోళలనలను పరిష్కరించడానికి చర్యలపై, సమాజ నియామకం మరియు బలవంతం మరియు ఇతర అమలుపరచు సమస్యలను పరిష్కరించుటకు పర్యవేక్షించడంతో సహా, ఋణగ్రహీతతో ఒప్పందం చేసుకుందని వివరించింది. ఎపిసిఆర్‌డిఎ కు సూచనలివ్వడానికి ఒక పౌర సలహా కమిటీని ఏర్పరచడానికి, మరియు ప్రాజెక్ట్ అమలును తెలపడానికి మరియు బాధల ఉపశాంతికోసం, యాజమాన్యం, ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేయడానికి కట్టుబడి ఉంది. భద్రతా పత్రాలపై సంప్రదింపులను విస్తరించడానికి మరియు ఒక స్వతంత్ర ప్రజెక్ట్ స్థాయి ఇబ్బందుల పరిష్కార వ్యవస్థను ఏర్పరడానికి, ఎపిసిఆర్ డిఎ తో కలిసి పనిచేయడానికి కూడా యాజమాన్యం ప్లాన్ చేస్తుంది.

38. తనిఖీ కోసం అభ్యర్థనకు ప్రతిస్పందించడానికి ఎపిసిఆర్‌డిఎ సమర్పణను ప్యానల్ మెచ్చుకుందిమరియు వఎల్‌పిఎస్ యొక్క లాభాల యొక్క ఎపిసిఆర్‌డిఎ వివరణను మెచ్చుకుంది

---

58 యాజమాన్య ప్రతిస్పందన. pp. 23, -24.
59 యాజమాన్య ప్రతిస్పందన.. p. 19-21.
౬౦ఎపిసిఆర్ డిఎ, “ఇన్స్ పెక్షన్ కొరకు అభ్యర్థనపై ఒక సంక్షిప్త ప్రత్యుత్తరము, తేది జూన్ ౧౨, ౨౦౧౭”

ఎల్‌పిఎస్ అనేది *“స్వభావరీత్యా పూర్తిగా స్వచ్ఛందం మరియు భాగస్వామ్యం యొక్క సిద్ధాంతంపై ఏర్పరచబడింది”* స్థానిక ప్రజలతో అభివృద్ధి ఫలాలను పంచుకోవడం ద్వారా మరియు వారి భౌతిక నిర్వాసితాన్ని తగ్గించడం ద్వారా. ప్యానల్ వారు ఎపిసిఆర్‌డిఎ యొక్క నిర్ణయాన్ని గుర్తించారు, అభ్యర్థన కు తన ప్రతిస్పందన అంతటా, ఎలాంటి బెదిరింపు లేదా బలవంతం లేదని మరియు ఎల్ పిఎస్, అభివృద్ధి ప్రక్రియ అంతటా బాధిత రైతులకు, ఋణ మాఫీలు, నైపుణ్య అభివృద్ధి, రాయితీ ఆహారం, ఆరోగ్య క్యాంపులు, మరియు చాలా వాటితో మద్దతు అందిస్తోంది.[౬౨] ఎపిసిఆర్ డిఎ వారు ప్యానల్ వారికి ఇలా వివరించారు, కొన్ని కేసులలో, విద్యుత్ సరఫరా కొద్దిసేపు నిలిపివేయబడింది, ఎందుకంటే ఆ రైతు ఎల్‌పిఎస్ లో చేరలేదు కాబట్టి, అతని పొలం ప్రక్కన గల ఎల్‌పిఎస్ లో చేరిన మిగిలిన రైతులు చేరారు కాబట్టి మరియు ఆ తరువాత వారి పవర్ లైన్స్ డిస్కనెక్ట్ చేయబడ్డాయి; అయినా, ఎపిసిఆర్‌డిఎ వారు ఇవన్నీ త్వరగానే పరిష్కరించబడ్డాయని తెలిపారు.

39. ఎపిసిఆర్‌డిఎ, ఎల్‌పిఎస్ యొక్క ఒక తృతీయపక్ష స్వతంత్ర అంచనాను నిర్దేశించింది, ఇది బ్యాంక్ ద్వారా ప్రస్తుతం సమీక్షించబడుతోంది.[౬౩] ప్యానెల్ వారు ఈ అంచనాను కేవలం ఎల్‌పిఎస్ లబ్ధిదరులకు మాత్రమే అని అర్ధంచేసుకున్నారు. [౬౪] ఈ ముసాయిదా నివేదికలో, ఎల్‌పిఎస్ అనేది ఇచ్ఛికమని మరియు ఎల్‌పిఎస్ లో చేరడానికి భూ యజమానులకు రెండు ప్రధాన కారణాలున్నాయని *“ఆకర్షణీయ పరిహార భూమి,”* మరియు *“‘బ్యాండ్ వేగన్ ఎఫెక్ట్, ఇదివరకే ప్రజలు అనుసరించిన దానిని మిగిలినవారు కూడా అనుసరించుట.”* [౬౫] నివేదికలో, భూమిలేని వ్యవసాయ కూలీల జీవన ప్రమాణాలు ఎల్‌పిఎస్ అమలు పరచబడిన తరువాత అధ్వాహ్నంగా మారాయని కూడా గమనించబడింది. అంచనాలో, అధ్యయనంలో ఉన్న చాలామంది భూమిలేని వ్యవసాయ కూలీల కుటుంబాలకు, స్వయం ఉపాధి కొరకు ఋణాలు, క్యాంటీన్ ప్రయోజనాలు, విద్యా ఫీజు భర్తీ లేదా జీవన భృతి శిక్షణ అందలేదని కూడా తెలియబడింది.[౬౬] భూమిలేని కుటుంబాలలో చాలామటుకు, వారి కోరికను కూడా ఇలా వ్యక్తపరచారు“ స్థిరపరచిన ఫించన్ మొత్తం రూ. ౨౫౦౦ లను భూ యజమానుల ఆన్యుటీ లాగా కనీసం ౧౦ శాతం పెంచాలని కోరుతున్నారు.” [౬౭]

40. **జీవనభృతి పునరుద్ధరణకు సంబంధించిన ఆందోళనలు.** తమ సందర్శనలో, ప్యానెల్ వారు ప్రతిపాదిత ప్రాజెక్ట్ బాధిత ప్రజలను కలిసారు, ఇందులో భూమి హక్కులు గల రైతులు, కౌలుదారులు, భూమిలేని వ్యవసాయ కూలీలు, ప్రభుత్వం కేటాయించిన భూముల రైతులు మరియు ఇతరులు ఉన్నారు. ఈ బాధిత ప్రజలు పరిహారం సరిపోదని మరియు ఎల్‌పిఎస్ క్రింద ఇతర మద్ధతుగురించిన ఆందోళనలను వ్యక్తపరచారు, అవి వారి జీవనభృతికి సరిపోవని చెప్పారు.

41. భూమి స్వంతంగాకలిగిన చాలామంది రైతులు, వారికి వ్యవసాయం నుండి వారి జీవన ఖర్చులకు, పిల్లల విద్యకు తగినంత ఆదాయం పొందారని మరియు అది వారికి ఆర్థిక భద్రత మరియు స్థిరత్వాన్ని అందించిందని వివరించారు. వారి ప్రకారం, ఎల్‌పిఎస్ క్రింద చెల్లించిన ఆన్యుటీ మరియు ఫించను మొత్తాలు చాలా తక్కువని మరియు వారి జీవనభృతులకు చాలవని చెప్పారు. ఎల్‌పిఎస్ క్రింద హక్కు, నైపుణ్య అభివృద్ధి శిక్షణ అందించబడలేదని వారు వివరించారు. ప్యానల్ కలిసిన చాలామంది రైతులు, అనేక తరాల నుండి వ్యవసాయం చేస్తున్నారని మరియు ఇతర పనులేవీ చేయలేదని మరియు అలా చేయడానికి శిక్షణ పొందలేదని వివరించారు. కొంతమంది రైతులు, వారికి తగిన విద్య లేదని మరియు నిరక్షరాస్యులని కూడా ప్యానల్ కు చెప్పారు. చాలామంది చిన్న రైతులు, వారికి మరే ఇతర ఆదాయ అవకాశాలు లేదా ఆర్థిక వనరులు లేనందువలన వారి భూములను వ్యవసాయం చేయడంపైనే వారు ఆధారపడి ఉన్నారని ప్యానల్ కు వివరించారు.

---

౬౧ ఎపిసిఆర్ డిఎ, “ఇన్స్ పెక్షన్ కొరకు అభ్యర్థనపై ఒక సంక్షిప్త ప్రత్యుత్తరం, తేది జూన్ ౧౨, ౨౦౧౮” p. ౧౦.
౬౨ Ibid. p. ౮.
63 యాజమాన్య ప్రతిస్పందన. p. 14.
౬౪ ’అమరావతి’ ముఖ్యపట్టణంలో భూ సేకరణ పథకం యొక్క స్వతంత్ర మూల్యాకనంపై నివేదిక – అమలుపరచిన వారు ఆంధ్ర ప్రదశ్ ముఖ్య పట్టణ ప్రాంత అభివృద్ధి అధికారము. P.౧౮.
65 Ibid. p. 29.
66 Ibid. p. 36.
67 Ibid. p. 37.

42. భూమిలేని వ్యవసాయ వేతన కూలీలను కూడా ప్యానల్ టీం కలిసింది, ఇందులో మహిళల్లు కూడా ఉన్నారు, వారు వారింటికి యజమానిలుగా ఉన్నారు, వారు ఎల్‌పిఎస్ కారణంగా వారి ఉపాధి కోల్పోతారని భయపడ్డారు. ప్రాజెక్ట్ పత్రాల ప్రకారంగా, భూమిలేని కూలీల సరాసరి నెలసరి కుటుబం ఆదాయం రూ ౫౪౭౯గా ఉంది, ఇది ౧౯౩ మంది పై చేస్సిన సర్వే ఆధారంగా అంచనావేయబడింది.[౬౮] ప్యానెల్ సందర్శించినప్పుడు ఎపిసిఆర్‌డిఎ అందించిన పత్రికరణ ప్రకారంగా, ఆగస్టు ౨౦౧౭ వరకు, ౨౦౫౨౯ మంది భూమిలేని ఫించనుదారులు ప్రభావిత గ్రామాలలో నివసించారు.[౬౯] వివిధ గ్రామాలలోని ప్రజలు, వారు జంటగా రోజుకు సుమారుగా ౮౦౦ రూపాయలు సంపాదిస్తారని మరియు వారానికి కనీసం ఆరు రోజులు పనిచేస్తారని (చాలా సందర్భాలలో వారంలో అన్ని రోజులు), దీనితో వారి నెలసరి కుటుంబ ఆదాయం ౧౯౦౦౦ రూపాయలని ప్యానెల్ కు చెప్పారు. ఎల్‌పిఎస్ క్రింద, ఇప్పుడు ఒక్కొక్క కుటుంబానికి నెలకు ౨౫౦౦ రూపాయ్యల ఫించను అందుతుంది,[౭౦] ఇది వారి జీవన ఖర్చులకు సరిపోదని చెప్పారు. అమరావతి ప్రాంతంలో ఇక సాగు చేయలేరని, వ్యవసాయ పని చేయడానికి వారు చాలా దూరం ప్రయాణించాలని మరియు ఉపాధి దొరకడం లేదని ప్యానెల్ కు వివరించారు. అవి వారి మొత్తం జీవితం సాగు చేసారని మరియు ఇతర పనులు చేయడానికి వారికి తగిన శిక్షణ లేదని కూడా వారు నొక్కివక్కాణించారు.

43. చాలామంది, వారు మంచి సారవంతమైన భూమిని సాగుచేసామని, భూగర్బ జలం ఉపరితలానికి దగ్గరగా ఉందని,వారు సంవత్సరానికి మూడు సార్లు పంటలు పండిస్తున్నారని చెప్పారు. కొంతమంది, ప్రాజెక్ట్ పత్రాలలో తమ భూములు ఇలా రికార్డు చేయబడ్డాయని ఆపాదించారు *“ఎండు నేలలు”* మరియు తక్కువ సారవంతమైనవి, కానీ అవి సాగు భూములని, ఇలా చేయడంతో వారి వ్యవసాయ ఆదాయ ఉత్పాదన కంటే తక్కువ పరిహారం అందుకున్నారని చెప్పారు.

44. దుర్బల భూ యజమానులు మరియు భూమిలేని వేతన కూలీల కొరకు జీవన భృతి తోడ్పాటు చర్యలకు జోడించడాని గల పద్ధతుల గురించి ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేయడానికి యాజమాన్య ప్రతిస్పందన నిబద్ధతను ప్యానల్ గమనించింది.[౭౧] ఇన్స్పెక్షన్ కొరకు అభ్యర్థనకు ప్రతిస్పందనలో ఎపిసిఆర్‌డిఎ తన అభివృద్ధి ప్రక్రియ *“జీవనభృతి నష్టాన్ని పునరుద్ధరిస్తుందని అది శాస్త్రీయంగా లెక్కించబడిందని, తగినంతగా పరిహారం అందించబడిందని మరియు అది భూమి యొక్క స్వభావానికి తగినట్లుగా చేయబడిందని తమ సమర్పణలో వివరించారు”*[౭౨]

45. **పర్యావరణ ఆందోళనలు.** అమరావతి కొరకు ప్లాన్స్ ప్రకారం, వరదల కోసం నిర్మించిన అనేక కాలువలు, ఆప్రాంతం యొక్క హైడ్రాలజీపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయని మరియు తడినేలలపై కూడా ప్రతికూల ప్రభావం కలిగి ఉంటాయని చెప్పిన అనేకమందిని ప్యానెల్ కలిసింది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క పర్యావరణ ప్రభావాలు సరిగా అంచనావేయబడలేదు మరియు తగినంతగా ఉపశాంతి కల్పించబడలేదని చెప్పారు.

46. పర్యావరణ ఆందోళనకు సంబంధించి, ఢిల్లీలోని బ్యాంక్ బృందం, ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ప్రణాళీకరించబడిన ఆహార సంరక్షణ ఈ దశలో రూపొందించబడలేదని, ఈ ప్రాజెక్ట్ అంశానికి సంబంధించిన సంరక్షణా పత్రాలను బ్యాంక్ ఇంకా సమీక్షించలేదని వివరించింది. వరద సంరక్షణా పనులు మరియు ఇతర గ్రామ మౌలిక సదుపాయాల అప్ గ్రేడింగ్ అనేవి ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క ఒక తదుపరి దశలో ఉంటాయి మరియు రహదారుల అంశం నుండి ప్రత్యేకంగా అప్రైజ్ చేయబడతాయి. ఎపిసిఆర్‌డిఎ వారు అమరావతి ప్రాంతంలో తడి నేలలు లేవని ప్యానెల్ కు తెలిపారు.[73]

68 RAP. p. 32.
౬౯“అమరావతి భూ మిలేని పేదల ఫించనులు –ఆగస్ట్ ౨౦౧౭,” ఎపిసిఆర్ డిఎ, అర్హతా సందర్శన సమయంలో అందుకుంది.
౭౦ ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ముఖ్య పట్టణ భూ సేకరణ పథకం (సూత్రీకరణ మరియు అమలుపరచడం) నియమాలు, ౨౦౧౫ – నోటిఫికేషన్ – జారీ చేయబడింది (జూన్ ౧, ౨౦౧౫): *“(3) ముఖ్యపట్టణ ప్రాంత సామాజిక సంరక్షణానిధి నుండి భూమిలేని కుటుంబాలన్నింటికీ నెలకు రెండువేల ఐదు వందల రూపాయలు చొప్పున పది సంవత్సరాల పాటు ఫించనును ప్రభుత్వం అందిస్తుంది..”* p. 4.
71 యాజమాన్య ప్రతిస్పందన. p. 21.
72 ఎపిసిఆర్ డిఎ, “ఇన్స్పెక్షన్ కొరకు అభ్యర్థనపై ఒక సంక్షిప్త ప్రత్యుత్తరం, తేది జూన్ ౧౨, ౨౦౧౭” p. ౧౦.
73 ఎపిసిఆర్ డిఎ, “ఇన్స్పెక్షన్ కొరకు అభ్యర్థనపై ఒక సంక్షిప్త ప్రత్యుత్తరం, తేది జూన్ ౧౨, ౨౦౧౭” p. 15.

47. **సంప్రదింపులు, భాగస్వామ్యం మరియు సమాచార వెల్లడింపు.** ఉన్నత సంప్రదింపుల భాగస్వామ్య ప్రక్రియను నిర్ధారించుకోవడానికి మరియు సమాచారం వివిధ రూపాలలో ఏర్పాటుచేయడానికి వారు తగినంత ప్రయత్నం చేస్తున్నారని, బ్యాంక్ యాజమాన్యం మరియు ఎపిసిఆర్‌డిఎ నుండి తెలుసుకున్నారు. ఉదాహరణకు, ౨౪ గ్రామాలలో ఒక్కొక్కదానిలో ప్రాజెక్ట్ సమాచార కేంద్రాలను ఏర్పాటు చేయడం పరిగణించబడింది. బాధిత ప్రజల కొన్ని విభాగాలకు ప్రతిపాదిత ప్రాజెక్ట్ గురించి బాగా తెలపబడింది మరియు మరికొంతమందికి దాని కీలక అంశాల పట్ల పరిజ్ఞానమే లేకపోయింది. ప్యానెల్ వారు కలిసిన అనేకమంది రైతులు, ముఖ్యమైన ప్రాజెక్ట్ సమాచారం వారి స్థానిక భాష (తెలుగు) లో అందుబాటులో లేదని లేవనెత్తారు.

48. అమరావతి ప్రాంతంలో ముసాయిదా సంరక్షణా పత్రాలన్ను (ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్, ఆర్‌పిఎఫ్ మరియు ఆర్‌ఎపి)చర్చించడానికి, ఆగస్ట్ ౨౯ మరియు ౩౦, ౨౦౧౭ లో వివిధ గ్రామాలలో నాలుగు సంప్రదింపు సమావేశాలు నిర్వహించబడ్డాయని ప్యానెల్ వారు తెలుసుకున్నారు. ప్రాజెక్ట్ బాధిత ప్రజలు, పత్రాలను చర్చించడానికి సమావేశాలు మరీ తక్కువ సేపు ఉన్నాయని మరియు పత్రాల సంపూర్ణ అనువాదం అందుబాటులో లేదని తమ ఆందోళనలను వ్యక్తపరచారు. ఒక సమావేశంలో ఎపిసిఆర్‌డిఎ తమ లిఖిత పూర్వక ఆక్షేపణలను అంగీకరించలేదని మరియు సమావేశం కేవలం ౩౦ నిమిషాలలోనే ఎలాంటి కారణాలు లేకుండా ముగించేసారని ప్యానల్ కు తెలుపబడింది.

49. **బెదిరింపు మరియు ప్రతిఘటన.** తన సందర్శన సమయంలో, ఎల్‌పిఎస్ కు సంబంధించి బెదిరింపు మరియు హింస ఆపాదానలను ప్యానెల్ విసింది. ఆందోళనలను లేవనెత్తడానికి ప్రజలు భయపడుతున్నారని మరియు పోలీసువారి ఉన్నందుకు ఒత్తిడికి గురవుతున్నారని ప్యానెల్‌కు చెప్పబడింది. ప్యానెల్ వారు, ఎల్‌పిఎస్ కు సంబంధించి ధృవీభవన (పోలరైజేషన్) వీక్షణలను గమనించారు మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు అనుకూలంగా లేక వ్యతిరేకంగా ప్రోత్సాహాలను ప్రశ్నించే దానిపై తరచుగా దృష్టి సారించడాన్ని వెల్లడిస్తారు. ఈ విషయంలో, మరియు స్వేచ్ఛాయుత మరియు అర్థవంతమైన వాటాదారు నియామక ప్రక్రియను ప్రోత్సహించు యాజమాన్య నిబద్ధతకు అనుగుణంగా, ప్యానల్, ఇబ్బందులు మరియు ఆందోళనలను చెప్పడానికి ఒక సురక్షిత ప్రదేశాన్ని కేటాయించారు మరియు ఏదైనా సంభ్యావ బెదిరింపు లేదా ప్రతిఘటన సంఘటనలను పర్యవేక్షించాలని యాజమాన్యాన్ని కోరింది.

## ప్యానల్ సమీక్ష

50. మునుపటి విభాగంలోని పరిశీలనలు మరియు క్రింది చర్చ, బ్యాంక్ వారికి వారి నియమనిబంధలపై గల నిబద్ధతపై దృష్టిసారిస్తుంది, మరియు ఎల్‌పిఎస్ యొక్క మొత్తంమీద మెరిట్స్ పై ప్రతిబింబంకాదని ప్యానల్ నొక్కి వక్కాణిస్తుంది. క్షేత్రంలో ఎల్‌పిఎస్ కు తగినంత సహకారం అందించబడిందని ప్యానెల్ గమనించినా కూడా, ప్యానెల్ అర్హతా దశ, బ్యాంక్ వారి ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించిన ఆపాదనలను పరిశీలించింది, ఇందులో హాని సంభవించవచ్చు మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ కొరకు సంపూర్ణ మద్దతును లేదా ప్రయోజనాలను అంచనావేయలేకపోవచ్చు. అంతేకాక, ప్యానల్ కు ఎల్‌పిఎస్ యొక్క వివరాలపై అవగాహన ఉంది మరియు పున: పరిష్కార సాంప్రదాయక రూపాలపై ఎంపికలను పెంచడం ద్వారా మరియు స్థానిక ప్రజలలో అభివృద్ధి ప్రయోజనాలను పంచుకోవడానికి ప్రోత్సాహకాలను అందించడం ద్వారా మరియు భౌతిక నిర్వాసితాన్ని తగ్గించుట ద్వారా కలుగు ప్రయోజనాలను అర్థం చేసుకుంది.

51. ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క పిఎడి ప్రకారం, అసంకలిత పున:పరిష్కారం పై బ్యాంక్ విధానం (ఓపి.బిపి ౪.౧౨) అనేదాన్ని ప్రేరేపించడమైనది, ఎందుకంటే ప్రాజెక్ట్ లో భూ సేకరణ మరియు కుటుంబాల భౌతిక మరియు ఆర్థిక నిర్వాసితం ఉంటుంది.[74] ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ఆర్థిక సహాయం అందించబడు ఒక ముసాయిదా ఆర్‌పిఎఫ్ మరియు ఒక ముసాయిదా ఆర్‌ఎపిలను ప్రారంభ ౧౦ రహదారుల కొరకు సిద్ధంచేయబడింది. ఈ ముసాయిదా పత్రాలు ప్రస్తుతం బ్యాంక్ వారి అంతర్గత సమీక్ష క్రింద ఉన్నాయి.

74 PAD. p. 25.

52. పిఎడి ఇలా చెబుతోంది, ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఆర్‌పిఎఫ్ *“అనేది ఎల్‌పిఎస్ క్రింద పోగుచేయబడిన భూములకు లేదా ప్రఖ్యాత డొమైన్ క్రింద స్వాధీనం చేసుకున్న భూములకు లేదా సంప్రదింపుల సెటిల్మెంట్ విధానానికి వర్తిస్తుంది.”* ౭౫ యాజమాన్య ప్రతిస్పందన, ప్రతిపాదిత ప్రాజెక్ట్ శక్తివంతమైన మరియు ధృఢమైన సిద్ధత మరియు పత్రాల తుదిరూపుకు, నిర్ణయ సమావేశానికెల్లా, ఆర్‌పిఎఫ్ తో సహా, ప్రాజెక్ట్ క్రింద భూ స్వాధీన ప్రక్రియతో, ఎల్‌పిఎస్ తో కలిసి కొనసాగించడానికి కట్టుబడి ఉంది.[౭౬] అయినా, ముసాయిదా ఆర్‌ఎపి కేవలం ఎల్ఎఆర్ఆర్ మరియు సంప్రదింపుల సెటిల్మెంట్ ద్వారా స్వాధీనం చేసుకున్న భూములకు సంబంధించిన ప్రభావాలు మరియు ఉపశాంతి చర్యలను మాత్రమే కవర్ చేస్తుందని మరియు ఎల్‌పిఎస్ లో భాగంగా గల భూములను కాదని గమనించింది.[౭౭]

53. జూలై ౧౧, ౨౦౧౭న, బ్యాంక్ అంతర్గత ఆపరేషన్స్ పర్యావరణ మరియు సామాజిక సమీక్షా కమిటీ, ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ఉపయోగించే భూ స్వాధీన విధానాలు, బ్యాంక్ వారి అసంకల్పిత పున:పరిష్కార విధానం యొక్క సంపూర్ణ లక్ష్యాలను అందుకుంటూందా అనేదాని గురించి విస్తృతంగా చర్చించింది మరియు కాబట్టి ఓపి ౪.౧౨ తో స్థిరంగా ఉంది. ఇలా ముగించింది “టాస్క్ టీం ఇచ్చిన సమాచారం ఆధారంగా, కమిటీ వారు, ప్రాజెక్ట్ క్రింద భూ స్వాధీన విధానాలు, బ్యాంక్ వారి అసంకల్పిత పున:పరిష్కార విధానం యొక్క సంపూర్ణ లక్ష్యాలను చేరుకుంటాయని విశ్వసించింది.”౭౮

54. ప్రస్తుత ముసాయిదా అర్‌పిఎఫ్ అనేది ఎల్‌పిఎస్ ను ఇలా సూచిస్తుంది *“ఒక స్వచ్ఛంద పథకంకాబట్టి అది ఐచ్ఛికం.”* [౭౯] అమరావతి ప్రాంతం నిర్ణయించబడితే, అక్కడ నివసిస్తున్న ప్రజలందరూ (నగర గ్రామాలలోని వారు తప్ప) ఇప్పుడో అప్పుడో వారి భూములను ఎల్‌పిఎస్ లేదా సంప్రదింపు సెటిల్మెంట్ లేదా ౨౦౧౩ ఎల్ఎఆర్ఆర్ చట్టం ప్రకారంగా స్వాధీన పరచాల్సి ఉంటుందని ప్యానల్ గమనించింది. ఈ సందర్భంలో, ఎల్‌పిఎస్ అనేది మొత్తం అసంకల్పిత పరిస్థితికి ఒక ఎంపికగా ఉంది; ఇది ఒక టెక్స్ట్ లో ఒక ఎంపికను తెలుపుతుంది, ఇందులో వారి భూములను వారితోనే ఉంచుకోవడం అనేది ఉండదు కావున అది ఓపి ౪.౧౨ క్రింద అసంకల్పిత పున:పరిష్కారం క్రింద అర్హత పొందుతుంది.[౮౦] యాజమాన్య ప్రతిస్పందన ఇలా వివరిస్తుందన్ని ప్యానల్ గమనిస్తుంది, ఎల్‌పిఎస్ పరిహార రూపాలు బ్యాంక్ వారి అసంకల్పిత పున:పరిష్కార విషయంలో స్థిరంగా ఉన్నాయి.[౮౧] అందుచేత, బ్యాంక్ వారు ఎల్‌పిఎస్ స్వభావాన్ని ఎలా స్వచ్ఛందం అని అంచనావేసారో మరియు ఎల్‌పిఎస్ ఓపి/బిపి ౪.౧౨ ప్రొవిజన్స్ తో ఎలా స్థిరంగా లేదా నిబద్ధంగా ఉందో స్పష్టపరచలేదు.

55. ఎల్‌పిఎస్ అమలుచేయడంలో గల అపాయాలను పిఎడి తెలుపుతుంది, ఇందులో సమయానుసారంగా చేయు ఆన్యుటీ చెల్లింపులు, ఇతర ప్రయోజనాల అమలు, మరియు జీవనభృతుల పునరుద్ధరణ ఉంటాయి.

---

75 PAD. p. 75,76.
76 యాజమాన్య ప్రతిస్పందన. p. 20.
77 RAP. p. ౪.
ఆర్ ఎ పిర్ ప్రకారం, *“ఎల్ పిఎస్ లబ్దిదారులకు ఆర్ పిఎఫ్ క్రింద ఎలాంటి అదనపు హక్కులు లేవు కాబట్టి, ప్రాజెక్ట్ కు అవసరమైన భూముల లేదా భూయజమానులను ఈ ఎల్ పిఎస్ లబ్దిదారులకు సంబంధించి చేర్చడం అవసరంలేదు. ప్రతిపాదిత ౧౦ రహదారుల కొరకు ఆర్ ఎపి క్రింద, ఎల్ పిఎస్ లబ్దిదారుల విషయంలో ఎలాంటి గృహ సంబంధిత సర్వేలు లేదా సంప్రదింపులు చేయనవసరంలేదు,”* RAP. p. 8.
౭౮ >ఓఇఎస్ ఆర్ సి సమావేశ మినిట్స్, జూలై ౧౧, ౨౦౧౭. p. 2.</12350>
79 RPF. p. 12.
౮౦ ఓపి ౪.౧౨ యొక్క ఫుట్ నోట్ ప్రకారం, *“ఈ విధాన ఉద్దేశం కొరకు, ’అసంకల్పితం’ అంటే, నిర్వాసిత వ్యక్తి యొక్క అవగాహనపూర్వక సమ్మతి లేకుండా లేదా ఎంపిక అధికారం లేకుండా చర్యలను తీసుకోవచ్చు.”* బ్యాంక్ వారి అసంకల్పిత పున:పరిష్కార సోర్స్ బుక్ (పే. ౨౧-౨౩) ఇలా వివరిస్తుంది, *“’అవగాహనపూర్వక సమ్మతి అంటే, ఇందులో ఉన్న వారికి ప్రాజెక్ట్ మరియు దాని పర్యవసానాలు మరియు పరిణామాల గురించి పూర్తిగా తెలిసి ఉంటుంది మరియు ప్రాజెక్ట్ లో స్వేచ్ఛగా పాల్గొనవచ్చు [...] ఎంపిక అధికారం అంటే ఇందులో ఉన్నవారు, రాష్ట్రం ద్వారా అధికారకంగా లేదా అనధికారికంగా ఎలాంటి ప్రతికూల పరిణామాలు విధించబడకుండా భూ స్వాధీనాన్ని ఒప్పుకోవచ్చు లేదా ఒప్పుకోకపోవచ్చు నిర్వచనం ప్రకారం, ఎంపిక అధికారం – మరియు అలా స్వచ్ఛంద పున:పరిష్కారం - ఒకవేళ ప్రాజెక్ట్ ప్రాంతం నిర్ణయించబడకపోతే వీలుకాదు.”* సోర్స్ పుస్తకం ఇలా చెబుతుంది, స్వచ్ఛంద పున:పరిష్కారమనేది *“ఎలాంటి భౌతిక నిర్వాసితం గానీ లేదా ఆదాయాలపై ఎలాంటి గణనీయమైన ప్రతికూల ప్రభావం గానీ ఉండవు.”* ఈ ప్రమాణాలను అందుకునే కేసులలో మాత్రమే ఓపి ౪.౧౨ వర్తించదు.
81 యాజమాన్య ప్రతిస్పందన. p. 9.

ప్రత్యేకంగా భూమిలేని మరియు వ్యవసాయ కూలీలకు.[82] పైన తెలిపిన విధంగా, ప్యానల్, ఎల్‌పిఎస్ సంబంధిత అపాయాలను ప్రతిబింబించే అమలుపరచుటలో అనేక సమస్యలను గమనించింది. అయినా, ప్యానల్, ఇటీవలి పిఎడి లేదా ముసాయిదా ఆర్‌ఎపి లు ఎల్‌పిఎస్ యొక్క ఈ అపాయాలను ఉపశమించు అంశాలపై విస్తృతంగా చెప్పబడలేదని అర్థం చేసుకుంది.[౮౩] బ్యాంక్ ఆర్థిక సహాయం అందించు రహదారులకు ఎల్‌పిఎస్ క్రింద సేకరించబడిన ౯౩ శాతం భూమి కావల్సి ఉండగా కూడా.[౮౪] ముసాయిదా ఆర్‌పిఎఫ్ ఇలా చెబుతుంది, ఎపిసిఆర్‌డిఎ యొక్క *"ఫ్రేంవర్క్ అనేది, అమలుపరచునప్పుడు పర్యవేక్షణ కొరకు మరియు ఎలాంటి ప్రత్యేక వేరుచేయు / ప్రొవిజన్స్, ౧౦ రహదారుల కొరకు ఉపయోగిస్తున్న ఎల్‌పిఎస్ భూముల యొక్క ఎపిసిఆర్‌డిఎ వాటా క్రింద చేయబడలేదు."* [౮౫] ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద సంభావ్య ప్రతికూల ప్రభావాలు ఎలా ఉపశమింపజేయవచ్చో మరియు వాటిని పర్యవేక్షించుటలో బ్యాంక్ పాత్ర గురించి ప్యానల్ కు స్పష్టత లేదు.

## F.సిఫారసు

56. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించిన బాధిత ప్రజల కొన్ని విభాగాలకు గంభీరమైన హాని ఆపాదనలను మరియు సంభావ్య హాని మరియు విధానాన్ని అనుసరించకపోవడం యొక్క ముఖ్యమైన సమస్యలను అభ్యర్థన లేవనెత్తితే వాటిని ప్యానెల్ పరిగణిస్తుంది. అభ్యర్థనదారులు మరియు అభ్యర్థన, ఇన్స్పెక్షన్ ప్యానల్ మరియు ౧౯౯౯ క్లారిఫికేషన్ ఏర్పరుస్తున్న తీర్మానంలో ఏర్పరచబడిన సాంకేతిక అర్హత ప్రమాణాలను చేరుకుంటారు.

57. అభ్యర్థన మరియు యాజమాన్య ప్రతిస్పందన మధ్య విభేదపూర్వక తీర్మానాలు మరియు విభిన్న అభిప్రాయాలు ఉన్నాయని ప్యానల్ గమనించింది. అభ్యర్థనదారులనుండి క్లెయిమ్ చేయబడుచున్న హాని, ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద అమరావతి క్రొఅకు బ్యాంక్ సహాయం అందించిన రహదారుల నిర్మాణానికి మరియు ఇతర కార్యాచరణలకు అనుసంధానించబడింది. అభ్యర్థనదారులు లేవనెత్తిన సమస్యలు తీవ్రమైనవని మరియు అవి పరిశోధన ద్వారానే పూర్తిగా నిర్ధారించబడతాయని ప్యానెల్ గమనించింది.

58. ప్యానల్, అందుకే ఈ హాని యొక్క ఆపాదిత సమస్యలపై మరియు బ్యాంక్ విధానలకు కట్టుబడని సంభావ్యతను, ప్రత్యేకంగా అసంకల్పిత పున:పరిష్కారానికి సంబంధించిన సమసయల్లోని ఒక పరిశోధన జరపబడాలని సిఫారసు చేసింది (ఓపి/బిపి ౧.౪౨). పరిశోధన అనేది బ్యాంక్ వారి ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క పున:పరిష్కార అంశాలపై మరియు పర్యావరణ ఆందోళనలు మరియు సంప్రదింపులు, భాగస్వామ్యం కు సంబంధించిన అంశాలపై మరియు బ్యాంక్ వారి ఆర్థిక సహాయం మరియు బ్యాంక్ వారి విధానాలు మరియు ప్రక్రియలకు సంబంధించిన సమాచారం వెల్లడింపుపై ప్రధానంగా దృష్టి సారిస్తుంది.

4. అభ్యర్ధనలో రెండు అనుబంధాలు ఉన్నాయి, ఇందులో నలుగురు అభ్యర్ధనదారుల సంతకాలు, వారి ప్రకటనలు మరియు అదనపు ఉల్లేఖనాలు, వీడియోలకు మరియు ఒక వ్యాసానికి లింకులతోసహా పొందుపరచబడ్డాయి. అభ్యర్ధనదారులు వారి గుర్తింపును గోప్యంగా ఉంచాలని కోరారు. అదనంగా, అమరావతి నగరం యొక్క ప్లాన్ నిర్మాణానికి సంబంధించిన నివేదికలు, మాధ్యమ వ్యాసాలు మరియు కోర్టు పత్రాలన్నీ కలిసి ౨౩ అనుబంధాలు ఉన్నాయి:

- అనుబంధం ౧ ముసాయిదా దృష్టి కోణ ప్రణాళిక – ౨౦౫౦ ఎపిసిఆర్ డిఎ – బహిరంగ నోటీసు;
- అనుబంధం ౨ ఎపిసిఆర్ డిఎ బహిరంగ నోటీసు ౧౨.౨౬.౨౦౧౫;
- అనుబంధం ౨ ముఖ్యపట్టణ చిత్రాలు;
- అనుబంధం ౪ అమరావతి ముఖ్య పట్టణం

---

౧ అక్టోబర్ ౮, ౨౦౧౬న, ప్యానల్ వారు ప్రతిపాదిత ప్రాజెక్ట్ పై ఇన్స్పెక్షన్ కు మొదటి అభ్యర్ధనను అందుకున్నారు.</23562> నాన్-రిజిస్ట్రేషన్ నోటీసును డిసెంబర్ ౧౯, ౨౦౧౬న జారీ చేయబడింది, ఇది ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఇంకా సిద్ధత తొలిదశలలోనే ఉందని మరియు అవి ఆపాదించబడిన హానికి సంబంధించిన వాటికి బ్యాంక్ ద్వారా ఎలాంటి చర్య లేదా మినహాయింపు జరగలేదనేదానిపై ఆధారపడి జారీచేయబడింది.

- అనుబంధం ౫ ఆక్షేపణల ముసాయిదా దృష్టికోణ ప్రణాళిక – ౨౦౫౦ ఎపిసిఆర్ డిఎ కోసం;
- అనుబంధం ౬ మాస్టర్ ప్లాన్ పై ఆక్షేపణలు;
- అనుబంధం ౭ భారతదేశంలో ని ప్రజా ప్రాజెక్టులు రాజకీయనాయకుల చపలత్వంపై ఎలా ఆధారపడి ఉన్నాయో అమరావతి వెల్లడిస్తుంది;
- అనుబంధం ౮ ఆక్షేపణలు మరియు సూచనలు సంక్షిప్త పత్రం ౦౨ సెప్టెంబరు ౧౬;
- అనుబంధం ౯ అమరావతి – లావాదేవీల మరియు బెదిరింపుల యొక్క ఒక ప్రకృతి దృశ్యం;
- అనుబంధం ౧౦ స్థితి కాగిత అమరావతి ముఖపట్టణ అభివృద్ధి మరియు సమస్యలు ౨౯ జనవరి ౧౭;
- అనుబంధం ౧౧ ఎన్ జిటి మరియు కోర్టులలో కొనసాగుతున్న కేసులు;
- అనుబంధం ౧౨ ఢిల్లీలోని బ్యాంక్ యాజమాన్యంతో ఎఎస్‌సిఐ యొక్క స్వతంత్ర అంచనా పై ఇమెయిల్;
- అనుబంధం ౧౩ అక్టోబర్ ౨౦౧౬ ప్రపంచ బ్యాంక్ తో సమావేశం;
- అనుబంధం ౧౪ ఢిల్లీలోని బ్యాంక్ యాజమాన్యం నుండి ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ సంప్రదింపు ప్రక్రియపై ఇమెయిల్ ప్రతిస్పందన;
- అనుబంధం ౧౫ ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ పై ప్రాజెక్ట్ ఐడి పి౧౫౯౮౦౮ ౧౫ జనవరి ౧౭పై ఆక్షేపణలు;
- అనుబంధం ౧౬ ప్రపంచబ్యాంకు ఇబ్బందుల పరిష్కార సర్వీస్ తో సంభాషణ;
- అనుబంధం ౧౭ ఇసి నుండి ఇఐఎ నివేదిక అమరావతి;
- అనుబంధం ౧౮ జాతీయ హరిత ట్రిబ్యునల్ ఆర్డర్;
- అనుబంధం ౧౯ జిఓ నం ౭౫ జారీచేయబడింది ౦౪.౦౧.౨౦౧౫;
- అనుబంధం ౨౦ ఎంఎస్‌జిఓ నం ౧ –ఎల్‌పిఎస్ నియమాలు వాస్తవాలు;
- అనుబంధం ౨౧ వాస్తవాల పుస్తకం;
- అనుబంధం ౨౨ భూమి రిజిస్ట్రేషన్ పత్రాలు; మరియు
- అనుబంధం ౨౩ ప్రాజెక్ట్ ఐడి పి౧౫౯౮౦౮ ౨౬ మే ౧౭ లో ఇన్స్పెక్షన్ ప్యానల్ జోక్యం కొరకు సిఆర్ఎఫ్ఎఫ్ అభ్యర్థన

5. అభ్యర్థనదార్రుల క్లెయిములు, యాజమాన్యం ద్వారా వివరమైన ప్రతిస్పందనలతో సహా. అనుబంధం ౧ లో అందించబడ్డాయి.

## III. ప్రాజెక్ట్

6. ***విషయం.*** బ్యాంక్ ప్రస్తుతం, భారత ప్రభుత్వ మరియు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ (ఎపి) మే ౨౦౧౬ లో చేసిన అభ్యర్థన మేరకు ప్రతిపాదిత ప్రాజెక్ట్ ను సిద్ధం చేస్తూంది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఐబిఆర్ డి ద్వారా ౩౦౦ మిలియన్ల అమెరికన్ డాలర్ల సహాయం అందించబడుతోంది, ఇంకా ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంక్ (ఎఐఐబి) నుండి ౨౦౦ మిలియన్ అమెరికన్ డాలర్ల ఉప సహాయం అందించబడుతోంది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఎంచుకోబడిన మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరియు ఎపి ప్రభుత్వంవారి కొనసాగుతున్న కొత్త ముఖ్యపట్టణం అమరావతి నగరంతో అనుసంధానించడానికి సాంకేతికతకు మద్దతు ఇవ్వడంపై దృష్టి సారించింది.

7. ౨౦౧౪లో ఎపి రాష్ట్ర విభజన తరువాత, అమరావతి నగరం ఒక కొత్త ముఖ్యపట్టణంగా అభివృద్ధి పరచబడుతోంది. అమరావతి నగరం కొరకు ప్రదేశాన్ని ౨౦౧౪ చివర్లో ఎపి ప్రభుత్వం వ్యూహాత్మకంగా ఎంచుకుంది, ఇది ఆ ప్రాంతపు చారిత్రాత్మక విశిష్ట మరియు దాని ఆర్థిక సామర్థ్యం, ప్రత్యేకంగా దాని శక్తివంతమైన రవాణా మౌలిక సదుపాయాల వ్యవస్థ, అనేక ఆర్థిక కేంద్రాలకు చేరుకోగలగడం, నైపుణ్య కార్మికులకు మంచి ప్రాప్యత మరియు పెరుగుతున్న నగర జనాభా కొరకు నీటి వనరుల ఆధారంగా నిర్ణయించింది. అమరావతి నగర అభివృద్ధి కొనసాగుతోంది మరియు కొంత నిర్మాణం ప్రారంభమైంది, ఇందులో ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ఆర్థిక సహాయంపొంద్దిన కొన్ని రహదారులు కూడా ఉన్నాయి. ప్లాన్డ్ ముఖ్యపట్టణ చిత్రపటం చిత్రం ౧ లో ఉంది.

8. ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యపట్టణ ప్రాంత అభివృద్ధి అధికారం (ఎపిసిఆర్‌డిఎ)[౨] — ఒక నూతనంగా ఏర్పరచబడిన, రాష్ట్ర ముఖ్యమంత్రి అధ్యక్షతన ఏర్పడి — అమరావతి నగర అభివృద్ధి ప్లానింగ్ మరియు పర్యవేక్షణ బాధ్యత కల్పించబడింది. ఎపిసిఆర్‌డిఎ ఏర్పరచడానికి, ఎపి ప్రభుత్వం ౨౦౧౪ లో ఎపిసిఆర్‌డిఎ చట్టాన్ని తీసుకువచ్చింది, ఇందులో నగర అభివృద్ధికి భూసేకరణ కొరకు ఎల్ పిఎస్ ను కూడా చేర్చింది. తరువాత, ఎపిసిఆర్‌డిఎ, ౨౧౭ చదరపు కిమీలతో సింగపూర్ ప్రభుత్వ మద్దతుతో అభివృద్ధి చెందిది. ఈ మాస్టర్ ప్లాన్ ఫిబ్రవరి ౨౦౧౬ లో ఆమోదించబడింది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ సిద్ధతను బ్యాంక్ మే ౨౦౧౬ లో ప్రారంభించింది. అందుచేత, నగరం కొరకు ప్రాంతపు ఎంపిక, ఎల్‌పిఎస్ మరియు మాస్టర్ ప్లాన్ అన్నీ కూడా బ్యాంక్ జోక్యానికి ముందుగానే ఉన్నాయి.

---

౨ ఎపిసిఆర్ డిఎ ప్రతిపాదిత బ్యాంక్ సహాయ ప్రాజెక్ట్ కొరకు ఒక అమలుపరచు ఏజెన్సీగా కూడా ఉంది.

**చిత్రము ౧. గ్రామాలతో కూడిన అమరావతి నగరం యొక్క చిత్రపటం నగర పరిమితిలో చేర్చబడాలి (మొత్తం భూమిలో ౫-౧౦ శాతం, ప్రతిపాదిత బ్యాంక్ మద్దతు ప్రాజెక్ట్ కోసం ఉపయోగించాలి)**




**మూలము: అమరావతి మాస్టర్ ప్లాన్ ఆధారంగా**

9. ***ప్రతిపాదిత బ్యాంక్ ఆర్థిక అహాయం అందించు ప్రాజెక్ట్ పస్తుత్మం సిద్ధం చేయబడుతూ ఉంది మరియు అది పూర్వ అప్రైజల్ దశలో ఉంది.*** ప్రాజెక్ట్ ఆవృత్తంలోని తదుపరి దశ, నిర్ణయ సమావేశం, ప్రతిపాదిత ప్రాజెక్ట్ పరిధి మరియు డిజైన్ ను యాజమాన్యం వీక్షించి, అప్రైజల్ ను అధీకృతం చేయాలా లేదా అని నిర్ణయిస్తుంది. ఈ నిర్ణయ సమావేశం ౨౦౧౭ చివరలో జరగవచ్చని ఆశించడమైనది.

10. ***ప్రాజెక్ట్ యొక్క ప్రస్తుత ప్రతిపాదిత లక్ష్యం, కొత్త మౌలిక సదుపాయాలకు, గ్రామ మౌలిక సదుపాయాలను అప్ గ్రేడ్ చేయడానికి, వరదల ఉపశాంతిని మెరుగుపరచడం ద్వారా వాతావరణ అనుకూలతను పెంపొందించడానికి, మరియు నగర పాలనీయ సామర్థ్యాన్ని నిర్మించడానికి ఆర్థిక సహాయం అందించడంగా ఉంది.*** యాజమాన్య ప్రతిస్పందన ఇలా వివరిస్తోంది, ప్రతిపాదిత ప్రాజెక్ట్, బ్యాంక్-సహకరించిన పెట్టుబడులన్ను అమరావతి నగర అభివృద్ధి కొరకు గల మాస్టర్ ప్లాన్ లో గుర్తించిన మొత్తం భూ వైశాల్యంలో ౫-౧౦ శాతం ఉండాలని ఆశించబడింది. అమరావతి నగరంలోని ఎంపిక చేయబడిన ప్రాంతాలలో ప్రస్తుత మరియు భవిష్య నివాసితులు (వీరిలో కనీసం ౪౦ శాతం మహిళలై ఉండాలి), ప్రతిపాదిత ప్రాజెక్ట్ నుండి, నగర రహదారులతో సహా, మెరుగైన నగర సేవల ద్వారా లబ్ధి పొందుతారు. అదనంగా, ప్రస్తుత సంస్థలైన, అమలుపరచు ఏజెన్సీ వంటివి మరియు కొత్త అమరావతి నగరం క్రింద ఏర్పరచబడే సంస్థలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద, ఈ సంస్థాగత అభివృద్ధి చర్యల వలన మరియు సాంకేతికత తోడ్పాటు వలన లబ్ధిపొందుతాయి.

11. ***ప్రాజెక్ట్ అంశాలు.*** ప్రస్తుతం చెప్పబడిన విధంగా, ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో మూడు అంశాలుంటాయి

- ***అంశం ౧: ప్రధాన నగర మరియు బలహీన అనుకూల మౌలిక సదుపాయాలు*** దీని లక్ష్యం ఏమిటంటే

ప్రాధాన్య రవాణా కారిడార్స్ యొక్క నిర్మాణానికి, ఎంపిక చేయబడిన ౨౪ గ్రామాల యొక్క మౌలిక సదుపాయాలను అప్ గ్రేడ్ చేయడానికి మరియు అమరావతి నగర అభివృద్ధిలో వాటిని సమగ్రపరచడానికి మద్దతు ఇస్తుంది. ఈ అంశం వీటికి ఆర్థిక సహాయం ఇవ్వాలని ప్రతిపాదిస్తుంది: (i)అమరావతి మాస్టార్ ప్లాన్ క్రింద ప్రణాళికరించబదిన రహదారుల నెట్వర్క్ లో భాగంగా అంతర్గత అనుసంధానమే కాకుండా విస్తృత ప్రాంతాలకు అనుసంధానించడానికి వీలు కల్పించుటకు అధిక ప్రాధాన్యతా పరిధీయ రహద్ధారులను సుమారుగ ౧౪౫ కిమీ మేరక్కు నిర్మించుట; మరియు (ii) అమరావతి నగరంలోని ఎంపిక చేయబడ్డిన గ్రామాలలో మౌలికసద్దుపాయాల అప్ గ్రేడింగ్ మరియు ప్రధాన మౌలిక సదుపాయాలలో వాటి సమగ్రత. గ్రామాలలోపల మౌలిక సదుపాయాల పెట్టుబడులు నీటి సరఫరా, మురుగుప్పారుదల, గ్రామీణ రహదారులు, టెలికమ్యూనికేషన్స్, పవర్ వంటి వాటి అప్ గ్రేడింగ్ పైనే దృష్టి సారిస్తాయి. ఈ రోజుకు, సుమారుగా ౧౦ ప్రాధాన్య రహదారులకు ప్రతిపాదిత పెట్టుబడులలో సుమారుగా 3౦ శాతం పెట్టుబడులు కావాల్సి వస్తాయి, ఇవి సంభ్యావ్య బ్యాంకు మద్ధతు కొరకు గుర్తించబడినవి. ఈ రహదారులకు సుమారుగా ౧౧౪౦ ఎకరాలు (నగరానికి కావాల్సిన మ్మొత్తం భూమిలో ౫ శాతంకంటే తక్కువ) కావాల్సి ఉంటుంది. రహదారులకు కావాల్సిన భూమిలో ౯౪ శాతం భూమి, ఎల్ పిఎస్ నుండి వస్తుంది, మిగిలిన ౬ శాతం భూమి, సంప్రదింపుల సెటిల్మెంట్ లేదా ప్రఖ్యాత డొమెయిన్ ఉపయోగిస్తూ సేకరించబడుత్తుంది. ఆశించిన ఋణ ఒప్పంద తేదీకి ముందు ఒక సంవత్సరంలో జరిగిన ఖర్చులను రెట్రోయాక్టివ్ ఫైనాన్సింగ్ గా పరిగణించబడుతుంది, ఇది పర్యావరణ మరియు సామాజిక సంరక్షణలకు లోబడి ఉంటుంది.

- ***అంశం ౨: హరిత వాతావర్ణణ అనుకూల వరదల ఉపశాంతి.*** ప్రతిపాదిత అంశం యొక్క లక్ష్యం, అమరావతి నగరంలో పాలనీయ మరియు సుహృద్భావ మౌలిక సదుపాయాలను, దాని సహజ పరిసరాలు, నదులు మరియు హరితదనం సమగ్రపరుస్తూ నిర్మించ్చడం. ఈ అంశం వీటికి ఆర్ధిక సహాయం అందిస్తుంది: (i) వరదల నుండి ఉపశాంతి పనులలో కొండవీటి వాగు నది మరియు దాని ప్రవాహాలయిన ఎర్రవాగు, కూటెల్ల వాగు, అయ్యన్న వాగు మరియు పాలవాగు యొక్క ౨౬.౫ కిమీ ప్రవాహ సామర్థ్యాన్ని మెరుగ్గుపరచడ్డం; మరియు (ii) కృష్ణానది పరీవాహక ప్రాంతాన్ని శక్తివంతం చేయడం మరియు నదీ తీరంలో ఒక వృక్షాల హరిత కవచం అభివృద్ధి పరచడం.

- ***అంశం 3: సంస్థాగత అభివృద్ధి.*** ప్రతిపాదిత అంశం యొక్క లక్ష్యం, అమరావతినగరం యొక్క సంస్థాగత అభివృద్ధికి సలహాతోడ్పాటును అందివ్వడం, మరియు సమర్ధవంతమైన నగర పాలన మరియు సర్వీస్ కొరకు సామర్థ్యాన్ని నిర్మించడం. ఈ అంశం ఈ క్రింద్ది స్తంభాలను అనుసరిస్తూ ఆర్థిక సహాయం అందిస్తుంది: (i) సంస్థాగత అభివృద్ధి, ఇందులో పాలనీయ ఫ్రేంవర్క్ అనేది వినియోగ కంపెనీలకు, అమరావతి స్థానిక ప్రభుత్వం, మరియు ఒక మెట్రోపాలిటన్ పాలనీయ ఏర్పాటుకు అందించబడుతుంది; (ii) ప్రోగ్రాం మరియు ప్రాజెక్ట్ నిర్వహణ సహకారం, ప్లాన్, అభివృద్ధి, అమలు మరియు పాఅలనీయ నగర మౌలిక సదుపాయాల నిర్వహణ; మరియు (iii) పౌరుల నియామకం మరియు లాభాలు పంచుకోవడం, ఇందులో ఇ-ప్రభుత్వ వేదిక ఉంటుంది; మరియు భూ యజమానులకు, వారి కుంటుంబాలకు మరియు ఇతర వాటాదారులకు, కొత్త నగరం ద్వారా కోల్పోయిన ఆర్థిక అవకాశాలకు బదులుగా లాభం పొందుటకు ఒక నైపుణ్య నిర్మాణ ప్రోగ్రాం. అంశం క్రింద సాంకేతిక సహాయం భరించదగ్గ హౌసింగ్ కు మద్ధతు ఇస్తుంది.

12. పర్యావరణ మరియు సామాజిక సంరక్షణలు. ప్రతిపాదిత ప్రాజక్ట్ లో నగర మౌలిక సదుపాయాల హరిత భూమి అభివృద్ధి ఉంటుందని మరియు ప్రతిపాదిత పెట్టుబడులలో తగినంత భూ స్వాధీనం మరియు భౌతిక నిర్వాసితం ఉంటుందని, ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఓపి ౪.౦౧ ప్రకారం (పర్యావరణ అంచనా) ఎ విభాగంగా వర్గీకరించబడుతుందని ఇవ్వబడింది. ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు అవసరమైన సంరక్షణా పత్రాలలో ఇవి ఉంటాయి: (i) ఒక వ్యూహాత్మక పర్యావరణ మరియు సామాజిక అంచనా – పర్యావరణ మరియు సామాజిక నిర్వహణా ఫ్రేంవర్క్ (ఎస్ఇఎస్ఎ- ఇఎస్ఎంఎఫ్);



(ii) ఒక పున:పరిష్కార విధాన ఫ్రేంవర్క్ (ఆర్పిఎఫ్); (iii) సైట్ నిర్దిష్ట పర్యావరణ మరియు సామాజిక నిర్వహణా ప్లాన్స్ (ఇఎస్ ఎంపిలు); మరియు (iv) సైటు నిర్దిష్ట పున:పరిష్కార యాక్షన్ ప్లాన్స్ (ఆర్ఎపిలు).

13. బ్యాంక్ వారి విచక్షణ ప్రకారం, ఒక ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ముసాయిదా ఆర్పిఎఫ్ లు ఎపిసిఆర్డిఎ ద్వారా తయారు చేయబడ్డాయి. ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఇంకా పూర్తిగా నిర్వచించబడలేదు కాబట్టి, ఫ్రేం వర్క్ పద్ధతి, ప్లానింగ్ యొక్క తొలిదశను ప్రతిబింబిస్తుంది. బ్యాంక్స్ వారు రెండు పత్రాలను సమీక్షించి తమ వ్యాఖ్యలను పొందుపరచారు. ప్రతిపాదిత ప్రాజెక్ట్ తో కొనసాగాలా వద్దా అని నిర్ణయించడానికి, రెండు పత్రాలు కూడా బ్యాంక్ వారి సంతృప్తి మేరకు ఫైనలైజ్ చేయబడి ఉండాలి.

- ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ అనేది ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు వర్తించగల పర్యావరణ

మరియు సామాజిక విధానాలు మరియు ప్రక్రియలను రూపొందిస్తుంది. సైటు నిర్దిష్ట ఇఎస్ ఎంపిలు అభివృద్ధి చేసేటప్పుకిటి మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క పర్యావరణ మరియుసామాజిక ప్రభావాలకు ఉపశాంతి చర్యలు చేపట్టినపుడు ప్రక్రియలు పాటించబడాలని కూడా వివరిస్తుంది.

- ముసాయిదా ఆర్‌పిఎఫ్ అనేది, భూ స్వాధీనానికి ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం యొక్క నిబద్ధతను భూసేకరణ, సంప్రదింపు సెటిల్మెంట్లు మరియు బ్యాంక్ విధానంతో ప్రముఖ డొమైన్ గుండా విశ్లేషిస్తుంది మరియు లోపాలను గుర్తిస్తుంది మరియు వాటిని పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటుంది. ఈ చర్యలు సైటు నిర్దిష్ట ఆర్‌పిల ద్వారా అమలు పరచబడతాయి. ఇది పెట్టుబడులు గుర్తించినంతనే, సైటు నిర్దిష్ట అర్‌ఎపిల సిద్ధత కొరకు అనుసరించాల్సిన సిద్ధాంతాలు, లక్ష్యాలు మరియు ప్రక్రియలను పాటించాలని కూడా తెలుపుతుంది.

14. ప్రాజెక్ట్ ద్వారా సహకరించబడు మౌలిక సదుపాయాల కొరకు గల సంభావ్య ప్రాంతాలు, గుర్తించబడ్డాయి, సైటు నిర్దిష్ట ఇఎస్ ఎంపిలు మరియు ఆర్‌ఎపిలు తయారుచేయబడుచున్నాయి మరియు ఈ సంవత్సరంలో అప్రైజల్ కు ముందు సంప్రదించబడతాయి మరియు తుదిరూపు దిద్దుకుంటాయి. సంప్రదింపుల సమయంలో అందుకోబడిన వాటాదారుల అభిప్రాయం తుది ప్రత్రాలలో సమగ్రపరచబడతాయి.

15. ఒకవేళ ప్రతిపాదిత ప్రాజెక్ట్ తో ముందుకు సాగాలని బ్యాంక్ నిర్ణయిస్తే, బ్యాంక్ తోడ్పాటు పెట్టుబడులు, సైటు నిర్దిష్ట ఆర్‌ఎపిలు, సైటు నిర్దిష్ట పర్యావరణ ప్రభావ అంచనాలు (ఇఐఎలు)కు కట్టుబడి ఉండాలి మరియు ఒక పనిచేస్తున్న ఇబ్బందుల పరిష్కార వ్యవస్థ (జిఆర్ ఎం) కలిగి ఉండాలి.

16. ఎపి ప్రభుత్వం మూడు దశల జిఆర్ ఎం ఏర్పాటుచేసింది. ఫిర్యాదుదారులు గ్రామ భూ స్వాధీన అధికారాన్ని, జిల్లా జాయింట్ కలెక్ట అధికారులను, వీరు ప్రాజెక్ట్ కార్యనిర్వాహకులు కూడా, మరియు రాష్ట్ర పున:పరిష్కారాన్ని మరియు పునరావాస (ఆర్ఆర్) కమిషనర్ ను కలుసుకోవచ్చు. ఒక ప్రత్యేక్ష ప్రాజెక్ట్ స్థాయి జిఆర్ఎం ను ప్రతిపాదిత బ్యాంక్ ప్రాజెక్ట్ కొరకు ఏర్పాటుచేయబడుతుంది మరియు ఇందులో ప్రతిపాదిత ప్రాజెక్ట్‌కు సంబంధంలేని స్వతంత్రా సభ్యులు ఉంటారు..

## నేపథ్యం: అమరావతి నగరానికి మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు భూ స్వాధీన పద్ధతి

17. భారతదేశపు భూ స్వాధీనం, పునరావాసం మరియు పున:పరిష్కార చట్టం, ౨౦౧౩ (ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩), ప్రపంచంలోని అత్యంత పురోగమన భూ స్వాధీన చట్టాలలో ఒకటిగా గుర్తించబడింది. భూస్వాధీనం ద్వారా బాధితులైన వారికి ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద, అధిక పరిహారం మరియు మెరుగైన పున:పరిష్కారం మరియు పునరావాస ప్రయోజనాలను అందించడానికి ప్రత్యామ్నాయ రాష్ట్ర నిర్దిష్ట చట్టాలు మరియు విధానాలను సూత్రీకరించడానికి ఇది రాష్ట్రప్రభుత్వాలకు వీలుకల్పిస్తుంది. భూస్వాధీన బాధితులు వారి పరిహారాన్ని ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ నుండి లేదా రాష్ట్ర నిర్దిష్ట చట్టాలు మరియు విధానాల నుండి పొందగల ఎంపిక ఉంటుంది.

ఎల్ ఎ ఆర్ ఆర్ చట్టం ౨౦౧౩ నుండి లేదా రాష్ట్ర నిర్దిష్ట చట్టాలు మరియు విధానాల నుండి పరిహారం.

18. భారత ప్రభుత్వ అభ్యర్థనమేరకు, మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క బాహ్య అంశంమేరకు, బ్యాంక్ వారు ఎల్ ఎఆర్ ఆర్ చట్టం ౨౦౧౩ ను సమీక్షించారు మరియు అది అసంకల్పిత పున:పరిష్కారం కొరకు తన విధానంలో చాలావరకు స్థిరంగా ఉందని తెలుసుకున్నారు. ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ మరియు బ్యాంక్ విధానం మధ్య ఖాళీని ఇలా గుర్తించారు: (౧) తరుగుదల సొమ్ముతో నిర్మాణాల వేల్యుయేషన్; (౨) బాధిత భూముల పై ఆధారపడిన బాధిత ప్రజల కొన్ని విభాగాల యొక్క అర్హత కొరకు కట్-ఆఫ్ తేదీ ఆవశ్యకతలు; మరియు (౩) ప్రజా భూములను ఉపయోగిస్తూ బాధితులైన వారికి సహాయం (ఉదాహరణకు, గూడుచెదిరినవారు). ముసాయిదా ఆర్‌పిఎఫ్ ఈ ఖాళీలను పరిష్కరిస్తుంది. ఉదాహరణకు, ముసాయిదా ఆర్‌పిఎఫ్ అనేది, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కొరకు ఉపయోగించాలనుకున్న భూముల యొక్క యజమానులకు ప్రత్యేక సహాయకం ద్వారా సాపేక్ష మొత్తాలను చెల్లించు ఒక వ్యవస్థను అందిస్తుంది.

19. మాస్టర్ ప్లాన్ ప్రకారంగా అమరావతి నగరాన్ని అభివృద్ధిపరచుటకు, ఎపి ప్రభుత్వానికి ౨౧౭ చ.కిమీ భూమిని సేకరించి, స్వాధీనపరచుకోవాల్సి ఉంది. మాస్టర్ ప్లాన్ ప్రకారంగా అమరావతి నగరాన్ని అభివృద్ధిపరచుటకు, ఎపి ప్రభుత్వానికి ౨౧౭ చ.కిమీ భూమిని సేకరించి, స్వాధీనపరచుకోవాల్సి ఉంది. భూస్వాధీనం యొక్క ఉపశాంతి మరియు పరిహారం కొరకు భూ యజమానులు వీటిమధ్య ఎంపిక చేసుకోవచ్చు: (i) ఎల్ పిఎస్ లో పాల్గొనడం; (ii) సంప్రదింపుల పరిష్కారాలు: లేదా (iii) ప్రఖ్యాత డొమైన్ ద్వారా భూ స్వాధీనం.

(i) భూ సేకరణ, ఒక సృజనాత్మక పథకం, ఇందులో భూయజమానులు తమ భూమిని స్వచ్ఛందంగా ఇచ్చి, బదులుగా నగర, సర్వీస్డ్ ప్లాట్ ను (తిరిగి ఇవ్వదగిన ప్లాట్) పొందగలరు, ఇది వారి భూమికంటే ఎంతో ఎక్కువ విలువ కలిగి ఉంటుంది, దీనితోపాటుగా జీవనభృతి మద్దతు చర్యలు, అంటే ఆన్యుటీ, నైపుణ్య అప్ గ్రేడింగ్ మరియు స్వయం ఉపాధి వ్యాపారాలకు మద్దతు లభిస్తాయి;

(ii) *సంప్రదింపు పరిష్కారాలు,* ఇందులో ప్రభుత్వం మరియు భూయజమానులు ఎల్ఎఆర్ ఆర్ చట్టం ౨౦౧౩ తో పోల్చదగిన ఒక పరిహార ప్యాకేజిని అంగీకరిస్తారు, [3] ఇవి గ్రామ పరిధిలోని భూములు మరియు ఆస్తులుగా ఉంటాయి; మరియు, ఈ మొదటి రెండు పద్ధతులలో ఏదీ సఫలం కాకపోతే,

(iii) ప్రఖ్యాత డొమైన్, ఇందులో స్వాధీన భూముల కొరకు పరిహారం (పునస్థాపన విలువ మరియు జీవనభృతి మద్దతు)లు ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద అందించబడతాయి.

20. ప్రతిపాదిత ప్రాజెక్ట్ తో ముందుకెళ్లాలని బ్యాంక్ నిర్ణయిస్తే, ప్రస్తుతం బ్యాంక్ పెట్టుబడుల కొరకు గుర్తించబడిన ఎంపికల వలన ౨౪ గ్రామాలలోని సుమారు ౩౦౦౦ భూయజమానులు ప్రభావితులవుతారు. మొత్తంమీద, ఈ గ్రామాలలో ౨౨ గ్రామాలనుండి ౩౦౦౦౦ కంటే ఎక్కువమంది భూ యజమానులు ఎల్పిఎస్ లో చేరడానికి ఎంచుకున్నారు. సుమారు ౪౦౦౦ భూయజమానులు, చాలవరకు ఈ ౨౪ గ్రామాలలోని రెండింటిలో నివసించువారు, అలా చేయడాన్ని ఎంచుకోలేదు.

21. ***అమరావతి నగరం కొరకు ఎల్‌పిఎస్.*** భూ సేకరణ ఎపి ప్రభుత్వం ద్వారా ఒక సృజనాత్మక వినియోగం కొరకు, ముందస్తు పద్ధతిలో నగరీకరణ మూలకంగా ఎదురయ్యే కొన్ని ప్రతికూల బాహ్య కారకాలను పరిష్కరించుటకు ఏర్పాటు చేయబడింది.

---

[3] పిపిడి ప్రకారంగా, "చర్చల సెటిల్మెంట్ ప్రక్రియ క్రింద, ఎపిసిఆర్ డిఎ మరియు భూమి యజమానులు, ఒక ప్యాకేజి గురించి సంప్రదింపులు జరుపుతారు, ఇందులో అమరావతి నగర నివాసిత ప్రాంతంలపల భూమికి భూమిగా, లేదా ఆస్తులకు పరిహారం, నిర్మాణానికి ఆర్థికసహాయం మరియు మార్పిడి సహాయం, అనే అంశాల గురించి ఇరుపక్షాల మధ్య ఒక సహేతుక సాంప్రదాయక ఒప్పందం అనేది ఉంటుంది,

జనాభా పెరుగుదల, మరియు నిర్దిష్టంగా, నగర ప్రాంతాలలో భూమి విలువ త్వరితంగా పెరగడం, వలన పట్టణ పేదలను మినహాయించాల్సి వచ్చింది. నగరాల్లలో తగిన భూమి లేకపోవడంవలన పట్టణ పేదలు తరచుగా తమ గృహాలను నగర శివారలలో, మార్జినల్ ప్రాంతాలలో (ప్రమాదమున్న ప్రాంతాలతోసహా) వెతుక్కుంటారు. నగరీకరణ వలన సంభావ్య నగర ప్రాంతాల అభివృధికి సంబంధించిన అవకాశాలు వస్తాయి మరియు పౌరులందరికీ లాభాలు కలిగి, తక్కువ ఆదాయ సమాజాల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయి. ప్రజలు కేవలం పరిహారం పొందడమే కాకుండా వారి భూమి యొక్క పెరిగిన విలువకు ప్రత్యక్ష లబ్దిదారులుగా కావడానికి, నగర చిత్రణలోవారి జోక్యం ఉండడానికి తగినట్లుగా ఎల్ పిఎస్ రూపొందించబడింది. బాక్సు ౧ను చూడండి

22. ఎపి ప్రభుత్వం, అమరావతి లో భూ విలువను పెంచి, భూ యజమానులకు నేరుగా మరియు తక్షణమే ముఖ్యపట్టణ అభివృద్ధిని వేగంగా జరిపి తత్ఫలితంగ భూమి విలువను పెంచుతోంది. అంతే కాక, పథకంలో అత్యంత సృజనాత్మక భాగమేమిటంటే, ఎల్ పిఎస్ క్రింద భూములను ఇచ్చు భూ యజమానులు, అక్కడే నివసించడం ద్వారా నగరం యొక్క భవిష్య అభివృద్ధిలో వాటాదారుల్లవుతారు. తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల కేటాయింపు ద్వారా, గ్రామీణ భూ యజమానులు, కొత్త నగరంలో భూమికి యజమానుల్లుగా మారి, వారి ప్లాట్ల విలువ నిరంతరంగా పెరిగే లబ్దిని పొందుతారు. తిరిగి ఇవ్వదగిన ప్లాట్లు, ఆన్యుటీల సమగ్రపరచబడిన అంచనా విలువ, [౪] మరియు ఇతర సామాజిక అభివృద్ధి లాభాలు ఎల్పీఎస్ క్రింద అందుకోబడతాయి, ఇవి పథకం క్రింద ఇవ్వబదిన వ్యవసాయ భూముల విలువను దాటి ఉంటాయి.

23. ఎల్పిఎస్ లోని భాగస్వామ్యం అనేది భూ యజమానులు ఎంచుకోగల భూ స్వాధీనం కొరకు గల మూడు ఎంపికలలో ఒకటి. ఈరోజుకు, కొత్త రాజధాని నగరానికి అవసరమైన సుమారుగా ౯౬ శాతం ప్రైవేట్ భూమి, భూసేకరణ ద్వారా పొందబడింది. ఎల్పిఎస్ లో చేరిన భూ యెజమానులందరూ వారి లిఖిత పూర్వక సమ్మతిని మరియు భూసేకరణలో పాల్గొనడానికి సంతకం చేసిన్న ఒప్పందాలను ఇచ్చారని ఎపిసిఆర్డిఎ ద్వారా యాజమాన్యానికి సూచించబడింది. ఎల్పిఎస్ లో పాల్గొనకూడదని ఎంచుకున్న భూ యజమానులు ఒక పరిష్కారం కొరకు సంప్రదించవచ్చు లేదా ఎల్ఎఆర్ ఆర్ చట్టం ౨౦౧౩ నియమాలను పాటించవచ్చు.

24. ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో ఎపి ప్రభుత్వంతో బ్యాంక్ జోక్యానికి ముందుగా ఎపిసిఆర్డిఎ ద్వారా ఎల్పిఎస్ రూపొందించబడింది. [౫] బ్యాంక్ ఈ ప్రతిపాదిత ప్రాజెక్ట్లో భాగం వహిస్తోంది కాబట్టి అది ఎల్పిఎస్ పై ఆర్పిఎఫ్ ముసాయిదా ద్వారా మరింత శ్రద్ధ చూపుతోంది, ఇది బ్యాంక్ విధాన ఆవశ్యకతల్లు మరియు ఎల్పిఎస్ మధ్య గల లోపాలను గుర్తించి వాటిని పరిష్కరించడానికి చర్యలను తీసుకుంది. పెట్టుబడులను గుర్తించిన వెంటనే, సైట్-నిర్దిష్ట ఆర్ఎపిల ద్వారా ఈ చర్యలు అమలు పరచబడతాయి. బ్యాంక్ వారు ఎపిసిఆర్డిఎ నుండి ముసాయిదా ఆర్పిఎఫ్ ను అందుకుని, వ్యాఖ్యలను అందించారు. బ్యాంక్ వారి వ్యాఖ్యలు మరియు అభ్యర్థనదారుల ద్వారా లేవనెత్తబడిన ఆందోళనలకు కూడా ఆర్పిఎఫ్ తుదిరూపు ఇస్తుంది.

25. వారి భూములను ఇవ్వడానికి బదులుగా భూ యజమానులు ఎల్పిఎస్ లో పాల్గొని ఈ క్రింది లాభాలను పొందవచ్చు: (i) అమరావతి పరిధిలోపల పట్టణ భూముల వాపసు ఇవ్వగల ప్లాట్లు;

---

౪ చెల్లింపులు భూసేకరణకు ఇవ్వబడ్డ భూమి లో దామాషా పద్ధతిలో ఉంటాయి మరియు వ్యక్తికి వ్యక్తి మారుతాయి. . ఎల్ పిఎస్ క్రింద సేకరించబడిన భూములు ఉన్న బాధిత వ్యవసాయ కూలీలు కౌలుదారులు ౧౦ సంవత్సరాల పాటు నెలసరి ఫించనులు అందుకుంటారు, నైపుణ్య శిక్షణ పొందుతారు మరియు ఉపాధి హామీ పథకం క్రింద ఉపాధిని పొందుతారు.

౫ఎల్ పిఎస్ డిజైన్ అమరావతి నగర ప్రాంతంలోని భూ యజమానుల సంప్రదింపుల పై ఆధారపడి రూపొందించబడింది, సంప్రదింపుల అవగాహనపూర్వక నిర్ణయాలు (i) తిరిగి ఇవ్వదగిన భూమి ప్లాట్ల ప్రాంతం మరియు వైశాల్యం; (ii) ఆన్యుటీ చెల్లింపులు; మరియు (iii) సామాజిక అభివృద్ధి లాభాల కోసం ప్రాప్యతా వ్యవస్థలపై ఉంటాయి.

చుట్టుకొలత (ii)ఆన్యుటీ చెల్లింపులు పది సంవత్సరాల పాటు; [౬] మరియు(iii) ఇతర ప్రయోజనాలు వ్యవసాయ ఋణాల మాఫీ, నైపుణ్య శిక్షణ, మరియు వ్యాపారాల కోసం వడ్డీరహిత ఋణాలు. ఈ పరిహార రూపాలు, క్రింద వివరంగ తెలుపబడ్డాయి, ఇవి అసంకల్పిత పునఃపరిష్కారంపై బ్యాంక్ విధాన లక్ష్యంతో స్థిరంగా ఉన్నాయి మరియు ప్రాజెక్ట్ లాభాలను పంచుకోవడానికి పాలసీయ అభివృద్ధి కార్యక్రమాల లాగా బలవంతంగా మరియు పునఃపరిష్కారాన్ని అమలు పరచ్ఛానికి వీలుకల్పిస్తాయి:

- తిరిగి ఇవ్వదగిన నగర ప్లాట్లు భూయజమానులు ఎల్‌పిఎస్ క్రింద తమ వ్యవసాయ భూములను ఇచ్చిన గ్రామంలోనే లేదా చుట్టుపట్ల గల భూములు కేటాయించబడతాయి. భూయజమానులు తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల రకాన్ని ఎంచుకోవచ్చు, వారికి ఎంచుకోవడానికి నివాస మరియు వాణిజ్య ప్లాట్లకు విస్తృత మేను ఉంది. [౭] తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల ఎంపిక మరియు కేటాయింపు ప్రక్రియ, ఈరోజుకు ఈ బహుళ దశలలోఉంది: (i) ఎపిసిఆర్‌డిఎ ద్వారా సిద్ధం చేయబడిన తిరిగి ఇవ్వదగు ప్లాట్ల ప్రాంతం చూపు ముసాయిదా ఎల్ పిఎస్ లేఅవుట్స్/చిత్రపటాలు, ఎల్‌పిఎస్ యొక్క భాగస్వాములందరితో పంచుకోబడినవి. ప్లాట్ కేటాయింపు విధాన బ్రోచర్ తెలుగులో సిద్ధం చేయబదింది మరియు తరచుగా అడుగు ప్రశ్నలు మరియు జవాబుల్ల విభాగంలో చేర్చబడింది; (ii) ముసాయిదా లేఅవుట్స్ ఎపిసిఆర్‌డిఎ వెబ్ సైట్ లో అప్లోడ్ చేయబడ్డాయి మరియు జిల్లా గెజెట్ లో నోటిఫై చేయబడ్డాయి; ముసాయిదా లేఅవుట్స్ మార్పుల కొరకు తమ ఆక్షేపణలను ఫైల్ చేయుటకు ప్రజలకు ౩౦ రోజుల సమయం ఉంటుంది; (iii) ప్రతిపాదిత లేఅవుట్స్ పై సంప్రదింపులు ప్రతి గ్రామంలోను నిర్వహించబడ్డాయి; (iv) తుది లేఅవుట్స్ లో సలహాలను ఎపిసిఆర్‌డిఎ ద్వారా వీలయినంత వరకు అమలు పరచబడ్డాయి; (v) ఎపిసిఆర్‌డిఎ ద్వారా అదనపు సంప్రదింపులు జరపబడ్డాయి; (vi) తుది ఎల్‌పిఎస్ లేఅవుట్స్ సిద్ధం చేయబడి, ప్రతి గ్రామంలో నోటిఫై చేయబడి, గ్రామ పంచాయతి కార్యాలయంలో ప్రదర్శించబది, ఎపిసిఆర్‌డిఎ వెబ్ సైట్ లో అప్లోడ్ చేయబడి, జిల్లా గెజెట్ లో నోటిఫై చేయబడ్డాయి; మరియు (vii) ఎల్‌పిఎస్ భూ యజమానులకు ప్రొవిజనల్ సర్టిఫికేట్స్ లు వారికి తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల కొరకు, ఒక బహిరంగ, డిజిట యాదృచ్ఛీకృత కేటాయింపు వ్యవస్థ ద్వారా (భూయజమానులందరి మరియు ఇతర పక్షాల సమక్షంలో, ప్రజా ప్రతినిధులు, ఎలెక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియాలతో సహా, అందరి సమక్షంలో నిర్వహించబడ్డాయి) కేటాయించబడ్డాయి. ప్రొవిజినల్ సర్టిఫికేట్స్, లబ్ధిదారులైన భూ యజమానుల పేరుపై రిజిస్టర్ చేయబడిన తరువాత భూ సేకరణ ప్రక్రియ పూర్తవుతుంది.

  వాపసు ఇవ్వదగిన ప్లాట్ల కొరకు ప్రొవిజనల్ సర్టిఫికేట్ల జారీ (౨౪ గ్రామాలనుండి ౨౨గ్రామాలలో పూర్తి చేయబడింది), అనేది ఒక ముఖ్యమైన మైలురాయిని చేరుకుంది, ఎందుకంటే, భూయజమానులు వారి వాపసు ఇవ్వదగిన ప్లాట్ల వాస్తవ ప్రదేశాన్ని తెలుసుకోగలరు మరియు వాటికి మౌలిక సదుపాయాల అభివృద్ధిని పర్యవేక్షించగలరు. ఎల్ పిఎస్ లో పాల్గొంటున్న భూయజమానులు, ఈ ప్రక్రియలో ఏ దశలోనైనా పేరాగ్రాఫ్ ౧౬ లో వివరించబడిన ఇబ్బందుల పరిష్కార వ్యవస్థకు అదనంగా, భారతీయ న్యాయవ్యవస్థకు సంపూర్ణ సమాచారం పొందుతారు. ఈరోజువరకు, ఎల్‌పిఎస్ లో పాల్గొంటున్న భూ యజమానుల నుండి ప్రొవిజినల్ సర్టిఫికేట్స్ యొక్క చట్ట బద్ధత లేదా తదుపరి రిజిస్ట్రేషన్ ప్రక్రియ గురించి బ్యాంక్ కు ఎలాంటి ఫిర్యాదులు అందలేదు. స్థానిక రైతులతో సంప్రదింపులు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ సిద్ధత సమయంలో కొనసాగుతాయి, మరియు బ్యాంక్ బృందం

---

౬ తిరిగి ఇవ్వదగిన ప్లాట్ల కేటాయింపు తేదితో సంబంధం లేకుండా పది సంవత్సరాలపాటుగా ఆన్యుటీ చెల్లింపులు లబ్యమవుతాయి మరియు వార్షికంగా చెల్లించబడతాయి. ఇప్పటివరకు రైతులు రెండు చెల్లింపులను అందుకున్నారు మరియు మూడవ చెల్లింపు పురోగతిలో ఉంది.

౭ భూయజమానులు వారి వాపసు ఇవ్వదగిన ప్లాట్లను అనేక ప్రత్యామ్నాయాల నుండి ఎంచుకోవచ్చు. నిర్దిష్టంగా, ఈ ప్రత్యామ్నాయాలు చేర్చబడినవి: (i) సింగిల్ ప్లాట్లు; (ii) మొత్తం తిరిగి ఇవ్వదగిన ప్రాంతానికి తగిన చిన్న ప్లాట్లు; (iii) నివాస ప్రాంతాలలో ప్లాట్లు; (iv) వాణిజ్య ప్రాంతాలలో ప్లాట్లు; లేదా (v) పై ఎంపికల మిశ్రమం. భూయజమానులు ఇతరులతో నివాసిత మరియు వాణిజ్య ప్రాంతాలలో,తమ ప్లాట్లను కలపవచ్చు (ఉదాహరణకు కుటుంబ సభ్యులు).

స్థానిక వాటాదారుల నుండి అదనపు అభిప్రాయాలను ముందస్తు చర్యగా కోరాలి. ఎపిసిఆర్‌డిఎ వారు తిరిగి ఇవ్వబడు భూమి కేటాయింపును దాదాపుగా పూర్తి చేసారు: ఇప్పటి వరకు సుమారు ౫౮౦౦౦ తిరిగి ఇవ్వదగిన ప్లాట్లను, ౨౪ గ్రామాలలోని ౨౨ జిల్లాలలో గల ౨౩౦౦౦ కంటే ఎక్కువ ఎల్‌పిఎస్ భూ యజమానులకు కేటాయించబడ్డాయి, వారు వారి ప్రొవిజినల్ సర్టిఫికేట్లను అందుకున్నారు. ఎపిసిఆర్‌డిఎ వారు వాపసు ఇవ్వబడిన ప్లాట్లను రిజిస్టర్ ప్రక్రియను మార్చి ౨౦౧౭లో ప్రారంభించారు.

- *ఆన్యుటీ చెల్లింపుల్లు* అనేవి ఎల్‌పిఎస్ కు తమ భూమిని ఇచ్చిన భూ యజమానులకు గల్ల పరిహార ప్యాకేజిలో రెండవ అంశం , ఇది ఎపిసిఆర్‌డిఎ నుండి అందనుంది.. ఆన్యుటీ చెల్లింపులు పది సంవత్సరాల వరకు కొనసాగుతాయి, మరియు ఎల్‌పిఎస్ కు భూమిని దామాషా పద్ధతిలో కేటాయిస్తారు. ఎల్‌పిఎస్ క్రింద సేకరించిన భూమిలో పనిచేయు మరియు ఎల్‌పిఎస్ ద్వారా వారి జీవనభృతిపై ప్రభావం పడిన, భూమిలేని వ్యవసాయ వేతన కూలీలుకు కూడా పరిహారం ఇవ్వబడుతుంది. ఎల్‌పిఎస్ డిజైన్ ప్రకారం భూమిలేని కూలీలకు ౧౦ సంవత్సరాల పాటు నెలసరి ఫించనులు అందుతాయి. పాల్గొన్న రైతులకు వారి ఎల్‌పిఎస్ ప్రయోజనాల ప్యాకేజి ప్రకారంగా మే ౨౦౧౫ లో ఆన్యుటీ చెల్లింపులు అందుతున్నాయి. నెలసరి ఫించన్లులు డిసెంబర్ ౮, ౨౦౧౪ నుండి ముఖ్యపట్టణ ప్రాంతాలలో నివసిస్తున్న వ్యవసాయ కూలీలకు మరియు కౌలు రైతులకు మే ౨౦౧౫ నుండి పంపిణీ చేయబడింది.

- *ఎపిసిఆర్‌డిఎ వారు* ఎల్‌పిఎస్ లో పాల్గొనేవారికి విస్తరిస్తున్న ఇతర ప్రయోజనాలలో వ్యవసాయ ఋణాల మాఫీ, ఉపాధి ఎల్‌పిఎస్ లో పాల్గొనువారు ఈ ప్రయోజనాలను అందుకోవడం ప్రారంభించారు: (౧) జూలై ౨౦౧౬ లో ఏర్పాటు చేయబడిన ఒక నైపుణ్య అభివృద్ధి సంస్థ మరియు ఇప్పటి వరకు ౫౦౦ మందికి శిక్షణ ఇవ్వబడింది; (౨) ౯ ఉద్యోగోత్సవాల ద్వారా ౧,౦౦౦ కంటే ఎక్కువ మందికి ఉపాధి సహాయం కల్పించబడింది; (౩) ౧౯౦౦౦ కంటే ఎక్కువమందికి ఋణమాఫీ కల్పించబడింది; (౪) ౧౬౦౦౦ కంటే ఎక్కువ జాబ్ కార్డ్స్ జారీ చేయబడ్డాయి; (౫) ఇప్పటివరకు ౫౬౦౦౦ కు పైగా వ్యక్తులకు- ఉపాధి రోజులు కల్పించబడ్డాయి; మరియు (౬) విద్య మరియు ఆరోగ్య పథకాలు ప్రారంభించబడ్డాయి.

## IV. యాజమాన్య ప్రతిస్పందన

26. ***అమరావతి నగర అభివృద్ధి కొరకు పొందిన భూమి కొరకు పరిహారానికి సంబంధించిన అభ్యర్థనదారుల ఆందోళనలను యాజమాన్యం అర్థం చేసుకుంది. అభ్యర్థనదారుల నుండి చేయబడిన ఆపాదనలను యాజమాన్యం జాగ్రత్తగా సమీక్షించింది మరియు ప్రతిపాదిత పాజెక్ట్, బ్యాంక్ విధానానికి కట్టుబడి ఉండునట్లుగా ఏదైనా బ్యాంక్ సహకారం ఉండునట్లుగా నిర్ధారించుకుంటుంది.*** యాజమాన్యం, అభ్యర్థనలో లేవనెత్తిన ఆందోళనలను పరిష్కరించడానికి ఋణగ్రహీతతో ఒక కార్యాచరణ ప్రణాళికపై ఒప్పందం చేసుకుంది.

27. ***ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు ఆర్థిక సహాయం అందించాలా లేదా అని యాజమాన్యం ఎలాంటి నిర్ణయం ఇంకా తీసుకోలేదు.*** ప్రాజెక్ట్ ఇంకా సిద్ధత యొక్క తొలిదశలోనే ఉందని మరియు అందుచట బ్యాంక్ విధానాల మరియు ప్రక్రియల యొక్క గణనీయమైన అనువర్తనం ఇంకా జరగలేదని యాజమాన్యం గమనించింది. ఇప్పటివరకు జరిగిన సిద్ధతా పనులు, బ్యాంక్ వారి కార్యనిర్వహణా విధానాలు మరియు ప్రక్రియల ఆవశ్యకతలను అందుకున్నాయని కూడా యాజమాన్యం నిర్వహిస్తుంది.

---

౮ వాపసు ఇవ్వబడిన ప్లాట్లు, సంబంధిత సబ్-రిజస్ట్రార్ కార్యాలయాలలో రిజిస్టర్ చేయబడ్డాయి.

28. ***ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క సంభావ్య అపాయాలు మరియు ప్రభావాల తగిన విశ్లేషణ తరువాత మరియు బ్యాంక్ యొక్క సంతృప్తి మేరకు వాటిని పరిష్కరించడానికి తగిన ఉపశాంతి ప్రమాణాలనుమాత్రమే ప్రతిపాదిత ప్రాజెక్ట్ తో ముందుకు వెళ్ళాలనేది యాజమాన్యం నిర్ణయిస్తుంది.*** నిర్ణయ సమావేశానికి ముందుగా, యాజమాన్యం, తగినవిధంగా సంప్రదించబడిన సురక్షణా పత్రాలను పూర్తి చేయుటకు మరియు ఎల్‌పిఎస్, సంప్రదింపుల సెటిల్మెంట్ మరియు ఉద్భవన డొమైన్ తో సహా ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద భూమి స్వాధీనంచేసుకోబడు ప్రక్రియ యొక్క విశ్లేషణ తరువాత కట్టుబడి ఉంటుంది; మరియు సంభావ్య పర్యావరణ మరియు సామాజిక అపాయాలు మరియు ప్రభావాలు మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ఇవి ఎలా పరిష్కరించబడతాయి అనేదానిపై అంచనా వేస్తుంది. ఇంకా నిర్ణయ సమావేశం ముందు, యాజమాన్యం, కొనసాగుతున్న సంప్రదింపు కొరకు ఒక ప్రణాళిక పూర్తి చేయడానికి మరియు ఒక శక్తివంతమైన ప్రాజెక్ట్ స్థాయి ఇబ్బందులను పరిష్కరించు వ్యవస్థను ఏర్పరచడానికి, మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ మరియు దాని సురక్షణా అంశాల కొరకు ఒక పెంపొందించబడిన కమ్యూనికేషన్ వ్యూహంతో పనిచేస్తుంది.

29. ***యాజమాన్యం, బలవంతం గురించిన అభ్యర్థనదారుల క్లెయిమ్ ను చాలా తీవ్రంగా పరిగణిస్తుంది మరియు అది ఎలాంటి బలవంతాన్ని కూడా మాఫీ చేయదని నొక్కివక్కాణిస్తుంది.*** యాజమాన్యం, ప్రభుత్వ అధికారులతో, అమలుచేయు ఏజెన్సీ మరియు సంఘాలతో పనిచేసి, స్వేచ్ఛాయుత మరియు అర్థవంతమైన వాటాదారుల నియామక ప్రక్రియను నిర్ధారించుకుంటుంది. ప్రణాళీకరించబడిన చర్యలపై మరిన్ని వివరాలకు క్రింది ౩౭-౩౫ పేరాగ్రాఫులు చూడండి.

30. ***గణనీయమైన నగర అభివృద్ధి సవాళ్ళను భారతదేశం ఎదుర్కొంటూంది కాబట్టి, నగర ప్రాంతాలలో పెరుగుతున్న జనాభాకోసం భూమి లభ్యత లేకపోవడం వలన, దేశంల బ్యాంక్ నియామకంలో ఒక నూతనపరికల్పన భూ వినియోగ విధానం ఉపయోగించడంలో ప్రతిపాదిత ప్రాజెక్ట్ అనేదు ముఖ్యమైన అడుగు కావచ్చు.*** భారతదేశంలో, నేపాల్ మరియు ప్రపంచంలోని ఎన్నో చోట్ల (ఉదా., ఆస్ట్రేలియా, కెనడా, జపాన్, కొరియా, యునైటెడ్ స్టేట్స్) లో విజయవంతంగా ఉపయోగించబడింది.

**బాక్స్ 1 . భూమి సమికరించడం***

నగరాలు పెరిగి, నగరీకరణ జరుగుతున్నప్పుడు, ప్రణాళికాబద్ధమైన నగర అభివృద్ధికి భూమిని సమీకరించడం అనేది స్థానిక అధికారులకు ఒక సవాలుగా ఉంటుంది, వీరికి అవసరమైన మౌలిక సదుపాయాలను మరియు ప్రాథమిక సేవలను అందించటానికి మరియు అన్ని పట్టణ ప్రాంతాల నివాస యోగ్యతకు హామీ ఇవ్వడానికి పర్యావరణ, సామాజిక మరియు ఆర్థికపరంగా నిలకడగా ఉండే మార్గం అవసరమవుతుంది. పట్టణ ప్రాంతాల విస్తరణతో భూమి విలువ పెరుగుతుంది, అందువలన హాని పొందగల జనాభా స్థానభ్రంశాన్ని పరిమితం చేయడంలో సవాళ్లు ఉంటాయని మరియు పట్టణ అభివృద్ధి కలుపుకొని వెళ్ళడానికి భరోసా మరింత క్లిష్టంగా మారుతుందని అంతర్జాతీయ అనుభవం చూపుతుంది. ఈ సవాళ్ళకు ప్రతిస్పందనగా, పునర్నిర్మాణాన్ని తగ్గించడానికి మరియు భూమి కొనుగోలు చేసిన వారి ప్రయోజనాలను పెంచుకోవడానికి ఒక వినూత్న పద్ధతిలో ల్యాండ్ పూలింగ్ (ఎల్‌పి) ఉపయోగించబడింది.

దేశ అవసరాలకు అవసరమైన విస్తారమైన మౌలిక సదుపాయాల కోసం భూమిని స్వాధీనం చేసుకోవడానికి నిబంధనలను రూపొందిస్తున్న భారత విధాన నిర్ణేతలు గతంలో భూమి స్వాధీనం వలన ఏర్పడిన అంతరాయం మరియు స్థానభ్రంశాన్ని తప్పించటానికి చాలా కష్టపడ్డారు. ఈ సవాళ్లకు ప్రతిస్పందనగా, ప్రపంచవ్యాప్తంగా పట్టణ ప్రణాళికా మరియు ప్రభుత్వాల్లో ఎల్‌పి ని అమలు చేయడానికి ఒక నూతన ఆసక్తి ఏర్పడింది.

***నిర్వచనం.*** ఎల్‌పి (లేదా భూమి పునః సర్దుబాటు) అనేది ఒక భూ నిర్వహణ వ్యవస్థ, దీనిలో వ్యక్తిగత భూభాగాలను ఒక పెద్ద స్థలానికి ఏకీకృతం చేయటం, దానికి మౌలిక సదుపాయాలని అందించడం మరియు భూమి వినియోగం మరియు అభివృద్ధిని ప్రణాళిక చేయడం వంటివి ఉంటాయి. పునర్నిర్మించిన, తయారు చేయబడిన భూమి యొక్క ఒక భాగం అసలు యజమానులకు తిరిగి ఇవ్వబడుతుంది. భూస్వామికి తిరిగి ఇవ్వబడిన తిరిగి సర్దుబాటు చేసిన ప్లాట్లు చిన్నవిగా మరియు వేరొక పరిమాణం మరియు ఆకృతిలో ఉన్నప్పటికీ, ఆ ప్లాట్ల యొక్క మొత్తం విలువ ఆరంభంలో కంటే ఎక్కువగా ఉంటుందని భావించవచ్చు, దీని వలన కలిగే అంశాలు: (i) సేవలకు ప్రాప్యత; (ii) భూ వినియోగానికి (ఉదాహరణకు గ్రామీణ నుండి పట్టణాలకు) పునః అర్హత (iii) ప్రాంతం అభివృద్ధికి సామీప్యం.

***ప్రయోజనాలు.*** భూమిని స్వాధీనం చేసుకోకుండా, భూమిని స్వాధీనం చేసుకునే అవకాశం కల్పిస్తుంది కాబట్టి ల్యాండ్ పూలింగ్ మెరుగైన అవకాశంగా భావిస్తారు, భూస్వాములు వారి భూమి మీద హక్కుని కలిగి ఉంటారు కాబట్టి ఇది భూస్వాములు మరియు ప్రాజెక్టు అమలుదారుల మధ్య సహకారాన్ని ప్రోత్సహిస్తుంది. ఇది ఋణ గ్రహీతలకు కూడా తక్కువ ఖర్చుతో కూడుకున్నది ఎందుకంటే ప్రభుత్వాలు నేరుగా హక్కుల మార్గాన్ని కొనుగోలు చేయవు లేదా పునరావాసం పొందిన నివాసితులకు భర్తీ చేయడం లేవు. భూమి

అధిక భూ విలువల నుండి మరియు భూమిని నివాసిత/వాణిజ్య వినియగానికి రిజొనింగ్ చేడం నుండి మౌలిక సదుపాయాలు మరియు ప్రజా సేవల కొరకు ఆర్థికసహాయం చేయడానికి ఈ భూ సేకరణ వీలుకల్పిస్తుంది. తగినవిధంగా ఉపయోగించినచోట, ఎల్ పి అంటే నగర విస్తారతను నిర్వహించడం మరియు నగర ప్రాంతాలపై తాత్కాలిక వ్యాప్తిని తగ్గించడం. విలక్షణంగా, ఎల్పి ద్వారా ఇలా పొందబడిన భూమికి, ఇదివరకటి వ్యక్తిగత భూ పార్సిల్ కంటే, అధిక సాంద్రత మరియు మెరుగైన సేవ (సరియైన పరిమాణ రహదారులు, మెరుగైన అనుసంధానం, సౌకర్యాలు మరియు ప్రధాన సేవలతో) లు ఉంటాయి.

***విశ్వస్తర అనుభవం.*** ఎల్పి వినియోగం అనేది భూ సేకరణకొరకు ఒక పద్ధతిగా ఉంది మరియు ఇది విస్తృతంగా సఫలం అయ్యింది, ప్రపంచవ్యాప్తంగా కూడా జపాన్ మరియు దక్షిణ కొరియా మరియు భారతదేశంలో కూడా సఫలం అయింది. ఆసియాలో ఇటీవల అమలుపరచిన విజయవంత ఎల్పి పథకాల ఉదాహరణలో ఇవి ఉన్నాయి:

- *గుజరాత్, భారతదేశం. గుజరాత్* ,తన నగర ప్రణాళికా పథకాన్ని, భూ సేకరణ సాధనంగా దాదాపు ఒక శతాబ్దంగా, ప్రభావవంతంగా ఉపయోగించుకుంది. అలాంటి మొట్టమొదటి పథకం ౧౯౨౦ లో అమలుపరచబడింది మరియు ౨౬౦ హెక్టార్లుగా ఉంది. ౨౦౧౨ కెల్లా, పట్టణ ప్రణాళిక పథకాలు, నగర ప్రాంతాలలో ౧,౨౦౦ హెక్టార్లకు పెరిగాయి.

- *ఖాట్మండు లోయ, నేపాల్.*** రాష్ట్ర స్వంత భూమి యొక్క అతిపెద్ద స్టాక్ లేకపోవడాన్ని పరిష్కరించడానికి, దేశంలో ౧౯౮౮ నుండి ఎల్పి ప్రాజెక్టులు అమలుపరచబడుతున్నాయి, ఇవి కేంద్ర ప్రభుత్వ ప్లానింగ్ ఏజెన్సీల ద్వారా మరియు అనేక మునిసిపాలిటీల ద్వారా చేయబడుచున్నాయి. దాదాపుగా ౬,౦౦౦ గృహ ప్లాట్స్ ను ౨౩౬ హెక్టార్ల నుండి, ౧౦,౦౦౦ భూ యజమానులనుండి తీసుకోబడ్డాయి. భూ యజమానులు, దాదాపుగా ౮౨ హెక్టార్ల భూమిని, రహదారుల కొరకు, బహిరంగ ప్రదేశం కొరకు మరియు రిజర్వ్ ప్లాట్స్ కొరకు సేకరించి, భూ విలువలలో దాదాపుగా ౩౦౦ నుండి ౬౦౦ శాతం పెరుగుదల లాభాన్ని అందించారు.

- *సియోల్, కొరియా.* సియోల్ నగర ప్రభుత్వం ౧౯౫౦ మరియు ౧౯౮౦ ప్రాంతాల మధ్య నగర భూమి యొక్క సుమారు ౧౧,౫౦౦ హెక్టార్లను సేకరించింది, ఇది మొత్తం ౪౧ అతిపెద్ద భూ సేకరణ మరియు పున:సవరింపు ప్రాజెక్ట్స్ ద్వారా సేకరించింది.

- *జపాన్.* ౨౦౦౬ చివరికెల్లా, సుమారుగా ౩౯౪,౦౦౦ హెక్టార్ల భూమితో సుమారు ౧౧,౮౦౦ ప్రాజెక్ట్స్ ఈ పద్ధతి ద్వారా నిర్వహించబడ్డాయి, ఇవి నగర ప్రణాళిక చట్టం, ౧౯౧౯ మరియు భూమి పున:సవరింపు చట్టం, ౧౯౫౪ నియమాలక్రింద ఈ పద్ధతిలో నిర్వహించబడ్డాయి. ఇది జపాన్ యొక్క నగరీకరణ భూ ప్రాంతం యొక్క సుమారు ౩౩ శాతంగా ఉంది.

**బ్యాంక్ వారి కొత్త పర్యావరణ మరియు సామాజిక ఫ్రేం వర్క్ (ఇఎస్ ఎఫ్) అనేది భూ సేకరణ మరియు అలాంటి పథకాలను, పర్యావరణ మరియు సామాజిక ప్రమాణం, ఇఎస్ఎస్ ౫ యొక్క పేరాగ్రాఫ్ ౩౨ లో స్పష్టంగా తలపెట్టింది. భూ స్వాధీనం మరియు పున:పరిష్కారం: "నిర్వాసితానికి ప్రత్యామ్నాయంగా, ఋణగ్రహీత, భూమి యొక్క పాక్షిక నష్టం సంభవించడం వలన మరియు ఇది అభివృద్ధి చెందిన తరువాత భవిష్యత్తులో మెరుగైన సౌకర్యాల మూలకంగా భూమి విలువ పెరగడం వంటి అంశాలను ఎంచుకోవడం ద్వారా అభివృద్ధి ఏర్పాట్ల గురించి సంప్రదింపులు జరుపుకోవచ్చు. పాల్గొనాలని అనుకోని ఎవరైనా వ్యక్తి, పూర్తి నష్టపరిహారం మరియు ఈ ఇఎస్ఎస్ లో అవసరమైన విధంగా ఇతర సహాయానికి బదులుగా ఎంపిక చేసుకోవడానికి అనుమతించబడతారు. ప్రస్తుత బ్యాంక్ సంరక్షణలు, అలాంటి భాషను స్పష్టంగా వివరించకపోయినా, ఇది అన్ని రకాల ప్రాజెక్టులకు సర్వసాధారణమ – ఉదాహరణకు, వ్యవసాయ విభాగంలో – ఆవశ్యక నష్టపరిహారాన్ని చిన్నదిగా, కానీ అధిక విలువకలిగినదిగా, గల భూమి యొక్క సర్వీస్డ్ ప్లాట్లుగా ఒక ఎంపిక గల అంశాలతో అందించబడునట్లుగా రూపొందించబడుతుంది, ఇది ఒపి ౪.౧౨ యొక్క ప్రమాణాల ప్రకారంగా ఉంటుంది, మరియు ప్రాజెక్ట్ ప్రయోజనాలలో బదహిత పక్షం మరింత ప్రత్యక్షంగా పాలుపంచుకునేలా చేస్తుంది.*

** నివాసితులందరికొరకు నగర భూమికి మెరుగైన ప్రాప్యత: వాగ్దానాన్ని పూర్తిచేయడం.

31. అభ్యర్థనదారుల క్లెయిములు, యాజమాన్యం ద్వారా వివరమైన ప్రతిస్పందనలతో సహా. అనుబంధం ౧ లో అందించబడ్డాయి. నిర్దిష్ట సమస్యలు ఈక్రింద చర్చించబడ్డాయి.

## బలవంతం

32. ***కొన్ని బలవంతపు ఆపాదనలలో ప్రత్యేకంగా పేర్లున్న భూ యజమానులను యాజమాన్యం కలిసింది, వీరికి బ్యాంక్ వారు ఎలాంటి బలవంతం చేయడంకానీ లేదా అలాంటివి జరగబోవని హామీ ఇచ్చారు.*** ఈ చర్చ తరువాత, ఎల్పిఎస్ భూ యజమానుల సంస్థలనుండి ఎల్పిఎస్ కు మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు వారి మద్ధతు వ్యక్తకరిస్తూ తెలిపిన లేఖలను బ్యాంక్ అందుకుంది (అనుబంధం ౨ ను చూడండి). బలవంతపు ఆపాదానలు ఆగస్టు ౨౧, ౨౦౧౬ న సుప్రీం కోర్టు ద్వారా కొట్టివేయబడ్డాయని యాజమాన్యం గమనించింది (సుప్రీం కోర్టు నిర్ణయం యొక్క నకలు కొరకు అనుబంధం ౩ చూడండి).

***33. అమరావతి నగరంలో మరిన్ని అవకాశాల కొరకు ప్రాంతంలోని గ్రామాలను చాలా సార్లు సందర్శించి, బాదిత ప్రజలను సంప్రదించి, బలవంతపు ఆపాదనల గురించిన మరింత సమాచారం సేకరించింది.***

*బలవంతపు ఆపాదనలపై మరింత సమాచారం సేకరించబడాలి.* ఈ సమస్య సంబంధంగా అదనపు సమాచారం అందుకోవడానికి స్థానిక గ్రామాలల ఇంటర్వ్యూలు మరియు సంప్రదింపులను చేయడానికి ఒక స్వంతంత్ర పక్షాన్ని నియమించు ప్రకియలో యాజమాన్యం ఉంది.

34. *యాజమాన్యం, ప్రభుత్వ అధికారులతో, అమలు చేయు ఏజెన్సీతో మరియు సంఘాలతో కలిసి పనిచేసి, ఒక స్వేచ్ఛాయుత మరియు అర్థవంతమైన వాటాదారుల నియామక ప్రక్రియను చేపడుతుంది.* యాజమాన్యం వారు ప్రభుత్వ అధికారులను సంప్రదించి తన ఆందోళనలను తెలిపింది. యాజమాన్యం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంతో తమ చర్చలను కొనసాగించి, వాటాదారుల నియామకం బలవంతరహితంగా ఉండడానికి ముందస్తు చర్యలను తీసుకునే అంశం, ఒక ప్రాజెక్ట్ కొరకు బ్యాంక్ మద్ధతు కొరకు ఒక ముందస్తు ఆవశ్యకతగా ఉంటుందని మరియు యాజమాన్యం, వాటాదారుల భాగస్వామ్యం ప్రాజెక్ట్ డిజైన్ లో తీసుకోవాలని నొక్కివక్కాణిస్తోంది.

35. *ప్రతిపాదిత ప్రాజెక్ట్ కొరకు బ్యాంక్ బృందం, ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేసి, ఈ వాటాదారుల నియామకానికి వీలు కల్పించడానికి తగిన చర్యలు తీసుకోవడానికి, ఒక పౌర సలహా కమిటీ తో సహా, మరియు సిద్ధత మరియు అమలు చేయు సమయంలో ఒక శక్తివంతమైన ప్రాజెక్ట్ స్థాయి జీఆర్ఎం తో సహా, ప్రాజెక్ట్ బాధిత ప్రజల ఆందోళనలను పరిష్కరిస్తుంది.* బ్యాంక్ వారు, సంఘాల ద్వారా విశ్వసించబడిన స్థానిక సంస్థలతో లేదా స్వతంత్ర తృతీయపక్షంతో కూడా కలిసి పనిచేసి వాటాదారుల అభిప్రాయాలను సేకరించి, ఏదైనా బలవంతాన్ని గుర్తిస్తుంది.

## భూ సేకరణ

36. *మాస్టర్ ప్లాన్ ప్రకారంగా అమరావతి నగరాన్ని అభివృద్ధిపరచుటకు, ఎపి ప్రభుత్వానికి ౨౧౭ చ.కిమీ భూమిని సేకరించి, స్వాధీనపరచుకోవాల్సి ఉంది. బాధిత భూయజమానులు వీటిలో ఎంచుకోవచ్చు: (i) ఎల్‌పిఎస్ లో పాల్గొనడం; (ii) సంప్రదింపుల సెటిల్మెంట్లు; లేదా (iii) ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ ద్వారా నియంత్రించబడిన ప్రఖ్యాత డొమైన్ నుండి భూమి స్వాధీనం.* పైన చెప్పినవిధంగా, ఎల్‌పిఎస్ అనేది వారి నగరీకరణ భూమి యొక్క పెరిగిన విలువకు ప్రత్యక్ష్య లబ్ధిదారులు కావాలని నిర్ధారించుకొనుటకు రూపొందించబడింది. అందుకు, యాజమాన్యం వారు ఎల్‌పిఎస్ ను నగరీకరణ నుండి విలక్షణంగా రాగల ప్రతికూల బాహ్యాంశాలలో కొన్నింటిని ముందస్తు పద్ధతిలో పరిష్కరించగల ఒక సృజనాత్మక, పాలనీయ, సామాజిక పథకంగా గుర్తిస్తారు.

37. **ఎల్‌పిఎస్ లో చేరిన భూయజమానులందరూ, భూసేకరణలో పాల్గొనడానికి తమన సమ్మతిని మరియు సంతకం చేసిన ఒప్పందాలను అందించారు.** [౯] ఈ సమయంలో, భూమి కేటాయింపు దాదాపుగా పూర్తయింది మరియు ఎల్‌పిఎస్ భాగస్వాములు ఎల్‌పిఎస్ లో గల ఇతర ప్రయోజనాలు అందుకోవడం ప్రారంభించారు.

38. *యాజమాన్యం వారికి ఆ ప్రాంతంలో కొంతమంది వాటాదారులలో అమరావతి నగరం కొరకు భూ సేకరణ సమస్య వివాదాస్పదమని తెలుసు.* ప్రతిపాదిత ప్రాజెక్ట్ మరియు ఎల్‌పిఎస్ కొరకు కొంతమంది భూ యజమానులు పునరావృతంగా మద్ధతును వ్యక్తకరిస్తూండగా, మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ అమలుపరచడం ముందుకు తీసుకెళ్ళడానికి బ్యాంక్ ను అభ్యర్థించారు (అనుబంధం ౨) , ఇతర వాటాదారులు, అంటే అభ్యర్థనదారుల వంటివారు, అమరావతి నగర అభివృద్ధిని మాధ్యమంలో మరియు ఇతర బహిరంగ వేదికలో వ్యతిరేకించారు.

---

ఈ సమ్మతి, ఎల్‌పిఎస్ ప్రక్రియ జరుగుచున్నప్పుడు కనీసం ఆరు వేరువేరు సంధర్భాలలో ఒక్కొక్క భూ యజమాని ద్వారా ధృవీకరించబడింది. ౧ భూ యజమానుల నుండి సమ్మతి ఈ సమయంలో అవసరమవుతుంది: (౧)ఎల్‌పిఎస్ లో పాల్గొనడానికి సమ్మతినివ్వడం; (౨) అభివృద్ధి ఒప్పందంలో సంతకం చేయడం; (౩) అభివద్ధి ఒప్పందం యొక్క రిజిస్ట్రేషన్; (౪) వాపసు ఇవ్వబడిన ప్లాట్ కేటాయింపు సర్టిఫికేట్; (౫) అమలు చేయు ఏజెన్సీ పేరుపై భూ రిజిస్ట్రేషన్; మరియు (౬) తిరిగి ఇవ్వబడు ప్లాటు రైతు పేరుపై రిజిస్ట్రేషన్.

39. ***యాజమాన్యం వారికి ఇలా తెలుపబడింది, భూ యజమానులు వారి పరిహార ఎంపికలపై అవగాహనపూర్వక నిర్ణయం తీసుకోవడానికి వీలుగా, ఒక విస్తృత సమాచార మరియు సంప్రదింపుల ప్రచారం ఎపిసిఆర్‌డిఎ ద్వారా నిర్వహించబడింది.*** దీనివలన ౩౦,౦౦౦ కంటే ఎక్కువ మంది భూ యజమానులు ఎల్‌పిఎస్ లో చేరారు, మరియు దాదాపుగా ౪,౦౦౦ భూ యజమానులు చేరకూడదనుకున్నారు.

40. ***బ్యాంక్ వారి శ్రద్ధ లో భాగంగా, మూడు భూ స్వాధీనాల బ్యాంక్ విధాన అనుసరణ యొక్క విశ్లేషణ జరపబడుతుంది మరియు ఎపిసిఆర్‌డిఎ ఒక ముసాయిదా ఆర్‌పిఎఫ్ ను సిద్ధం చేస్తుంది.*** ఈ ముసాయిదా ఆర్‌పిఎఫ్ ఆంధ్ర ప్రదేశ్ పభుత్వ భూసేకర్షణ పద్ధతి మరియు బ్యాంక్ విధాన ఆవశ్యకతల మధ్య గల లోపాలను గుర్తిస్తుంది మరియు ఈ లోపాలను పరిష్కరించడానికి చర్యలను ప్రతిపాదిస్తుంది, దీనితో బ్యాంక్ వారు ముందుకెళ్ళాలా లేదా అని నిర్ణయించుకుంటారు. ముసాయిదా ఆర్‌పిఎఫ్ పై బ్యాంక్ వారు ఎపిసిఆర్‌డిఎ కు వ్యాఖలను పొందుపరచారు.

41. ***ఎపిసిఆర్‌డిఎ, అమలుపరచు సమయంలో పరిష్కరించబడాల్సిన ఏవైనా లోపాలను గుర్తించడానికి ఎల్‌పిఎస్ యొక్క తృతీయ పక్ష అంచనాను నిర్దేశించింది.*** ఈ అధ్యయనం, ఎల్‌పిఎస్ అమలుత సంబంధంలని సంప్రదింపుదారుల ద్వారా చేయబడింది. అంచనా యొక్క ముసాయిద్దాను యాజమాన్యం అందుకుంది మరియు ఎపిసిఆర్‌డిఎ క్కు వ్యాఖ్యలను సమర్పించింది. అంచనాలో ౧౨౫ యాదృచ్ఛికృత ఎంపిక చేయబడిన గృహాలలో ఒక గృహసంబంధిత సర్వే నిర్వహించబడింది, ఇది మార్జినల్ మరియు పెద్ద రైతుల మరియు బహుళ పంటల భూ యజమానుల వంటి విభాగాలకు ప్రాతినిధ్యం వహిస్తుంది; మరియు వివిధ రకాల వాటాదారులతో సమూహ చర్చలపై దృష్టిసారిస్తుంది. ఇందులో ప్రతిపాదిత ప్రాజెక్ట్ అమలు పరచబడు ప్రాంతంలోని పది గ్రామాలలోని వాటాదారులు కూడా ఉన్నారు. ఈ ముసాయిదా నివేదికలో కీలక అన్వేషణలు ఇలా ఉన్నాయి: (౧) ఎల్‌పిఎస్ కోసం విస్తృత సంప్రదింపులు నిర్వహించబడ్డాయి మరియు ఇబ్బందుల పరిష్కార వ్యవస్థలు వాటి స్థానంలో ఉన్నాయి; (౨) ఎల్‌పిఎస్ అనేది ఐచ్ఛికం మరియు భూయజమానులకు తిరిగి ఇవ్వబడే భూముల వాస్తవ భూములకంటే ఎక్కువ విలువైనవని మరియు వారు కోల్పోయిన ఆస్తులకు తగినంతగా పరిహారం ఇవ్వబడిందని నమ్మి ఇందులో చేరడానికి వారు సమ్మతించారు; (3) ఎల్‌పిఎస్ భూ యజమానులు సమ్మతించిన ప్రయోజనాలను అందుకుంటున్నారు (ఆన్యుటీలు, వాపసు ఇవ్వబడు ప్లాట్లు, సామాజిక అభివృద్ధి పథకాలకు ప్రాప్యత మొదలగునవి); (౪) విస్తృత సంప్రదింపుల తరువాత ఎల్‌పిఎస్ భూ యజమానులకు వాపసు ఇవ్వబడు ప్లాట్ల యొక్క పారదర్శక కేటాయింపు, ఈ ప్రక్రియలో విశ్వాసాన్ని పెంపొందించింది. (౫) ఈ వివిధ రకాల ఏజెన్సీలలో సమర్థవంతమైన సహకార వ్యవస్థలు గమనించబడ్డాయి; (౬) వ్యవసాయ కూలీలపై ప్రతికూల ప్రభావాలు, ప్రత్యేకంగా జీవనభృతి ప్రభావాలకు సంబంధించినవి, మరింత సమగ్రంగా పరిష్కరించాల్సిన అవసరం ఉంది; మరియు (౭) ఎల్‌పిఎస్ లబ్ధిదారులను వివిధరకాల పౌర పనులు, ప్రత్యేకంగా తిరిగి ఇవ్వబడు ప్లాట్లకు మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన పనులలో భాగస్వామ్యం చేయడానికి కొన్ని అవకాశాలున్నాయి. నివేదిక పూర్తి అయిన తరువాత, తుది ఆర్‌పిఎఫ్ మరియు ఆఫ్-సైటు నిర్దిష్ట ఆర్‌ఏ పిల లో భాగంగా, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించిన నివేదికలో లేవనెత్తబడిన సమస్యలను పరిష్కరించడానికి అమలు చేయు చర్యలను గుర్తించడానికి, యాజమాన్యం, ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేస్తుంది.

42. ***భూ స్వాధీనం ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ద్వారా చేయబడిందా లేదా అనేది, బ్యాంక్ విధాన ఆవశ్యకతలకు కట్టుబడి ఉందా అని మరియు ఈ అనుసరణలో ఏవైనా లోపాలను ఎలా ఉపశమింపజేస్తారని, ప్రాజెక్ట్ అప్రైజల్ వద్ద యాజమాన్యం ద్వారా తుది నిర్ణయం తీసుకోబడుతుంది.*** ఒకవేళ యాజమాన్యం వారు ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వంవారు భూ స్వాధీనపద్ధతులను, ఆర్‌పిఎఫ్ మరియు సైట్ నిర్దిష్ట ఆర్‌ఏపిలలో గుర్తించబడిన ఉపశాంతి చర్యలతో సహా, భూ స్వాధీన బాధిత భూ యజమానులు మరియు వ్యవసాయ కూలీలు, బ్యాంక్ విధానం ప్రకారం పరిహారం చెల్లించబడునట్లుగా విశ్వసిస్తే యాజమాన్యం కేవలం ప్రస్తుత ప్రతిపాదన రూపంలోనే ప్రాజెక్ట్ ను ముందుకు తీసుకెళుతుంది.

## ఆర్‌పిఎఫ్ పున:పరిష్కార విధాన ఫ్రేం వర్క్

43. ***ప్రతిపాదిత ప్రాజెక్ట్ ఇంకా తయారీదశలోనే ఉంది. అలా, ఈ తొలిదశలో, "ఒక ఆర్‌పిఎఫ్ అనేది ప్రతిపాదిత ప్రాజెక్ట్ , బ్యాంక్ వారు పురోగమించడానికి తగినట్లుగా చేయబడిన బ్యాంక్ విధానానికి కట్టుబడి ఉండునట్లు నిర్ధారించుకోవడానికి తగిన ప్రమాణాలను సరియైన స్థానంలో కల్పించడాన్ని గుర్తించుటకు, సరియైన పద్ధతిగా ఉంటుంది."౩౬యాజమాన్యం వారు ఇలా చెప్పారు, బ్యాంక్ వారి వ్యాఖ్యలను మరియు అభ్యర్థనదారుల ద్వారా లేవనెత్తబడిన ఆందోళనలను తెలురూ ఆర్ పిఎఫ్ ఫైనలైజ్ చేయబడాలి.*** సైటు నిర్దిష్ట ఆర్ ఎపిలు, ౧౦ నిర్దిష్ట రహదారుల కోసం సిద్ధం చేయబడుచున్నాయి, ఇవి మొత్తం ప్రతిపాదిత పెట్టుబడులల ౩౦ శాతం వరకు ఉంటాయి. అదనపు సైటు నిర్దిష్ట ఆర్ ఎపిలు మరియు ఇతర తగిన సంరక్షణా పత్రీకరణలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ పురోగమిస్తూండగా తయారు చేయబడతాయి.

44. ***పున:పరిష్కారానికి సంబంధించి బ్యాంక్ వారి శ్రద్ధను పైని పేరాగ్రాఫ్లు ౧౨-౧౪ లో వివరించబడ్డాయి. బ్యాంక్ వారు ఎపిసిఆర్‌డిఏ నుండి ముసాయిదా ఆర్‌పిఎఫ్ ను అందుకుని, వ్యాఖ్యలను అందించారు. బ్యాంక్ వారి వ్యాఖ్యలు మరియు అభ్యర్థనదారుల ద్వారా లేవనెత్తబడిన ఆందోళనలకు కూడా ఆర్‌పిఎఫ్ తుదిరూపు ఇస్తుంది.*** బ్యాంక్ నుండి క్లియరెన్స్ వచ్చిన తరువాత, ముసాయిదా ఆర్‌పిఎఫ్ తిరిగి వెల్లడించబడతుంది మరియు బ్యాంక్ విధానాన్ని అనుసర్ధించడంపై తిరిగి సంప్రదిస్తుంది. క్రింద వివరించినట్లుగా , అదనపు సంప్రదింపులు ౨౦౧౭ చివరలో జరుగుతాయని ఊహించడమైనది. సంప్రదింపులు, బ్యాంక్ విధానానికి కట్టుబడి ఉండునట్లుగా యాజమాన్యం, ఎపిసిఆర్‌డిఏ తో కలిసి పనిచేస్తారు.

## సంప్రదింపులు.

*ప్రాజెక్ట్ సంబంధిత సంప్రదింపులు ఇప్పటివరకు నిర్వహించబడ్డాయి*

45. ***ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ తో సహా, ప్రతిపాదిత ప్రాజెక్ట్ భద్రతా పత్రాలపై, సంప్రదింపులను విస్తరించడానికి యాజమాన్యం కట్టుబడి ఉంది.*** ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క అన్ని భద్రతా పత్రాలు ఇంకా తయారు చేయబడుచున్నవి. ఇప్పటివరకు, జరిగిన సంప్రదింపులు ఈ క్రిందివాటిని కలిగి ఉన్నాయి.

(a) ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ముసాయిదా ఆర్‌పిఎఫ్ పై ఒక ప్రజా వర్క్‌షాప్ జనవరి ౧౮, ౨౦౧౭ న జరిగింది, దీన్నికి ౧౫౦ మంది ప్రజలు హాజరయ్యారు ౧౦ బాధిత గ్రామాల నుండి, భూయజమానులతో సహా, భూమిలేనివారు, రైతు సంఘాల ప్రతినిధులు,మరియు మీడియా హాజరయ్యారు. వర్క్‌షాప్ లో, పత్రాల సారాంశాన్ని స్థానిక భాషల పంపిణీ చేసారు. అదనంగా, సుమారుగా ౫౦ మంది ప్రభుత్వ అధికారులు మరియు బ్యాంక్ నుండి సిబ్బంది మరియు ఎఐఐబి వారు సంప్రదింపులకు హాజరయ్యారు. భద్రత కోసం పోలీసు వారు కూడా వర్క్ షాప్ జరుగుచున్న సమయంలో ఉన్నారు. ఈ వర్క్ షాప్, ఒక స్వేచ్ఛగా, నిజాయతీ పద్ధతిలో, అభిప్రాయాలు వెలిబుచ్చినప్పుడు, పోలీసు వారి జోక్యం లేకుండా జరిగిందని బ్యాంక్ సిబ్బంది భావించారు.

(b) బ్యాంక్ బృందం ద్వారా నాలుగు గ్రామాలలో అదనపు సంప్రదింపులు ఫిభ్రవరి ౨౦౧౭ లో జరిగాయి, సుమారు ౮౦ మంది హాజరయ్యారు.

(c) ప్రతిపాదిత ప్రాజెక్ట్ లో భాగంగా, ౧౦ రహదారుల కొరకు ఆర్ ఎపి సిద్ధతలో భాగంగా, అర్థిక సహాయం అందించవచ్చు, ఇంకా ఫోకస్ గ్రూపు సమావేశాలు, ఎల్‌పిఎస్ లో పాల్గొంటున్న చిన్న మరియు మార్జినల్-స్థాయి భూయజమానులతో, వ్యవసాయ కూలీలతో, దుర్బల సమూహాలతో, నిర్వాసితులైన ప్రజలతో మరియు ఇతర వాటాదారులతో జరగబోతున్నాయి. అదనంగా,

---

౧౦ అమరావతి నగర ప్రాంతంలోని మొత్తం భూమిలో సుమారుగా ౫-౧౦ శాంతం మాత్రమే ప్రాజెక్ట్ కోసం కావాలని అంచనావేయబడిందని గమనించాలి. తదనుగుణంగా, మొత్తమ్ ప్రాజెక్ట్ బాధిత వ్యక్తుల సంఖ్య కూడా అభ్యర్థనలో సూచించిన మొత్తం జనాభాలో ఒక చిన్న భాగంగా మాత్రమే ఉంటుందని కూడా అంచనావేయబడింది (౧౨౭,౫౦౫). ప్రస్తుతం గుర్తించబడిన బ్యాంక్ పెట్టుబడులలో సుమారుగా ౪౦౦ కుంటుంబాలు నిర్వసితులవుతారని అంచనావేయబడింది.

గృహసంబంధ్ధిత సామాజిక-ఆర్థిక సర్వేలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ ద్వారా దెబ్బతిన్న కుటుంబాలలో, భూ యజమానులు మరియు భూమిలేని వేతన కూలీలతో సహా, చేయబడతాయి. ఈ సమావేశాల ఫలితం సైటు నిర్దేశిత ఆర్ఎపిలలో చేర్చబడుతుంది.

46. ***జనవరి ౧౯, ౨౦౧౭ వర్క్‌షాప్.*** వర్క్ షాప్ కు ఆహ్వానం అనేది స్థానిక వార్తాపత్రికలలో ఆంగ్లము మరియు తెలుగులో ప్రచురించబడింది. భూ స్వంత దారులు వర్క్‌షాప్ లో పాల్గొన్నారు మరియు ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ముసాయిదా ఆర్ పిఎఫ్ అంశాలపై వ్యాఖ్యానించారు. పాల్గొన్నవారందరూ తమ అభిప్రాయాలను చెప్పడం మరియు ఫీడ్‌బ్యాక్ ను అందించడం స్వాగతించబడింది. లిఖితపూర్వక అభిప్రాయ సమర్పణలు, వర్క్‌షాప్ కు రెండు వారాల ముందు నుండి మరియు వర్క్‌షాప్ ముగిసిన రెండు వారాల వరకు ఆమోదించబడ్డాయి. వర్క్‌షాప్ మినిట్స్ ను ముసాయిదా ఆర్‌పిఎఫ్ లో చేర్చబడ్డాయి. వర్క్‌షాప్ గురించి స్థానిక మీడియాలో బాగా కవర్ చేయబడింది. సంప్రదింపుల యొక్క మరింత మీడియా కవరేజ్ కొరకు అనుబంధం ౪ను చూడండి.

47. ***వాటాదారుల నుండి అందుకోబడిన అభిప్రాయాలు ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ మరియు ఆర్‌పిఎఫ్ లలో ప్రతిబింబించబడింది.*** వర్క్‌షాప్ లో పాల్గొన్నవారి ద్వారా లేవనెత్తబడిన కీలక సమస్యలు చేర్చబడ్డాయి: (౧) మార్కెట్ విలువవద్ద ఆస్తుల వేల్యుయేషన్; (౨) భౌతిక నిర్వాసితను మరింత తగ్గించుట; (౩) భౌతిక పున:పరిష్కారం కొరకు సంప్రదింపుల సెటిల్మెంట్ క్రింద మెరుగైన హక్కులు; (౪) దుర్బల జనాభా అయిన భూమిలేనివారు, షెడ్యూల్ కులాలు, మొదలగు వారి పట్ల శ్రద్ధ; (౫) ఫించనులు సమయానికి చెల్లించుట మరియు వార్షిక ఫించనులో సంభావ్య పెరుగుదల; (౬) కాంట్రాక్టర్ల క్రింద స్థానిక ఉపాధిని నిర్ధారించుకోవడం; (౭) నిర్మాణ పనుల వలన ప్రభావాల సరియైన నిర్వహణ మరియు పనిప్రదేశంలో భద్రత; మరియు (౮) వెలుపల కూలీలకు సంబంధించిన సమస్యలపై శ్రద్ధవహించండం. అభివృద్ధి పనుల కొరకు నిర్ణయం తీసుకునే ప్రక్రియలో గ్రామస్థులను భాగస్వామ్యం చేయు ఆవశ్యకత, గ్రామ మౌలిక సదుపాయాలను అప్‌గ్రేడ్ చేయడానికి శ్రద్ధ మరియు సమాచారం పంచుకునే ప్రక్రియను శక్తివంతం చేయడం కూడా లేవనెత్తబడింది. వర్క్‌షాప్ లో భాగంగా అందుకోబడిన కొన్ని లిఖితపూర్వక సలహాలలో ఇవి ఉన్నాయి: నిర్మాణ వేదిక ప్రభావాల కొరకు నియంత్రణా పద్ధతులు, కలుషితమవుతున్న జలాశయాలను నివారించడం, వరదల ఉపశాంతి పనులకు రైతుల సంప్రదింపులు, ఎల్ఎఆర్ఆర్ చట్టం ౨౦౧౩ యొక్క ప్రొవిజన్స్, ఎల్‌పిఎస్ క్రింద అమలుపరచబడిన ఒప్పందాల చట్టపరమైన వేలిడిటి, గ్రామ ప్రాంతాలలో శ్మశానాల నివారణ అనేవి కొన్ని.

48. ***ఫిబ్రవరి ౨౦౧౭ లో నాలుగు గ్రామాలలో సంప్రదింపులు.*** ఈ సమావేశాల సమయంలో అందుకున్న కొన్ని సలహాలు మరియు ఆందోళనలు ఇలా చేర్చబడ్డాయి: (౧)మౌలిక సదుపాయ అంశాల కొరకు గ్రామాలలో అవసరమైన భూమి డీమార్కేషన్ స్పష్టతకు ఆవశ్యకత; (౨) రిజిస్టర్ కాని గృహాల యొక్క భూమి వర్గీకరణకు సంబంధించిన సమస్యలు; (౩) ప్రత్యామ్నాయ గృహాల పునర్నిర్మాణం కొరకు తగిన సమయ ఆవశ్యకత; (౪) భౌతిక నిర్వాసితాన్ని తగ్గించుటకు బహిరంగ భూముల పట్ల అనుసంధానం మార్చుట; (౫) కొన్ని ఉమ్మడి ధర్మాలకు మరియు ప్రభుత్వ భూములలో నివాసమున్నవారికి మరియు పాక్షికంగా ప్రభావిత గృహాలకు గల ప్రభావాలు; (౬) అద్దెకున్నవారికి లేదా కౌలుకున్న వారికి ప్రభావాలు; (౭) సంప్రదింపుల సెటల్మెంట్ క్రింద ఆస్తుల వ్యాల్యుయేషన్ తో సహా మెరుగైన హక్కులు; (౮) చదువుకున్న యువతకు ఉపాధి; (౯) వ్యవసాయ కూలీలపై ప్రభావాలు; మరియు (౧౦) ఫించను మొత్తాలు అందుకొనడంలో ఆలస్యం. ఈ సమావేశాలలో భాగంగా, ఎల్‌పిఎస్ లో చేరని భూ స్వంతదారులతో సంప్రదింపులు కూడా జరపబడ్డాయి. కొంతమంది భూ యజమానులు, ఎల్‌పిఎస్ లో చేరకపోవడానికి గల కారణాలను, వారి తడి, బహుళ పంటల భూములు (జరీబు) లకు పొడి నేలలకంటే చాలా ఎక్కువ దిగుబడి ఉంటుందని మరియు తిరిగి ఇవ్వదగిన ప్లాట్లు, తమ వాస్తవ భూమికి సమాన విలువను కలిగి లేవనే దృష్టికోణాన్ని కలిగి ఉన్నారు.

### *భవిష్య ప్రాజెక్ట్ సంబంధిత సంప్రదింపులు*

49. ***ప్రతిపాదిత ప్రాజెక్ట్ పై సంప్రదింపులు మరియు సమాచారం యొక్క మరింత విస్తృత కార్యక్రమం ముందుకు తీసుకెళ్ళాల్సిన అవసరం ఉందని, దీని ఫలితంగా ప్రాజెక్ట్ డిజైన్ లో సవరింపులు చేయాల్సి ఉంటుందని సమ్మతించింది.*** బ్యాంక్ బృందం, ప్రతిపాదిత ప్రాజెక్ట్ సంబంధంగా విస్తరించబడిన ఒక సంప్రదింపు ప్రణాళికను సాధారణంగానూ, ప్రాజెక్ట్ సంరక్షణా పత్రాలను ప్రత్యేకంగానూ నిర్వహించడానికి ఎపిసిఆర్‌డిఎ తో కలిసి పనిచేస్తుంది సంప్రదింపుల నుండి అభిప్రాయాలు ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క తుది డిజైన్ లో చేరబడతాయి.

50. ***ఆర్‌ఎపిలపై సంప్రదింపులు ప్రస్తుతం గ్రామాలలో కొనసాగుతున్నాయి, అవి రహదారుల ద్వారా ప్రభావితమయ్యాయి, వీటికి ప్రతిపాదిత ప్రాజెక్ట్ ద్వారా ఆర్థిక సహాయం అందించబడుతుంది.*** అదనంగా, గృహసంబంధిత సామాజిక-ఆర్థిక సర్వేలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ ద్వారా దెబ్బతిన్న కుటుంబాలలో, భూ యజమానులు మరియు భూమిలేని వేతన కూలీలతో సహా, చేయబడతాయి.

### *అమరావతి అభివృద్ధి పై ప్రభుత్వం ద్వారా నిర్వహించబడిన సంప్రదింపులు*

51. అమరావతి నగర అభివృద్ధి యొక్క అనేక అంశాలపై సంపూర్ణంగా విస్తృతంగా సంప్రదించిందని మరియు అలాగే కొనసాగిస్తుందని ఎపిసిఆర్‌డిఎ ద్వారా యాజమాన్యాన్ని సలహా ఇవ్వబడింది. ఈ సంప్రదింపులు, బ్యాంక్ విధానం ద్వారా అవసరమైన సంప్రదింపులనుండి వేరుచేయబడతాయి మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించిన బ్యాంక్ వారి శ్రద్ధలో భాగంగా ఉండవు. ఎపిసిఆర్‌డిఎ వారు విస్తృతమైన సమాచార ప్రసారం నిర్వహించారు మరియు విస్తృత ముఖ్యపట్టణ అభివృద్ధి ప్రాజెక్ట్ పై సంప్రదింపు చర్యలను నిర్వహించారు, ఇందులో వ్యూహాత్మక దృష్టికోణం, మాస్టర్ ప్లాన్, ఎల్‌పిఎస్ మొదలైనవి ఉన్నాయి. తిరిగి ఇవ్వబడు ప్లాటు లేఅవుట్ల మరియు తిరిగి ఇవ్వబడు ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ వంటి సమస్యలపై క్రమంతప్పకుండా నిర్వహించబడ్డాయి. ఎపిసిఆర్‌డిఎ ద్వారా ఇప్పటివరకు చేయబడిన సంప్రదింపులలో ఇవి ఉన్నాయి:

(a) *సామాజిక ప్రభావ అంచనా పై ఎల్‌ఎల్‌ఆర్‌ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద, సంప్రదింపులు,* ఎల్‌ఎల్‌ఆర్‌ఆర్ చట్టం ౨౦౧౩ క్రింద, ముఖ్యపట్టణ అభివృద్ధి కొరకు భూ సేకరణ ప్రక్రియలో భాగంగా, జిల్ల కార్యనిర్వాహక విభాగం గ్రామ నిర్దిష్ట ఎస్ఐఎలు పై ప్రతి బాధిత గ్రామంలో సంప్రదింపులను నిర్వహిస్తోంది మరియు ప్రజల గోడును వింటోంది. సంప్రదింపులు స్వతంత్ర సంప్రదింపుదారుల ద్వారా నిర్వహించబడతాయి మరియు ఇవి కొన్ని మిగిలిన గ్రామాలలో కొనసాగుతున్నాయి. ఈ సంప్రదింపుల మినిట్స్ ఇక్కడ వెల్లడించబడ్డాయి ఎపిసిఆర్ డిఎ .వెబ్ సైట్

(b) మాస్టర్ ప్లాన్ పై సంప్రదింపులు. ఎపిసిఆర్‌డిఎ, ముసాయిదా మాస్టర్ ప్లాన్ పై బ్యాంక్ నియామకం ముందు బహుళ రౌండ్ల సంప్రదింపులు నిర్వహించింది. జనవరి ౨౦౧౬ లో ౨౪ గ్రామాలన్నింటిలోనూ ౧౦౦ కంటే ఎక్కువ సంప్రదింపులు వ్యాపించాయి మరియు ౪౦౦౦ కంటే ఎక్కువ వ్యక్తిగత సంప్రదింపులు అందుకోబడ్డాయి. వాటాదారుల వ్యాఖ్యలు, ప్లాట్ సైజులకు, కేటాయించబడిన భూములకు, గ్రామాల సరిహద్దులకు, ఆస్తి వేల్యుయేషన్ ప్రక్రియకు, బహుళ గ్రామాలలోని ఏకైక యజమానులు స్వంతంగా కలిగిన భూములకు సంబంధించిన సమస్యలు (జరీబు), ఎఫ్ఎస్ఐ మరియు సెట్-బ్యాక్ నియంత్రణలు, గ్రామాల చిత్రపటాలు, గ్రామీణ ప్రాంతాల గుండా వెళుతున్న రహదారుల అనుసంధాన మార్పులు, మరింత దుర్బలురకు ప్రయోజనాలు, ఎల్‌పిఎస్ లేఅవుట్స్ డిజెన్, జోనింగ్ నియంత్రణలు, విద్యా మరియు ఆరోగ్య ప్రయోజనాలు మొదలైనవాటికి సూచించబడింది. ఎపిసిఆర్‌డిఎ నుండి సభ్యులున్న ఒక సాంకేతిక కమిటీ మరియు ఎపి ప్రభుత్వం యొక్క టౌన్ మరియు దేశ ప్లానింగ్ విభాగం, సంప్రదింపుల ఫలితాన్ని సమీక్షించుటకు మరియు వ్యక్తిగత సమర్పణలు మరియు సిఫారసులు చేయడానికి ఏర్పాటు చేయబడింది.

గ్రామాల గుండా వెళుతున్న రహదారుల అనుసంధానంలో సవరింపులకు సంబంధించిన కీలక సిఫారసులు, గ్రామ సరిహద్దుల వికేంద్రీకరణ, భూమి వినియోగం మరియు జోనింగ్ నియమాలు, తిరిగి ఇవ్వదగిన ప్లాటు సైజుల సూత్రీకరణ మరియు లే అవుట్స్ లో వాటి స్థానం, మరియు జరీబు భూ యజమానులకు ప్లాట్ల కేటాయింపు.

(c) ఇబ్బందుల పరిష్కార క్రమవారీ సమావేశాలు. ఎపిసిఆర్‌డిఎ వారు ఎల్‌పిఎస్ మరియు అమరావతి నగర అభివృద్ధి అంశాల భూయజమానుల ఆందోళనలను పరిష్కరించడానికి వారంవారం ఇబ్బందుల పరిష్కార సమావేశాలు నిర్వహిస్తారు.

## పర్యావరణ సమస్యలు

52. ***ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్.*** బ్యాంక్ వారి శ్రద్ధలో భాగంగా, యాజమాన్యం ఒక ఇఎస్ఎంఎఫ్ ను అభివృద్ధి చేయలాని ఎపిసిఆర్ డిఎ కు సూచించింది, ఇది (౧) అమరావతి నగరం మరియు ప్రతిపాదిత ప్రాజెక్ట్ యొక్క అభివృద్ధికి సంబంధించిన పర్యావరణ మరియు సామాజిక నిర్వహణ కొరకు విధాన, చట్టపరమైన మరియు; నియంత్రణా ఫ్రేంవర్క్ ను అంచనా వేయుట (౨) అమరావతి నగర అభివృద్ధి కొరకు పర్యావాణ మరియు సామాజిక ప్రాధాన్యతల విశ్లేషణ మరియు అంచనా నిర్వహించుట, (౩) పర్యావరణ మరియు సామాజిక నిర్వహణ కొరకు సంస్థాగత ఫ్రేంవర్క్ మరియు సామర్థ్యాన్ని అంచనావేయుటకు , మరియు (౪) ప్రతిపాదిత ప్రాజెక్ట్ క్రింద ఉప ప్రాజెక్ట్స్ సంబంధిత అనుకూల మరియు ప్రతి కూల పర్యావరణ మరియు సామాజిక అపాయాలుమరియు ప్రభావాలను అంచనావేయుటకు. బ్యాంక్ ప్రస్తుతం ముసాయిదా ఎస్ఇఎస్ఎ-ఇఎస్ఎంఎఫ్ ను సమీక్షిస్తంది మరియు ఈ పత్రం తుదిరూపు దాల్చే ముందుగానే ఎపిసిఆర్‌డిఎ కు వ్యాఖ్యలను సమర్పిస్తుంది. అభ్యర్థనల్లో లేవనెత్తబడిన ఆందోళనలు, ప్రతిపాదిత ప్రాజెక్ట్ కు సంబంధించినంత వరకు, తుది పత్రాలలో పరిష్కరించబడునట్లుగా యాజమాన్యం నిర్ధారించుకుంటుంది.

